


# నేటి దినపత్రిక సూర్య

www.suryaa.com

విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...

APPSC,TSPSC పోటీపరీక్షల గైడెన్స్
నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్
కరెంట్ అఫైర్స్
నమూనా ప్రశ్నాపత్రాలు
విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్
www.suryaepaper.com చూడండి.

visit us @ http://epaper.suryaa.com
సంపుటి 17 | సంచిక 185
సోమవారం | 3 జూన్ 2024 | విజయవాడ
| పేజీలు 10+8 | వెల: రూ. 6.50
Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

అనుగ్రహం

శ్రీ క్రోధి నామ సంవత్సరం ఉత్తరాయణం - శిశిర ఋతువు, వైశాఖ మాసం బహుళ. నవమి ఉ.6.20, ఉత్తరాభాద్ర మ.2.29, వర్జ్యం మ.1.05 నుంచి 2.34 వరకు
రాహుకాలం ఉ.6.00 నుంచి 7.30 వరకు దుర్ముహూర్తం ఉ.7.13 వరకు

## వివిధ అంశాలపై మోడీ

# బిజీ బిజీ

## 100 రోజుల అజెండాపై దృష్టి!



- ఒక్క రోజే ఏడు రివ్యూలు
- ధ్యానం ముగించుకుని రాగానే జనం సమస్యలపై దృష్టి
- వేసవి వేడితో మరణించిన వారి కుటుంబాలకు అండగా నిలవాలని ప్రధాని నరేంద్ర మోడీ ఆదేశం

కేంద్రంలో మూడోసారి అధికారం భాజపాదేనంటూ ఎగ్జిట్ పోల్స్ అంచనాలు వెలువడడంతో కాషాయ పార్టీలో నూతనోత్సాహం కనిపిస్తోంది. ఈ క్రమంలోనే కన్యాకుమారిలో దాదావు 45గంటల పాటు ధ్యానం ముగించుకున్న ప్రధాని మోదీ.. వివిధ అంశాలపై సమీక్షలతో ఆదివారం షెడ్యూల్ బిజీ బిజీగా కొనసాగుతోంది. కొత్త ప్రభుత్వం ఏర్పాటు చేశాక అమలు చేయాల్సిన తొలి 100 రోజుల ప్రణాళికపై ప్రధానంగా దృష్టి పెట్టనున్నట్లు సమాచారం. రెమాల్ తుపాను కారణంగా ఈశాన్య రాష్ట్రాల్లో వరదల ప్రభావంపై ఉన్నతాధికారులతో ప్రధాని మోదీ తొలుత రివ్యూ నిర్వహించనున్నారు.

## అరుణాచల్

# బీజేపీదే



- వరుసగా మూడోసారి అధికారంలోకి కమలదళం
- బీజేపీ మ్యాజిక్ ఫిగర్‌ను క్రాస్ చేసి విజయఢంకా
- 60 సీట్లలో 46 సీట్ల కైవసం

అరుణాచల్ ప్రదేశ్లో బీజేపీ మరోసారి విజయం సాధించింది. బీజేపీ ప్రభుత్వ ఏర్పాటుకు కావాల్సిన సీట్లను సొంతం చేసుకుంది. మొత్తం 60 స్థానాల్లో 46 సీట్లలో విజయం సాధించి మ్యాజిక్ ఫిగర్ దాటింది. దీంతో అరుణాచల్ ప్రదేశ్లో బీజేపీ వరుసగా మూడోసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయనుంది. దీంతో పార్టీ శ్రేణులు ఈటానగర్తో సహా పలు ప్రాంతాల్లో సంబరాలు జరుపుకుంటున్నారు.

## అవి ఎగ్జిట్ పోల్స్ కావు



6లో

- మోడీ మీడియా పోల్స్
- ఎగ్జిట్ పోల్స్ అంతా బోగస్ అని విమర్శించిన రాహుల్ గాంధీ
- మోడీ మైండ్ గేమ్‌లో ఇదొక భాగమన్న కాంగ్రెస్ పార్టీ
- లోక్‌సభ ఎన్నికల్లో ఎన్డీయే కూటమిదే విజయం

## బీసీ రాజ్యాధికారం కోసం కొత్త పార్టీ రావాలి




7లో

- అగ్రకులాల పార్టీలో పని చేసినంత కాలం రాజ్యాధికారం చేతికి రాదు
- బీసీ ఎస్సీ ఎస్టీ అన్ని వర్గాలతోనే సమాజానికి మేలు
- బిసి సంక్షేమ జాతీయ అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## కౌంటింగ్‌లో జాగ్రత్తగా

# ఉండండి



- విధ్వంసాలకు వైసీపీ ప్రణాళికలు
- కూటమి ఏర్పాట్లపై టీడీపీ అధినేత చంద్రబాబు టెలీ కాన్ఫరెన్స్
- పాల్గొన్న పురందేశ్వరి, పవన్ కళ్యాణ్
- డిక్లరేషన్ ఫాం తీసుకున్న తర్వాతే అభ్యర్థులు బైటకు రండి

వివరాలు-2లో

## భానిసత్వాన్ని తెలంగాణ

# భరించదు



6లో

- 4 కోట్ల ప్రజల హృదయాలు ఆనందంతో ఉప్పొంగే పర్వదినం
- తెలంగాణ అస్తిత్వానికి, ఆత్మగౌరవానికి జరిగిన పట్టాభిషేకానికి పదేళ్లు
- తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల్లో సీఎం రేవంత్ రెడ్డి

## అంతా ఇంతే!




ఇంతలోనే ఎంత మార్పు! ఎట్లాగూ మనం వస్తున్నామని తెలిసినట్టుంది

## సిక్కింలో ఎస్కేఎం

# విజయభేరి



6లో

- రెండు సీట్లలోనూ నెగ్గిన సీఎం ప్రేమ్ సింగ్
- ఏకపక్షంగా అసెంబ్లీ ఎన్నికల్లో విజయం
- 32 అసెంబ్లీ స్థానాల్లో 31 స్థానాలలో గెలుపు
- వరుసగా రెండోసారి అధికారంలోకి ముఖ్యమంత్రి ప్రేమ్ సింగ్ తమాంగ్

సిక్కిం అసెంబ్లీ ఎన్నికల్లో విజయం ఏకపక్షమైంది. ముఖ్యమంత్రి ప్రేమ్ సింగ్ తమాంగ్ సారథ్యంలోని సిక్కిం క్రాంతికారి మోర్చా వరుసగా రెండోసారి అధికారాన్ని నిలబెట్టుకుంది. 32 అసెంబ్లీ స్థానాల్లో 31 స్థానాలను ఎస్కేఎం గెలుచుకుని సంపూర్ణ ఆధిపత్యాన్ని సాధించింది. సిక్కిం డెమోక్రాటిక్ ఫ్రంట్ కేవలం ఒకే సీటుతో కుదేలయింది. 2019 వరకూ 25 ఏళ్ల పాటు రాష్ట్రంలో సిక్కిం డెమోక్రాటిక్ ఫ్రంట్ అధికారంలో ఉంది. ఆసక్తికరంగా ఎస్డీఎఫ్ సుప్రీం, రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి పవన్ కుమార్ చామ్లింగ్ పోక్లోక్ కామ్రాంగ్, నామ్‌చేబంగ్ నియోజకవర్గాల నుంచి పోటీ చేయగా, రెండు స్థానాల్లోనూ ఆయన ఎస్కేఎం అభ్యర్థుల చేతిలో ఓటమిని చవిచూశారు.

## మహబూబ్‌నగర్ ఎమ్మెల్సీ

# బీఆర్ఎస్ వశం



7లో

- కాంగ్రెస్ అభ్యర్థిపై 111 ఓట్ల తేడాతో నవీన్ రెడ్డి గెలుపు
- మార్చి 28న ఈ ఉప ఎన్నిక జరగగా ఏప్రిల్ 2న ఫలితం వెలువడాల్సి ఉంది
- లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో వాయిదా వేయడంతో ఆదివారం కౌంటింగ్ పూర్తి ఫలితం వెల్లడి

## ఎగ్జిట్‌పోల్స్‌తో ఎన్డీయేకు కొత్త ఉత్సాహం



6లో

- ఇండియా కూటమికి నిరాశ కలిగించే అంశాలు
- అన్ని బాగానే ఉన్నా.. బీజేపీలో కలవరం
- బీజేపీ హ్యాట్రిక్ ఖాయమే కానీ సీట్లు తగ్గే ఆస్కారం



## ఎల్లుండే కౌంటింగ్, పోస్టల్ బ్యాలెట్లపై సుప్రీంకోర్టును ఆశ్రయించిన వైసీపీ


అమరావతి...పోస్టల్ బ్యాలెట్లపై ఆర్వో సీల్ విషయంలో ఏపీ హైకోర్టులో ఎదురుదెబ్బ తిన్న వైసీపీ సుప్రీంకోర్టును ఆశ్రయించింది.

పోస్టల్ బ్యాలెట్ డిక్లరేషన్ ఫారం-13ఏపై ఆర్వో సంతకం, స్టాంపు, హోదా వివరాల విషయంలో ఈసీ వాదనలను సమర్థిస్తూ నిన్న ఏపీ హైకోర్టు తీర్పు వెలువరించిన సంగతి తెలిసిందే. ఈసీ ఉత్తర్వుల్లో తాము జోక్యం చేసుకోలేమని స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో, ఏపీ హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ వైసీపీ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. ఇప్పటికే ఈ అంశంలో టీడీపీ ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ సుప్రీంకోర్టులో కేవియట్ దాఖలు చేశారు. ఈ క్రమంలో, వైసీపీ కూడా సుప్రీంకోర్టులో కేవియట్ దాఖలు చేసింది. తమ వాదన కూడా విన్న తర్వాతే నిర్ణయం తీసుకోవాలంటూ అత్యున్నత న్యాయస్థానానికి విజ్ఞప్తి చేసింది.

ఏపీ హైకోర్టు ఉత్తర్వులను కొట్టివేయాలని కోరింది.పోస్టల్ బ్యాలెట్ డిక్లరేషన్ ఫారంపై ఆర్వో స్పెసిమన్ సిగ్నేచర్ ఉంటే చాలని, హోదా వివరాలతో కూడిన స్టాంపు లేకపోయినా ఫర్వాలేదని ఇటీవల ఈసీ మార్గదర్శకాలు జారీ చేసింది. అయితే, సంతకంతో పాటు హోదా వివరాలను కనీసం చేతి రాతతో అయినా రాసి ఉండాలని గతంలో ఈసీనే చెప్పిందని వైసీపీ నేత లేళ్ల అప్పిరెడ్డి హైకోర్టులో పిటిషన్ వేశారు.

ఇరుపక్షాల వాదనలు విన్న ఏపీ హైకోర్టు... ఎన్నికల ప్రక్రియలో తాము జోక్యం చేసుకోలేమని, ఒకవేళ పిటిషనర్ కు అభ్యంతరాలు ఉంటే ఎన్నికల పిటిషన్ దాఖలు చేసుకోవాలన్న ఈసీ వాదనలతో ఏకీభవిస్తున్నట్టు హైకోర్టు స్పష్టం చేసింది. అయితే, ఎల్లుండే (జూన్ 4) ఓట్ల లెక్కింపు జరగనున్న నేపథ్యంలో, వైసీపీ సుప్రీంకోర్టును ఆశ్రయించడం ఆసక్తి కలిగిస్తోంది.

# కౌంటింగ్‌లో జాగ్రత్తగా ఉండండి



**● విధ్వంసాలకు వైసీపి ప్రణాళికలు ● కూటమి ఏర్పాట్లపై టీడీపీ అధినేత చంద్రబాబు టెలీ కాన్ఫరెన్స్ ● పాల్గొన్న పురందేశ్వరి, పవన్ కళ్యాణ్ ● డిక్లరేషన్ ఫాం తీసుకున్న తర్వాతే అభ్యర్థులు బైటకు రండి**

అమరావతి... ఏపీలో కౌంటింగ్ ఏర్పాట్లపై టీడీపీ అధినేత చంద్రబాబు టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ టెలీ కాన్ఫరెన్సులో జనసేన పీఏసీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్, బీజేపీ అగ్ర నేతలు పురంధేశ్వరి, అరుణ్ సింగ్‌లు పాల్గొన్నారు. కూటమి ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులతో కాన్ఫరెన్సులో కూటమి అగ్ర నేతలు పాల్గొన్నారు. కౌంటింగ్ ప్రక్రియలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, చర్యలపై నేతలకు చంద్రబాబు సూచించారు. కూటమి తిరుగులేని విజయం సాధించబోతోందని.. ఎన్నికల్లో మూడు పార్టీల నేతలు, కార్యకర్తలు మంచి సమన్వయంతో పని చేశారని టీడీపీ అధినేత చంద్రబాబు పేర్కొన్నారు. కౌంటింగ్ రోజున అల్లర్లకు పాల్పడేందుకు వైసీపీ ప్రణాళికలు రచిస్తోందని ఆయన ఆరోపించారు. పోస్టల్ బ్యాలెట్ ఓట్లలోనూ వైసీపీ కొర్రీలు వేయాలని చూసిందన్నారు. డిక్లరేషన్ ఫాం తీసుకున్న తర్వాతే అభ్యర్థులు కౌంటింగ్ కేంద్రం నుంచి బయటకు రావాలన్నారు.

ఎగ్జిట్ పోల్స్ అన్నీ కూటమి విజయం వైపే మొగ్గు చూపించాయని చంద్రబాబు పేర్కొన్నారు. కేంద్రంలో, రాష్ట్రంలో ఎన్డీయే కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయబోతోందన్నారు. తమ ఓటమికి కారణాలు వెతుక్కునే పనిని ఇప్పటికే అధికార పార్టీ మొదలు పెట్టిందన్నారు. పోస్టల్ బ్యాలెట్ డిక్లరేషన్‌పై ఈసీ ఇచ్చిన ఆదేశాలపైనా కోర్టుకు వెళ్లి హంగామా చేయాలని చూశారన్నారు. కౌంటింగ్ రోజు కూడా అనేక అక్రమాలు, దాడులకు తెగబడే అవకాశం ఉందన్నారు. కూటమి ఏజెంట్లు, అభ్యర్థులు అప్రమత్తంగా ఉండాలన్నారు. కౌంటింగ్ ఏజెంట్లు, చీఫ్ ఎలక్షన్ ఏజెంట్లు కౌంటింగ్ కేంద్రానికి సమయానికి చేరుకోవాలన్నారు. అధికారులు నిబంధనలు పాటించేలా కౌంటింగ్ కేంద్రాల్లో ఏజెంట్లు పని చేయాలన్నారు. ఈవీఎంలను స్ట్రాంగ్ రూముల నుంచి తీసుకొచ్చే సమయంలో అప్రమత్తంగా వ్యహరించాలని చంద్రబాబు సూచించారు.

ప్రతి అభ్యర్థి లీగల్ టీంను అందుబాటులో ఉంచుకోవాలని జనసేన పీఏసీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. అభ్యర్థి ఎవరైనా ఓట్లు బదిలీ కావాలన్న ఉద్దేశ్యంతో మూడు పార్టీల నేతలు, కార్యకర్తలు కష్టపడి పని చేశారన్నారు. ఏపీలో ఎన్డీయేకు 21 వరకు ఎంపీ సీట్లు వచ్చే అవకాశం ఉందని బీజేపీ జనరల్ సెక్రటరీ అరుణ్ సింగ్ అన్నారు. రాష్ట్రంలోనూ 53 శాతం ఓట్లతో ఎన్డీయే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయబోతోందన్నారు. లెక్కింపులో అనుమానాలు ఉంటే రీకౌంటింగ్ అడగాలని బీజేపీ ఏపీ చీఫ్ పురంధేశ్వరి పేర్కొన్నారు. ఓటమి భయంతో ఎన్నికల సమయంలో అల్లర్లకు పాల్పడిన వైసీపీకౌంటింగ్ సమయంలో కూడా ఘర్షణకు దిగే అవకాశం ఉందన్నారు.

# ఓట్ల లెక్కింపులో పొరపాట్లకు తావివ్వొద్దు

## ఏపీలో ఎన్నికల సిబ్బందికి సీఈవో కీలక సూచన




అమరావతి : ఈనెల 4న ఏపీ ఎన్నికల ఓట్ల లెక్కింపు పటిష్టవంతంగా నిర్వహించాలని ఏపీ ఎన్నికల ప్రధానాధికారి ముఖేశ్‌కుమార్ మీనా ఎన్నికల సిబ్బంది కీలక ఆదేశాలు జారీ చేశారు. ఓట్ల లెక్కింపులో పొరపాట్లకు తావివ్వొద్దని సూచించారు. ఆదివారం సచివాలయం నుంచి రిటర్నింగ్ అధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో ఎన్నికల అధికారులకు, సిబ్బందికి పలు సూచనలు చేశారు.

ఓట్ల లెక్కింపుకు గ్డువు ధ్గర్పంతో కౌంటింగ్ కేంద్రాల వ్ద తీసుకోవాల్సిన ఏర్పాట్లపై రాష్ట్ర ఎన్నిక్ల ప్రధానాధికారి ముకేష్ కుమార్ మీనా కీల్క సూచ్నా చేశారు. అన్ని జిల్లాల ఎన్నిక్ల అధికారులు, ఎస్సీలు, సీపీల్తో స్చివాల్యం నుంచి సీఈఓ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లాల వారీగా కౌంటింగ్ ఏర్పాట్లపై వివ్రాలు అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల్లో తీవ్రమైన పోటీ నెలకొన్నందున ఓట్ల లెక్కింపు రోజు పూర్తి స్థాయి భద్రత ఏర్పాటు చేయాలన్నారు. కేవలం జూన్ 4న కాకుండా దానికి ముందు, తదుపరి రోజుల్లో భావోద్వేగాలు అదుపు తప్పే అవకాశం ఉందన్నారు. ఇటు వంటి భావోద్వేగాలతో ఉద్రిక్త పరిస్థితులు ఉత్పన్నం కాకుండా, వాటి ప్రభావం ఓట్ల లెక్కింపు కార్యక్రమాలపై ఉండకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. శాంతి భద్రతల పరిరక్షణ విషయంలో ఏమాత్రం రాజీ పడకుండా కఠినంగా వ్యవహరించాలని సూచించారు. ఓట్ల లెక్కింపు కేంద్రాల్లో ఎటు వంటి అవాంతరాలకు తావు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అవాంతరాలు కలిగించేందుకు ప్రయత్నించే వారిని నిర్దాక్షిణ్యంగా బయటకు పంపడమే కాకుండా వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పోస్టల్ బ్యాలెట్ల లెక్కింపులో కేంద్ర ఎన్నిక్ల సంఘం ఇచ్చిన ఆదేశాల్ను పాటించాల్ని ముకేష్ కుమార్ మీనా సూచించారు.

***కౌంటింగ్ విష్యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలివే..***

కౌంటింగ్ విష్యంలో తీసుకోవ్లిన జాగ్రత్తల్పై మ్రోసారి సూచ్నా చేసారు సీఈవో. ఈవీఎంల కౌంటింగ్ పూర్తి అయిన వెంటనే అదే రోజు ప్రతి ఈవీఎంకు సీల్ వేసి భద్రపర్చాలని, ఆ పనిని వాయిదా వేయవద్దన్నారు. ఫలితాల ప్రకటనకు సంబంధించిన ఫారం-21సి/21ఇ లు ఓట్ల లెక్కింపు మరుసటి రోజే ఈసీఐకి చేరేలా చేపట్టాల్సిన చర్యలపై ప్ల సూచ్నలు చేసారు. ఇండెక్సు కార్డులో ఎటు వంటి తప్పులకు ఆస్కారం లేకుండా ఎంతో జాగ్రత్తగా ఆ కార్డును పూరించాలని చెప్పారు. ఆయా కార్డులు అన్నీ జూన్ 8 లోపు తమ కార్యాలయానికి అందజేయాలన్నారు. ప్రతి కౌంటింగ్ టేబుల్ వద్ద ఒక ఏజంట్‌ను నియమించుకునే అవకాశాన్ని కల్పించాలన్నారు. అయితే ఆర్వో టేబుల్ వద్ద అభ్యర్థి లేనప్పుడు మాత్రమే ఒక ఏజంట్‌కు అవకాశం కల్పించాలన్నారు. కౌంటింగ్ కేంద్రంలోకి వచ్చే ఏజంట్ చేతిలో ఫారం-17సి, పెన్ను లేక పెన్సిల్, ప్లెయిన్ పేపర్ మాత్రమే ఉండేలా చూడాలన్నారు. అంతకు మించి ఏమి ఉన్నా అనుమతించవద్దన్నారు. ఓట్ల లెక్కింపు కేంద్రాలు అన్నీ ఫైర్ సేఫ్టీ ప్రమాణాలకు అనుగుణంగా ఉండాలని, అందుకు తగ్గట్టుగా అగ్నిమాపక శాఖ నుండి ధృవీకరణ పత్రాన్ని తప్పని సరిగా పొందాలని సూచించారు. ఓట్ల లెక్కింపు కేంద్రాల్లో ప్రవేశించడం, నిష్క్రమించడంపై ప్రణాళికను పటిష్టంగా ఏర్పాటు చేసుకోవాలని చెప్పారు. మొత్తం మీద ఓట్ల లెక్కింపు కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేలా ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా ఎన్నికల అధికారులను ఆదేశించారు.




# ఏపీలో గెలిచేదెవరో?

**● తేల్చి చెప్పిన ఇండియా టుడే సర్వే ● పదుల సంఖ్యలో ప్రముఖ సర్వే, మీడియా సంస్థలు ఎగ్జిట్ పోల్స్ ● కూటమిదే గెలుపని తేల్చి చెప్పేసిన సర్వే సంస్థలు**

అమరావతి... ఆంధ్రప్రదేశ్ ఎన్నికల్లో ఏ పార్టీ గెలవబోతోంది..? ఘోర ఓటమిని చవి చూసేదెవరు..? అనేదానిపై ఇప్పటికే లోకల్, నేషనల్ మీడియా.. పేరుగాంచిన సర్వే సంస్థలు ఎగ్జిట్ పోల్స్‌లో క్లియర్ కట్‌గా తేలిపోయిన సంగతి తెలిసిందే. ఒకటి కాదు రెండు కాదు పదుల సంఖ్యలో సర్వే సంస్థలు కూటమిదే గెలుపని తేల్చి చెప్పేశాయి.. తాజాగా ఇండియా టుడే యాక్సిస్ మై ఇండియా సంచలన సర్వేను రిలీజ్ చేసింది. ఈ సర్వేలోనూ కూటమి గెలిచింది. దీంతో టీడీపీ, జనసేన, బీజేపీ శ్రేణులు సంబరాలు చేసుకుంటున్నాయి. దేశం మొత్తమ్మీద ఇప్పటి వరకూ రిలీజ్ చేసిన జాతీయ మీడియా సర్వేల్లో ఇండియా టుడేకు ప్రత్యేక స్థానం ఉంది.. ఈ సంస్థ సర్వేలు అక్షరాలా నిజమైన సందర్భాలు కోకొల్లలు. అందుకే.. ఇండియా టుడే ఎగ్జిట్ పోల్ ఫలితాలు ఎప్పుడెప్పుడు వస్తాయా..? అని యావత్ ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగు ప్రజలు ఎంతో ఆసక్తిగా ఎదురుచూసిన పరిస్థితి. అయితే.. అనుకున్న టైమ్‌కు ఫలితాలు రిలీజ్ చేయలేకపోయినా మరుసటిరోజు అదే సమయానికి విడుదల చేసింది. ఆంధ్రప్రదేశ్ ఎన్నికల్లో గెలిచేది కూటమియేనని ఇండియా టుడే తేల్చి చెప్పింది. కూటమి 98-120 వరకూ సీట్లతో అధికారంలోకి రాబోతోందని సర్వేలో తేలింది. అంతేకాదు.. కూటమిలోని టీడీపీ, జనసేన, బీజేపీకి విడివిడిగా ఎన్ని సీట్లు వస్తాయనేదానిపై కూడా లెక్కలు చెప్పింది. టీడీపీకి 78-96, జనసేనకు16-18, బీజేపీకి 04-06 సీట్లు వస్తాయని ఇండియా టుడే యాక్సిస్ మై ఇండియాలో సర్వేలో క్లియర్ కట్‌గా చెప్పేసింది. కాంగ్రెస్ పార్టీకి 0-2 సీట్లు రావొచ్చని సర్వే చెబుతోంది. ఇక వైసీపీకి అయితే ఘోరాతి ఘోరంగా సీట్లు వస్తాయని ఈ సర్వేలో తేలడం గమనార్హం. సో.. సర్వే లేటుగా వచ్చినా లేటెస్ట్‌గా చెప్పిందని కూటమి పార్టీల కార్యకర్తలు పండుగ చేసుకుంటున్నారు.

ఇండియా టుడే సర్వే ప్రకారం వైసీపీకి కేవలం 55-77 సీట్లు వస్తాయని తేలింది. అంటే గత ఎన్నికల్లో 151 అసెంబ్లీ స్థానాలు రాగా.. ఈసారి ఏకంగా 100 స్థానాలు తగ్గుతాయని సర్వే చెప్పడం గమనార్హం. వాస్తవానికి గత ఎన్నికల్లో ఇదే వైసీపీకి 119-135 సీట్లు వస్తాయని ఇండియా టుడేనే చెప్పింది. ఇప్పుడు అదే సర్వేనే ఇంత ఘోరంగా వైసీపీ ఓడిపోతోందని చెప్పడంతో ఆ పార్టీ నేతలు అయోమయంలో పడ్డారు. ఇప్పటి వరకూ ఎగ్జిట్ పోల్స్ చూశాం కదా.. ఇవన్నీ ఎంతవరకూ నిజం అవుతాయి..? ఎగ్జాక్ట్ పోల్స్‌లో ఏం తేలుతుంది..? అనేది మరికొన్ని గంటల్లో చూద్దాం..!

# కౌంటింగ్‌లో కూటమి కుట్రలు



తాడేపల్లి: వ్యవస్థలను మేనేజ్ చేయడంలో టీడీపీ అధినేత చంద్రబాబు ఆరితేరిన వ్యక్తి అని, జూన్ 4న ఓట్ల లెక్కింపు రోజున కుట్ర జరిగే అవకాశం ఉందని వైఎస్సార్‌సీపీ ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి అనుమానాలు వ్యక్తం చేశారు. ఎన్ని కుట్రలు, అక్రమాలు చేసైనా గెలిచేందుకు కూటమి నేతలు ప్రయత్నిస్తారని సజ్జల ఆరోపించారు. అందుకే వైసీపీ నేతలు, పోలింగ్ ఏజెంట్స్ కౌంటింగ్ సమయంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కూటమి నేతలు కుట్రలకు తెరతీసినా, ధైర్యంగా పోరాడాలి కానీ సంయమనం కోల్పోవద్దని సజ్జల వైసీపీ కౌంటింగ్ ఏజెంట్లకు దిశానిర్దేశం చేశారు.

**వైసీపీ ఏజెంట్లతో సజ్జల జూమ్ మీటింగ్**

జూన్ 4న కౌంటింగ్ సందర్భంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వైఎస్సార్ సీపీ కేంద్ర కార్యాలయం నుంచి జూమ్ మీటింగ్‌లో సజ్జల రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు. రూల్స్ ప్రకారం వైసీపీకి పడిన ప్రతిఓటు మనకు వచ్చేలా చూడాలి. కౌంటింగ్ సమయంలో కూటమి నేతలు, కార్యకర్తలు కుట్రలకు వెనుకాడరు. అయినా సంయమనంగా ఉండి, ఏదైనా తప్పు జరిగినట్లు గుర్తిస్తే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లాలి. ఓట్ల లెక్కింపు పూర్తయ్యే వరకూ కౌంటింగ్ కేంద్రంలో అప్రమత్తంగా ఉండాలి. లేకపోతే కుట్రలు, అక్రమాలు చేసైనా కూటమి గెలుస్తుందని సజ్జల సంచలన ఆరోపణలు చేశారు.

పోస్టల్ బ్యాలెట్‌పై ఏమైనా అనుమానం వస్తే కచ్చితంగా అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని, ఇంకా అవసరమైతే పార్టీ అధిష్టానానికి సమాచారం ఇవ్వాలని పార్టీ ఏజెంట్లకు సూచించారు. ఈ ఎన్నికల్లో కచ్చితంగా వైసీపీ గెలుస్తుందని, వరుసగా రెండోసారి జగన్ ఏపీ సీఎంగా ప్రమాణస్వీకారం చేస్తారని ధీమా వ్యక్తం చేశారు. ఎగ్జిట్ పోల్స్ ఫలితాలలో స్థానికంగా ప్రముఖ సర్వే సంస్థలన్నీ ఆంధ్రప్రదేశ్‌లో వైసీపీ గెలిచే అవకాశం ఉందని వెల్లడించాయి. కానీ రాష్ట్రం గురించి అవగాహన లేని కొన్ని నేషనల్ మీడియా సర్వే సంస్థలు ఇచ్చిన ఎగ్జిట్ పోల్ ఫలితాలు చూస్తే నవ్వొస్తుందన్నారు. ఒడిశాలో బీజేడీకి 0 సీట్లు ఇచ్చారు, తమిళనాడులో 9 సీట్లలో పోటీ చేస్తే 14 చోట్ల గెలుస్తుందని చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఇలా పలు రాష్ట్రాల్లో బీజేపీకి అనుకూలమైన ఫలితాలు ఇచ్చినట్లు ప్రజలు గుర్తించారన్నారు.

***అన్ని పార్టీలు కలవడంతో భారీ సౌండ్ వచ్చింది!***

చంద్రబాబు, పవన్ కళ్యాణ్ చర్చలు జరిపి బీజేపీ పంచన చేరారు. అంతా ఏకమై సీఎం జగన్‌ను ఓడించాలని గట్టిగా ప్రయత్నాలు చేశారని, అయినా మేం పేదల కోసం పని చేసినట్లు పేర్కొన్నారు. అన్ని పార్టీలు ఏకం కావడంతో సౌండ్ పెద్దగా వచ్చింది. దాంతో ఎన్నికల కమిషన్ పై సైతం ఒత్తిడి పెంచి రాష్ట్రంలో మార్పులు చేర్పులు జరిగాయా అని అనుమానాలు కలిగినట్లు చెప్పారు. పోస్టల్ బ్యాలెట్లపై ఆఖరికి సుప్రీంకోర్టును ఆశ్రయించి న్యాయం కోసం పోరాడతామన్నారు. అన్ని పార్టీలు కలవడంతో కౌంటింగ్ పై ఏమైనా ప్రభావం చూపిస్తుందేమోనని అనుమానాలు వ్యక్తం చేశారు. ఎగ్జిట్ పోల్ సర్వే ప్రకారం.. ఫీల్డ్ లో వచ్చిన ఫలితాల కంటే జూన్ 4న ఓట్ల లెక్కింపులో వైసీపీ మెరుగైన ఫలితాలు సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఇతర రాష్ట్రాల నుంచి ఓటు వేసేందుకు వచ్చినవారు ఏపీలో జరిగిన అభివృద్ధిని గమనించి ఓటు వేయడం శుభపరిణామం. ప్రజల తీర్పు ఈవీఎంలో ఉంది, కౌంటింగ్ లో భారీ మెజార్టీతో వైసీపీ అఖండ విజయం సాధించే ఛాన్స్ ఉందన్నారు.

# ఎన్నికలు ముగిసాయి

**● ఇక టోల్ తీసేందుకు తెరలేచింది ● భారీగా టోల్ ఛార్జీల పెంపు ● సాంకేతికంగా జూన్ 3 నుంచి అమలు ● సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో పెంపును వాయిదా ● ఎన్నికల సంఘం ఆదేశాలతో ఎన్‌హెచ్‌ఏఐ వెనకడుగు**

న్యూఢిల్లీ.... దేశవ్యాప్తంగా టోల్ ఛార్జీలను సగటున 5 శాతం పెంచింది హైవే అథారిటీ. ప్రతీ ఏడాది ఏప్రిల్ 1 నుంచి టోల్ ధరలు 5 శాతం పెంచుతుంటారు. లోక్‌సభ ఎన్నికల వల్ల ధరల పెంపు ఈ సారి తాత్కాలికంగా నిలిచిపోయింది. ఏప్రిల్ 1 నుంచే టోల్ ఛార్జీలు పెంచాలని హైవే అథారిటీ నిర్ణయించింది. అయితే, ఈ నిర్ణయాన్ని కేంద్ర జాతీయ రహదారులు, రోడ్డు రవాణా మంత్రిత్వ శాఖ ఎన్నికల సంఘం దృష్టికి తీసుకెళ్లింది. ఎన్నికల నేపథ్యంలో ఛార్జీల పెంపు నిర్ణయాన్ని వాయిదా వేయాలంటూ హైవే అథారిటీను ఎన్నికల సంఘం ఆదేశించింది. అయితే ఇప్పుడు చివరి విడత పోలింగ్ కూడా ముగియడంతో టోల్ ఛార్జీల పెంపునకు అనుమతి ఇస్తూ హైవే అథారిటీ ఉత్తర్వులు జారీ చేసింది.

ఇక రాష్ట్రంలో ఎక్కువగా రాకపోకలు సాగే హైదరాబాద్ విజయవాడ జాతీయ రహదారిపై పంతంగి, కొర్లపహాడ్, చిల్లకల్లు దగ్గర టోల్ ప్లాజాలు ఉన్నాయి. కార్లు, జీపులు, వ్యాన్‌లకు ఒకవైపు ప్రయాణానికి టోల్ ఛార్జీ రూ.5 పెరగగా.. ఇరువైపులా కలిపి రూ.10, బస్సులు, ట్రక్కులు ఒక వైపు ప్రయాణానికి 25 రూపాయలు, రెండు వైపులా ప్రయాణానికి 35 రూపాయలు, భారీ సరకు రవాణా వాహనాలకు ఒక వైపు ప్రయాణానికి రూ. 35, రెండు వైపులా కలిసి రూ.50 వరకు టోల్ ఛార్జీలు పెంచారు. 24 గంటల్లోపు తిరుగు ప్రయాణం చేస్తే అన్ని రకాల వాహనాలకు 25 శాతం రాయితీ లభిస్తుంది. ఇక స్థానికుల నెలవారీ పాస్ రూ.330 నుంచి 340కి పెరిగింది. అయితే ఈ పెంచిన ఛార్జీలు 2025 మార్చి 31 వరకు అమలులో ఉంటాయి. ప్రస్తుతం దేశవ్యాప్తంగా జాతీయ రహదారులపై దాదాపు 855 వరకు టోల్ ప్లాజాలు ఉన్నాయి. రహదారుల మరమ్మతులు, నిర్వహణ కోసం ఏటా టోల్ ఛార్జీలను పెంచుతూ వస్తుంది. అయితే.. హైదరాబాద్ నుంచి విజయవాడకు కారు, వ్యాన్, జీపు, లైట్ మోటర్ వాహనంలో వెళ్లాలంటే.. పంతంగి, కొర్లపహాడ్, చిల్లకల్లు టోల్ ప్లాజాల్లో మొత్తంగా ఒకవైపు అయితే 335 రూపాయలు, రెండువైపులా అయితే 500 రూపాయలు టోల్ ఫీజు చెల్లించాల్సి ఉంటుంది.

## జగన్‌పై దాడి చేసిన కేసులో వేముల సతీష్ విడుదల



నెల్లూరు క్రైం (మేజర్ న్యూస్) ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పై రాయితో దాడి చేసిన అభియోగంపై పోలీసుల అరెస్టు చేసిన వేముల సతీష్ ను నెల్లూరు సెంట్రల్ జైలు నుంచి ఆదివారం విడుదల చేశారు. కోర్టు ఆదేశాల మేరకు ఆయన న్యాయవాదులు సతీష్ కు రెగ్యులర్ బెయిల్ వచ్చిన విషయాన్ని జైలు అధికారుల దృష్టికి తీసుకువెళ్లి ఇప్పటికే అందుకు సంబంధించిన పత్రాలను సమర్పించారు. వాటిని పరిశీలించిన జైలు అధికారులు వేముల సతీష్ ను విడుదల చేశారు. ఈ సందర్భంగా వేముల సతీష్ న్యాయవాది సలీం మాట్లాడుతూ ఏప్రిల్ 14వ తేదీ వేముల సతీష్ జన్మదిన సందర్భంగా వేడుకలు జరుపుకోవాలని ఆ ప్రాంతంలో ఉన్నాడని, కానీ పోలీసులు అన్యాయంగా తమ కంప్లైంట్ ను అరెస్టు చేశారని వివరించారు. సతీష్ కు బెయిల్ ను అడ్డుకునేందుకు కూడా రకరకాలుగా అధికార పార్టీ నేతలు కుట్ర చేశారని హైకోర్టుకు కూడా వెళ్లారని, అక్కడ కూడా తమకు అనుకూలంగా తీర్పు వచ్చిందన్నారు. ఇది ఇలా ఉండగా తమ కుమారుడిని అన్యాయంగా అరెస్ట్ చేశారని సతీష్ తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు.

## మంగళగిరిలోని తెదేపా కేంద్ర కార్యాలయం వద్ద భద్రత పెంపు



అమరావతి: మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్ వద్ద పోలీసులు భద్రత పెంచారు. పార్టీ కార్యాలయం వద్దకు వచ్చిన పోలీసు ఉన్నతాధికారులు పరిసరాలను పరిశీలించి వెళ్లారు. ఎలాంటి అదనపు భద్రత కోరకుండానే బలగాలు పెంచడంపై సర్వత్రా చర్చ జరుగుతోంది. ఎగ్జిట్ పోల్స్ ఫలితాల తర్వాత ఒక్కసారిగా పోలీసుల్లో వచ్చిన మార్పుపై పార్టీ వర్గాల్లో చర్చ మొదలైంది. పార్టీ కార్యాలయంపై దాడి సమయంలో పోలీసులకు ముందస్తు సమాచారం ఇచ్చినా పట్టించుకోని వైనాన్ని గుర్తు చేసుకుంటున్నారు

## ఏపీలోకి ప్రవేశించిన నైరుతి రుతు పవనాలు



గుంటూరు: నైరుతి రుతుపవనాలు శరవేగంగా కదులుతున్నాయి. రాయలసీమలోని కొన్ని ప్రాంతాలలోకి నైరుతి రుతు పవనాలు ఈ రోజు(ఆదివారం) ప్రవేశించాయని.. ఏపీ అంతటా రుతు పవనాలు మరింత విస్తరించేందుకు పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది రాయలసీమలోకి ప్రవేశించగా, ఆపై క్రమంగా రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలకు విస్తరిస్తాయి. అనంతపురం, శ్రీసత్యసాయి, నెల్లూరు, కడప, ఒంగోలు మీదుగా పయనిస్తాయి. అనంతరం దక్షిణ కోస్తాంధ్ర, ఉత్తర కోస్తాంధ్రల్లోకి ప్రవేశించే అవకాశాలున్నాయి. మరోవైపు కోస్తాంధ్ర ప్రాంతంలో ఉపరితల ఆవర్తనం ఆవరించి ఉంది. దీని ప్రభావంతో ప్రస్తుతం రాష్ట్రంలో చెప్పుకోదగిన స్థాయిలో వర్షాలు కురుస్తున్నాయి. రానున్న నాలుగు రోజులు వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. కొన్ని జిల్లాల్లో భారీ వర్షాలు, మరికొన్ని జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురవనున్నాయి.

## కూటమి అధికారంలోకి రాకుంటే నాలుక కోసుకుంటా




అమరావతి ఆరా మస్తాన్ ఎగ్జిట్ పోల్స్ అంచనాలను టీడీపీ సీనియర్ నేత బుద్ధా వెంకన్న తప్పుబట్టారు. ఏపీలో కూటమి అధికారంలోకి వస్తోందని ధీమా వ్యక్తం చేశారు. కూటమి అధికారంలోకి రాకపోతే నాలుక కోసుకుంటానని తెలిపారు. ఒకవేళ కూటమి అధికారంలోకి వస్తే నాలుక కోసుకుంటారా? అని ఆరా మస్తాన్‌కు సవాలు విసిరారు. తన సవాలును స్వీకరించాలని బుద్ధా వెంకన్న డిమాండ్ చేశారు. క్రిమినల్ ఆలోచనలతో జగన్ ఫేక్ సర్వే చేయించాడని బుద్ధా వెంకన్న విరుచుకుపడ్డారు. అసెంబ్లీ ఎన్నికల్లో వైసీపీ ఓడిపోతే అసెంబ్లీలో అడుగుపెట్టనని చెప్పే దమ్ము ధైర్యం జగన్‌కు ఉందా అని నిలదీశారు. సర్వేల్లో మెజార్టీ సంస్థలు కూటమి అధికారంలోకి రావడం ఖాయమని చెప్పాయి. ఒక్క ఆరా మస్తాన్ సర్వేనే ఇందుకు విరుద్ధంగా ఉందన్నారు. ఓటమి తప్పదనే నిరాశలో వైసీపీ క్యాడర్ ఉందని.. వైసీపీ శ్రేణుల్లో ఉత్సాహం నింపేందుకు ఆరా సర్వే చేయించారని విమర్శించారు. అది ఫేక్ సర్వే అని వైసీపీ ముఖ్య నేతలకు తెలుసని ఎద్దేవా చేశారు.

## జూన్ 3న ఆకాశంలో అరుదైన దృశ్యం

శ్రీహరికోట : జూన్ 3న ఆకాశంలో అద్భుతమైన దృశ్యం ఆవిష్కృతం కాబోతుంది. సూర్యోదయానికి కొన్ని నిమిషాల ముందు ఆరు గ్రహాలను చూసే అవకాశం కలగనుంది. బుధుడు, అంగారకుడు, గురు(బృహస్పతి), శని, యురేనస్, నెప్ట్యూన్.. ఈ ఆరు గ్రహాలు ఒకే వరుసలో కనిపించనున్నాయి. యురేనస్, నెప్ట్యూన్ గ్రహాలు మాత్రం శక్తివంతమైన బైనాక్యులర్ లేదా టెలిస్కోప్‌తో చూస్తేనే కనిపిస్తాయి. మిగతా నాలుగు గ్రహాలైన బుధుడు, అంగారకుడు, గురు, శని గ్రహాలను నేరుగా కళ్లతోనే చూడొచ్చు. ప్రపంచవ్యాప్తంగా అనేక ప్రాంతాల్లో ఈ అరుదైన దృశ్యం కనిపించనుంది. దీన్నే పరేడ్ ఆఫ్ ప్లానెట్స్ అని పిలుస్తారు. ఇలాంటి అరుదైన దృశ్యం చూసే అవకాశం మళ్లీ 2492 మే 6 వరకు చూడలేం. ఈ అరుదైన దృశ్యాన్ని చూడాలనుకునేవారు జూన్ 3న సూర్యోదయానికి ముందే నిద్రలేచి గ్రహాలను చూడండి.

## తిరుమలలో కొనసాగుతున్న భక్తుల రద్దీ



తిరుపతి : తిరుమలలో భక్తుల రద్దీ కొనసాగుతోంది. శ్రీవారి దర్శనానికి 20 గంటల సమయం పడుతోంది. ఉచిత సర్వ దర్శనానికి అన్ని కంపార్ట్ మెంట్లు నిండి బయట క్యూలైన్లలో వేచి ఉన్న భక్తులు. నిన్న 78,686 మంది స్వామి వారిని దర్శించుకున్నారు. 37,888 మంది భక్తులు తలనీలాలు సమర్పించుకున్నారు. శ్రీవారి హుండీ ఆదాయం రూ 3.54 కోట్లు. మరోవైపు.. టైమ్ స్లాట్ ఎస్ఎస్‌డి దర్శనం కోసం 12 కంపార్ట్‌మెంట్‌లలో భక్తులు వేచి ఉండగా.. 7 గంటల సమయం పడుతోంది. రూ.300 ప్రత్యేక దర్శనానికి 6 గంటల సమయం పడుతోంది.



# ఎవరికి కావాల్సిన కథలు వాళ్లు వండుతున్నారు

● ఎగ్జిట్ పోల్స్‌పై ఏపీ మంత్రి రోజా స్పందన ● జగన్ రెండోసారి సీఎం కావడం ఖాయం ● రాత్రి 9 గంటలకు కూడా ప్రజలు క్యూలో ఉండి ఓటేసింది మా కోసమేనని ధీమా


తిరుమల .. సార్వత్రిక ఎన్నికల పోలింగ్ సమరం ముగిసిన నేపథ్యంలో, నిన్న సాయంత్రం ఎగ్జిట్ పోల్స్ విడుదలయ్యాయి. ఈ ఎగ్జిట్ పోల్స్ పై ఏపీ మంత్రి రోజా స్పందించారు. తిరుమలలో శ్రీవారి దర్శనం అనంతరం ఆమె మీడియాతో మాట్లాడుతూ, రాష్ట్రంలో ఎగ్జిట్ పోల్స్ విడుదలయ్యాయని, ఎగ్జిట్ పోల్స్ పేరుతో ఎవరికి కావాల్సిన కథలు వాళ్లు వండుతున్నారని వ్యాఖ్యానించారు. ఎవరెన్ని చెప్పినా, ఎక్కడ ఏం మాట్లాడినా... వైఎస్ జగన్ రెండోసారి సీఎం కావడం తథ్యం అని అన్నారు. ప్రజలకు మేలు చేయాలన్న చిత్తశుద్ధి, పాలనలో పారదర్శకత ఉంది కాబట్టే విజయంపై ఇంత ఆత్మవిశ్వాసం వ్యక్తం చేయగలుగుతున్నామని రోజా పేర్కొన్నారు. రాష్ట్ర ప్రజలు సంక్షేమానికి, అభివృద్ధికి పట్టం కట్టడానికి సిద్ధంగా ఉన్నారు కాబట్టే... మహిళలు, వృద్ధులు కూడా రాత్ర 9 గంటలైనా సరే ఓపిగ్గా క్యూలైన్లలో ఉండి ఓటేశారని వివరించారు. మనకు స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఇంత పెద్ద ఎత్తున సంక్షేమాన్ని, అభివృద్ధిని ప్రజలకు అందించిన ఏకైక ముఖ్యమంత్రి జగన్ అని రోజా కీర్తించారు. రాష్ట్రం విడిపోయి కష్టనష్టాల్లో ఉన్నప్పటికీ కూడా, ప్రజలకు మంచి చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది అని జగన్ గుర్తించారని, తెలిపారు. అందుకే రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా నడిపిస్తూ చిత్తశుద్ధితో కూడిన పాలన అందించారని వివరించారు.

# తెలుగువారంతా ఒక్కటే



అమరావతి: రాష్ట్రాలు రెండైనా.. తెలుగువారంతా ఒక్కటేనని తెదేపా అధినేత చంద్రబాబు అన్నారు. ఏపీ, తెలంగాణ రాష్ట్రాలు ఏర్పాటై పదేళ్లు పూర్తయిన సందర్భంగా ఆయన ఎక్స్లో పోస్ట్ పెట్టారు. 10 కోట్ల తెలుగు జాతి మేటిగా వెలగాలన్నదే నా ఆకాంక్ష. నాటి ఆర్థిక సంస్కరణల తర్వాత సంపద సృష్టికి బీజం పడింది. ప్రభుత్వ విధానాల ద్వారా సంక్షేమం, అభివృద్ధితో ప్రజల జీవితాల్లో మార్పులు మొదలయ్యాయి. నాలెడ్జ్ ఎకానమీతో అవకాశాలను అందిపుచ్చుకొని భారతీయులు, ముఖ్యంగా తెలుగు ప్రజలు అద్భుత ఫలితాలు సాధిస్తున్నారు. పేదరికం లేని సమాజం దిశగా రెండు రాష్ట్రాల ప్రయాణం సాగాలి. రానున్న రోజుల్లో ఆర్థిక అసమానతలను నిర్మూలించి.. సమగ్ర సాధికారత సాధించాలి. రెండు రాష్ట్రాలు ఏర్పడి పదేళ్లు అవుతున్న సందర్భంగా తెలుగు ప్రజల విజయాలు, కీర్తి ప్రపంచవ్యాప్తం కావాలి. భారతదేశం స్వాతంత్ర్యం సాధించి వందేళ్లు పూర్తి అయ్యే 2047 నాటికి ప్రపంచంలో భారతీయులు.. అందులోనూ తెలుగు జాతి అగ్రస్థానంలో ఉండాలిఅని చంద్రబాబు పేర్కొన్నారు.

# ఉద్యమ స్ఫూర్తి తెలంగాణ



అమరావతి... పోరాటాలకు పురిటి గడ్డయిన తెలంగాణ నాలో పోరాట స్ఫూర్తిని నింపిందని జనసేన అధినేత పవన్ కల్యాణ్ అన్నారు. భారతదేశ చరిత్రలో తెలంగాణకు ఒక ప్రత్యేకత ఉందని.. 1947లో తెలంగాణ మినహా దేశమంతటికీ స్వతంత్రం సిద్ధించిందన్నారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జనసేన చీఫ్ పవన్ కల్యాణ్ స్పెషల్ ట్వీట్ చేశారు. స్వాతంత్రం కోసం తెలంగాణ మరో రెండేళ్లు వేచి చూడవలసి వచ్చిందని చెప్పారు. అదే విధంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం కోసం సుమారు 60 ఏళ్ల పాటు ఎదురు చూడాల్సి వచ్చిందన్నారు. సకల జనుల కల సాకారమై ఏర్పడిన తెలంగాణ రాష్ట్రం అప్పుడే దశాబ్ద కాలం పూర్తి చేసుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఇక్కడ గాలిలో.. నేలలో.. నీటిలో.. మాటలో చివరకు పాటలో సైతం పోరాట పటిమ తొణికిసలాడుతుందని తెలిపారు. నీళ్లు నిధులు- నియామకాలనే నినాదంతో సకల జనులు సాగించిన ఉద్యమాన్ని పాలకులు సదా గుర్తెరగాలని పిలుపునిచ్చారు. ప్రజలందరికీ తెలంగాణ ఫలాలు సహజ న్యాయ సూత్రాలకు అనుగుణంగా అందాలని సూచించారు. అభివృద్ధిలో తెలంగాణా రాష్ట్రం అగ్రపదంలో పాలకులు నిలపాలని కోరారు. ప్రజా తెలంగాణను సంపూర్ణంగా ఆవిష్కరింప చేయాలన్నారు. అప్పుడే ఈ రాష్ట్ర ఆవిర్భావం కోసం ప్రాణాలను బలిదానం చేసిన అమరులకు నిజమైన నివాళి అని తెలిపారు. ఈ దశాబ్ద వేడుకల సందర్భంగా తన పక్షాన, జనసేన శ్రేణుల పక్షాన తెలంగాణ వాసులందరికీ శుభాకాంక్షలు తెలిపారు.

## బానిసత్వాన్ని
# తెలంగాణ భరించదు

● 4 కోట్ల ప్రజల హృదయాలు ఆనందంతో ఉప్పొంగే పర్వదినం
● తెలంగాణ అస్తిత్వానికి, ఆత్మగౌరవానికి జరిగిన పట్టాభిషేకానికి పదేళ్లు
● రాష్ట్ర సాధన కోసం ప్రాణాలు అర్పించిన అమరులకు నివాళులు
● ఆకలినైనా భరిస్తాం కానీ, స్వేచ్ఛను హరిస్తే సహించం
● దాశరథి చెప్పినట్టు తెలంగాణ అమాయకపు నెరజాణే కానీ.. అన్యాయం జరిగితే తిరగబడే నైజం కూడా ఉంది
● తెలంగాణ రాష్టాన్ని అభివృద్ధి చేయడమే ప్రభుత్వ ధ్యేయం
● తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల్లో సీఎం రేవంత్ రెడ్డి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: నాలుగు కోట్ల ప్రజల హృదయాలు ఆనందంతో ఉప్పొంగే పర్వదినం ఇదని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణ అస్తిత్వానికి, ఆత్మగౌరవానికి పట్టాభిషేకం జరిగి దశాబ్ద కాలం పూర్తయిందని చెప్పారు. రాష్ట్ర సాధన కోసం ప్రాణాలు అర్పించిన అమరులకు ఈ సందర్భంగా నివాళులర్పించారు. పరేడ్ గ్రౌండ్స్లో జరిగిన తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల్లో పాల్గొన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ.. స్వేచ్ఛ తెలంగాణ జీవన శైలిలో భాగం. బానిసత్వాన్ని తెలంగాణ భరించదు. ప్రేమను పంచడం, పెత్తనాన్ని ప్రశ్నించడం మన తత్వం. ఆకలినైనా భరిస్తాం కానీ, స్వేచ్ఛను హరిస్తే సహించం. దాశరథి చెప్పినట్టు తెలంగాణ అమాయకపు నెరజాణే కానీ.. అన్యాయం జరిగితే తిరగబడే నైజం కూడా మనకు ఉంది. సంక్షేమం ముసుగులో ప్రజాస్వామ్యాన్ని చెరబట్టాలని చూస్తే తెలంగాణ భరించదు. 2023, డిసెంబర్ 7న ప్రారంభమైన ప్రజా పాలనలో స్వేచ్ఛ పునరుద్ధరణకు మొదటి ప్రాధాన్యత ఇచ్చాం. పాలకులు, పాలితుల మధ్య గోడలు బద్దలు కొట్టాం. మున్సిపల్ కౌన్సిలర్ నుంచి ముఖ్యమంత్రి వరకు ప్రజలకు అందుబాటులో ఉండే పాలన తెచ్చాం. మేం సేవకులం తప్ప పాలకులం కాదన్న నిజాన్ని నిరూపించాం. ప్రజా భవన్లో ప్రతి మంగళ, శుక్రవారాల్లో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాం. ప్రజల సమస్య నేరుగా విని, పరిష్కరిస్తున్నాం. ఇందిరాపార్కులో ధర్నాచౌక్కు అనుమతి ఇచ్చాం. మీడియాకు స్వేచ్ఛను ఇచ్చాం. ప్రతిపక్షానికి గౌరవం ఇచ్చాం. మా నిర్ణయాల్లో లోటుపాట్ల సమీక్షకు అవకాశం ఇస్తున్నాం. తప్పులు జరిగితే సరిదిద్దుకోవడానికి సిద్ధంగా ఉన్నాం. అందరి సలహాలను, సూచనలను స్వీకరించి, చర్చించి ముందుకు వెళుతున్నాం.

ప్రజలకు స్వేచ్ఛ, సామాజిక న్యాయం, సమాన అవకాశాలు ఇవ్వాలన్నది మా ప్రభుత్వ ప్రాధాన్యత. 2014, జూన్ 2న తెలంగాణ భౌగోళిక ఆకాంక్ష నెరవేరింది. అంతటితో మనం లక్ష్యాన్ని చేరినట్టు కాదు. ఉద్యమ లక్ష్యాలు, అమరుల ఆశయాలు సాధించిన నాడే తెలంగాణ సాధనకు సార్థకత వస్తుంది. దశాబ్ద కాలం అన్నది ఒక మైలురాయి. ప్రజల ఆశలు, ఆశయాలు నెరవేర్చడంలో మనం ఎక్కడ ఉన్నాం అన్నది సమీక్షించుకోవాల్సిన సందర్భం ఈ దశాబ్ది ఉత్సవం. చరిత్రను సమీక్షించుకున్నప్పుడే భవిష్యత్కు పునాదులు వేసుకోగలం. తప్పొప్పులను గుర్తించి, దిద్దుబాటు చేసుకోవడం విజ్ఞుల లక్షణం. ప్రజా ప్రభుత్వంలో జరుపుకుంటున్న మొదటి ఆవిర్భావ దినోత్సవం ఇది. అందుకే ఈ ఆవిర్భావ దినోత్సవానికి చరిత్రలో ప్రత్యేక స్థానం ఉంటుంది. దశాబ్ది ఉత్సవాల శుభ సందర్భంలో.. అమరుల ఆశయాలు, ప్రజల కలలు నెరవేర్చే దిశగా ప్రజా ప్రభుత్వం కొన్ని కీలక నిర్ణయాలు తీసుకుంది. సాంస్కృతిక పునరుజ్జీవనం, ఆర్థిక పునరుజ్జీవనం.. ఈ రెండు ఇప్పుడు తెలంగాణ భవిష్యత్ నిర్మాణానికి కీలకాంశాలు. ఆ దిశగా మన ప్రభుత్వం అడుగులు వేస్తోంది. ఏ జాతికైనా తన సంస్కృతే తన అస్తిత్వం. ఆ సంస్కృతిని కాపాడటం ప్రభుత్వాల బాధ్యత. బోనం నుంచి బతుకమ్మ వరకు.. సాయుధ పోరాటం నుండి స్వరాష్ట్ర ఉద్యమం వరకు మన సంస్కృతి, మన చరిత్ర గొప్పవి. సమ్మక్క సారలమ్మ నుండి జోగులాంబ వరకు.. భద్రాద్రి రాముడు నుంచి కొమురం భీం వరకు, అమరుల త్యాగాలు, హక్కుల ఉద్యమాల వంటి వాటితో తెలంగాణ గొప్ప చారిత్రక వారసత్వాన్ని కలిగి ఉంది. ఈ సంస్కృతికి, చరిత్రకు పునరుజ్జీవనం జరగాలి. ప్రజల ఆకాంక్షల మేరకు ఈ పర్వదినాన జయ జయహే తెలంగాణ.. గీతాన్ని రాష్ట్ర అధికారిక గీతంగా సగర్వంగా ప్రకటిస్తున్నాం. ఇది సాంస్కృతిక పునరుజ్జీవనానికి తొలి అడుగు. చిహ్నం ఒక జాతి చరిత్రకు అద్దంపడుతుంది. జాతి చరిత్ర మొత్తం నిక్షిప్తమై ఉండేది చిహ్నంలో మాత్రమే. తెలంగాణ అంటే ధిక్కారం, పోరాటం. రాష్ట్ర అధికారిక చిహ్నంలో అది ప్రతిబింబించాలి. ఆ దిశగా ప్రజా ప్రభుత్వం నూతన చిహ్నాన్ని రూపొందించే పనిలో ఉంది.

వివిధ వర్గాల నుండి వచ్చిన సూచనలు, సలహాలు పరిగణనలోకి తీసుకుని నూతన చిహ్నాన్ని రూపొందించే పనిలో ఉన్నాం. అదే విధంగా ప్రభుత్వ అధికారిక ఉత్తర్వులు, సంస్థల సంక్షిప్త పేర్లు, వాహన రిజిస్ట్రేషన్లో రాష్ట్రాన్ని సూచించే సంక్షిప్త అక్షరాలుగా టీజీ ఉండాలని ప్రజా ప్రభుత్వం నిర్ణయించింది. ఉద్యమ సమయంలో టీజీనే రాష్ట్ర సంక్షిప్త అక్షరాలుగా ప్రజలు నిర్ధారించుకున్నారు. యువత తమ గుండెలపై టీజీ అక్షరాలను పచ్చబొట్లుగా పొడిపించుకున్నారు. వారి ఆకాంక్షల మేరకు టీఎస్ స్థానంలో టీజీని పునరుద్ధరిస్తు ప్రజా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. జననీ జన్మభూమిశ్చ స్వర్గాదపి గరీయసీ.. అంటే, జన్మనిచ్చిన తల్లి, జన్మనిచ్చిన భూమి స్వర్గం కంటే గొప్పవి అని అర్థం. తెలంగాణ తల్లి నాలుగు కోట్ల ప్రజల ఆకాంక్షల ప్రతిరూపంగా ఉండాలి. ఆ తల్లిని చూస్తే.. మన కన్నతల్లి యాదిలోకి రావాలి. సగటు తెలంగాణ గ్రామీణ మహిళ రూపమే.. తెలంగాణ తల్లి ప్రతిరూపంగా ఉండాలి. తెలంగాణ తల్లి కష్టజీవి.. కరుణామూర్తి. ఈ రూపురేఖలతో తెలంగాణ తల్లి రూపానికి పునరుజ్జీవనం జరగాలి. త్వరలో ప్రజల ఆకాంక్షలను ప్రతిబింబించేలా తెలంగాణ తల్లి రూపం సిద్ధం అవుతుంది. ఇది సాంస్కృతిక పునరుజ్జీవనంలో భాగం. ఈ నిర్ణయాలు ఎవరికీ వ్యతిరేకం కాదు. ఒక జాతి ఆకాంక్షలకు ప్రతిరూపం మాత్రమే.

## రైతుల పంట రుణాల మాఫీకి
# రేవంత్ సర్కార్ కసరత్తు



### మహారాష్ట్ర మోడల్‌ను అమలు చేయాలని యోచన

హైదారబాద్ : ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు తెలంగాణ లో రైతుల పంట రుణాలు మాఫీ చేసేందుకు రేవంతడ్డి సర్కార్ తీవ్రంగా కసరత్తు చేస్తోంది. రూ.2లక్షల వరకు ఉన్న రుణాలను ఆగస్టు 15న ఒకేసారి మాఫీ చేస్తామని కాంగ్రెస్ప భుత్వం పదేపదే చెప్పింది. దీనికి అనుగుణంగా దేశంలో ఇతర రాష్ట్రాలు అనుసరించిన విధానాలను తెలంగాణ అధికారులు పరిశీలిస్తున్నారు..

**రైతు రుణాలు మాఫీకి మహారాష్ట్ర మోడల్**

మహారాష్ట్ర లో రూ.2 లక్షల వరకు ఉన్న రైతుల పంట రుణాలు సుమారు రూ.20 కోట్లను ఒకేసారి మాఫీ చేశారు. సహకారశాఖను నోడల్ ఏజెన్సీగా పెట్టి రైతుల పంట రుణాలను మహారాష్ట్ర సర్కార్ మాఫీ చేసింది. ఇప్పుడు తెలంగాణలోనూ ఇదే విధానాన్ని అమలు చేయాలని రేవంతడ్డి సర్కార్ యోచిస్తోంది. అందులో భాగంగానే తెలంగాణ వ్యవసాయ, ఆర్థికశాఖ అధికారులు రెండురోజులపాటు మహారాష్ట్ర లో పర్యటించి రుణమాఫీ చేసిన విధానంపై అధ్యయనం చేశారు. రాజస్థాన్ లోనూ ఇదే విధానం అవలంభించారు. మహారాష్ట్రలో కోటిన్నర మంది రైతులు ఉండగా....వారిలో చాలామంది పంట రుణాలు తీసుకున్నారు. అయితే 2015 నుంచి 2019 మధ్య తీవ్ర కరవు పరిస్థితుల నేపథ్యంలో అప్పటి ఉద్ధవ్ ఠాక్రే ప్రభుత్వం పంట రుణాల మాఫీకి హామీ ఇచ్చి అమలు చేసింది.రైతులకు పెద్దగా షరతులేమీ పెట్టకుండానే ఎంత భూమి ఉన్నవారికైనా అమలు చేసింది.

రైతులు తీసుకున్న పంట రుణాలు అసలు, వడ్డీ మొత్తం కలిపి రూ. 2 లక్షల వరకు మాఫీ చేసింది. దాదాపు రూ.20 వేల కోట్ల రుణాలను మహారాష్ట్ర ప్రభుత్వం ఒకేసారి మాఫీ చేసింది. తెలంగాణలో రూ. 2 లక్షల వరకు ఉన్న పంట రుణాలను మాఫీ చేయనున్నారు. అయితే తెలంగాణ()లో అసలు రూ.30వేల కోట్లు ఉండగా...వడ్డీతో కలిపితే రూ.35వేల కోట్ల వరకు ఉండొచ్చునని అంచనా. అయితే కటాఫ్ తేదీని బట్టి ఈ సంఖ్య మారొచ్చని అధికారులు తెలిపారు. అయితే కేవలం భూమికి సంబంధించిన పట్టాదారు పాసుపుస్తకాలు పెట్టి తీసుకున్న అప్పులకే రుణమాఫీ వర్తింపచేయాలా లేక..బంగారం కుదవపెట్టి తీసుకున్న అప్పులకు సైతం అమలు చేయాలన్న దానిపై తర్జనభర్జనలు కొనసాగుతున్నాయి. ఇప్పటికే కేసీఆర్ సర్కార్.... కోటీశ్వరులకు సైతం రైతుబంధు కింద లక్షలాది రూపాయలు ఇచ్చింది. దీనిపై చిన్న, సన్నకారు రైతుల నుంచి పెద్దఎత్తున విమర్శలు వచ్చాయి. కాబట్టి ఇప్పుడు కూడా పెద్ద రైతుల రుణాలే మాఫీ అయితే మరోసారి అలాంటి విమర్శలే వచ్చే అవకాశం ఉందన్న సమాచారం మేరకు అధికారులు ఆచితూచి వ్యవహరిస్తున్నారు. రుణమాఫీ పై లోతుగా అధ్యయనం చేస్తున్నారు. సోనియాగాంధీ ని తెలంగాణ ఇచ్చిన దేవతగా పదేపదే ప్రస్తావిస్తున్న ముఖ్యమంత్రి రేవంతడ్డి....ఆమె పుట్టినరోజైన డిసెంబర్ 9ని కటాఫ్ తేదీగా ప్రకటించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. లేదా ముఖ్యమంత్రిగా రేవంతడ్డి ప్రమాణస్వీకారం చేసిన డిసెంబర్ 7 ని రుణాల మాఫీకి కటాఫ్ తేదీగా పెట్టే అవకాశమూ లేకపోలేదు.అయితే బ్యాంకులకు రుణాలు సొమ్ము జమ చేయడం కాకుండా....రైతుల ఖాతాల్లోనే రెండు లక్షల రూపాయలు జమ చేయనున్నట్లు తెలుస్తోంది.



## పోస్టల్ బ్యాలెట్‌పై
# సుప్రీంలో టీడీపీ కేవియట్

### హైకోర్టు తీర్పుపై సుప్రీంకి వెళ్తామన్న వైసిపి

అమరావతి... పోస్టల్ బ్యాలెట్ల విషయంలో వైసీపీకి హైకోర్టు గట్టి షాక్ ఇచ్చిన సంగతి తెలిసిందే. పోస్టల్ బ్యాలెట్ డిక్లరేషన్కు సంబంధించి ఫారమ్-13ఏపై అటెస్టింగ్ అధికారి సంతకం ఉండి, హోదా వివరాలు లేకపోయినా బ్యాలెట్ చెల్లుబాటవుతుందని కేంద్ర ఎన్నికల సంఘం ఇచ్చిన ఉత్తర్వుల్లో జోక్యం చేసుకునేందుకు న్యాయస్థానం నిరాకరించింది. పోస్టల్ బ్యాలెట్ల విషయంలో వైసీపీకి హైకోర్టు గట్టి షాక్ ఇచ్చిన సంగతి తెలిసిందే. పోస్టల్ బ్యాలెట్ డిక్లరేషన్కు సంబంధించి ఫారమ్-13ఏపై అటెస్టింగ్ అధికారి సంతకం ఉండి, హోదా వివరాలు లేకపోయినా బ్యాలెట్ చెల్లుబాటవుతుందని కేంద్ర ఎన్నికల సంఘం ఇచ్చిన ఉత్తర్వుల్లో జోక్యం చేసుకునేందుకు న్యాయస్థానం నిరాకరించింది. దీంతో దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టును ఆశ్రయించడానికి వైసీపీ రంగం సిద్ధం చేసుకుంది. హైకోర్టు తీర్పును సుప్రీంలో వైసీపీ సవాల్ చేయనున్నట్లు ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి మీడియాకు వెల్లడించారు. సరిగ్గా ఈ పరిస్థితుల్లోనే టీడీపీ సీనియర్ నేత, ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ బాబు సుప్రీంకోర్టులో కేవియట్ దాఖలు చేశారు. వెలగపూడి తరఫున సీనియర్ న్యాయవాది గుంటూరు ప్రభాకర్ కేవియట్ దాఖలు చేశారు. వైసీపీ సుప్రీంను ఆశ్రయిస్తే తమ వాదన కూడా విన్న తరువాతే నిర్ణయం తీసుకోవాలని కేవియట్లో వెలగపూడి పేర్కొన్నారు.

**ఏపీ హైకోర్టు ఏం చెప్పింది..?**

ఈసీ నిర్ణయంపై అభ్యంతరం ఉంటే కౌంటింగ్ ప్రక్రియ ముగిసి, ఫలితాలు ప్రకటించిన తర్వాత ఎన్నికల పిటిషన్ దాఖలు చేసుకునేందుకు వైసీపీకి అవకాశం కల్పించింది. ఎన్నికల ప్రక్రియలో జోక్యం చేసుకోవడానికి వీల్లేదన్న కేంద్ర ఎన్నికల సంఘం వాదనతో ఏకీభవించింది. ఈసీ ఇచ్చిన ఉత్తర్వులను సవాల్ చేస్తూ వైసీపీ కార్యదర్శి లేళ్ల అప్పిరెడ్డి వేసిన వ్యాజ్యాన్ని పరిష్కరించింది. ఈ మేరకు హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ మండవ కిరణ్మయి, జస్టిస్ న్యాపతి విజయ్తో కూడిన ధర్మాసనం శనివారం నాడు తీర్పు చెప్పింది. పోస్టల్ బ్యాలెట్ డిక్లరేషన్కు సంబంధించి ఈసీ ఇచ్చిన ఉత్తర్వులను సవాల్ చేస్తూ అప్పిరెడ్డి హైకోర్టులో పిటిషన్ వేశారు.

మరోవైపు ఇదే పిటిషన్లో తనను ప్రతివాదిగా చేర్చుకుని వాదనలు వినాలని కోరుతూ విశాఖ తూర్పు ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు అనుబంధ పిటిషన్ దాఖలు చేశారు. కాగా.. ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా అన్ని రకాల అడ్డదార్లు తొక్కి విఫలమైన వైసీపీ, చివరికి కోర్టులో కూడా భంగపాటుకు గురైంది. ఎన్నికల అధికారులు, విపక్షాలపై అనేక విమర్శలు చేసిన వైసీపీ చివరికి పోస్టల్ బ్యాలెట్పై భారీ ఆరోపణలు గుప్పించింది. పోస్టల్ బ్యాలెట్ను తప్పుదోవ పట్టించి టీడీపీని దెబ్బకొట్టాలని ప్రయత్నించింది.

## హైదరాబాద్‌ను ఉమ్మడి రాజధానిగా
# మరో పదేళ్లు కొనసాగించాలి



● మాజీ పీసీసీ చీఫ్ డా. సాకే శైలజానాథ్ డిమాండ్ ● విభజన హామీలు ఈ పదేళ్లలో పూర్తికాలేదు
● హామీలు పరిష్కరింపబడకుండానే శాశ్వత ముగింపు అంటే ఎలా?
● రాజధాని లేని రాష్ట్రంగా మారిన ఆంధ్రప్రదేశ్ ● కేంద్ర ప్రభుత్వానికి కనపడటం లేదా?

అమరావతి : ఆంధ్రప్రదేశ్తో తెలంగాణకు ఉన్న ఉమ్మడి రాజధాని బంధం నేటితో ముగియనున్న సందర్భంలో మాజీ పీసీసీ చీఫ్ డా సాకే శైలజానాథ్ విచారం వ్యక్తం చేశారు. హైదరాబాద్‌ను ఉమ్మడి రాజధానిగా మరో 10 సంవత్సరాలు పొడిగించాలని డిమాండ్ చేశారు. జూన్ 2న తెలంగాణ స్వరాష్ట్రంగా ఆవిర్భవించిన విషయం తెలిసిందే. రాష్ట్రం విభజన సమయంలో ఇచ్చిన హామీలు పరిష్కరింపబడకుండానే శాశ్వత ముగింపు పడిందని ఆయన అన్నారు. రాష్ట్ర విభజన చట్టంలో హైదరాబాద్ను తెలంగాణకు శాశ్వత రాజధానిగా, ఏపీ రాష్ట్రానికి పదేండ్ల పాటు తాత్కాలిక, ఉమ్మడి రాజధానిగా కేంద్రం ప్రకటించిందని ఆయన తెలియజేశారు. విభజన చట్టం సెక్షన్-8 ప్రకారం హైదరాబాద్ ఉమ్మడి రాజధాని ప్రాంతంలో పౌరుల రక్షణ బాధ్యతను గవర్నర్కు అప్పగించారన్నారు. ఉమ్మడి రాజధానిలో నివసించే ప్రజల ప్రాణ, ఆస్తి, రక్షణ భద్రతలను కాపాడే బాధ్యతలను గవర్నర్ చేతిలో ఉంటాయన్నారు. అందుకే ఆంధ్రప్రదేశ్ ప్రాంతం నుండి చాలా మంది ప్రజలు హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో తాత్కాలిక నివాసం ఏర్పరుచుకున్నాట్లు వివరించారు. మరి రేపటినుండి ఈ ప్రజల, ఆస్తులు రక్షణ బాధ్యతను రాష్ట్ర ప్రభుత్వం ఏమేరకు బాధ్యత తీసుకుంటుందని శైలజానాథ్ ప్రశ్నించారు. సెక్షన్-95 ప్రకారం విద్యార్థులకు పదేండ్ల పాటు ఉన్నత విద్యలో అవకాశాలు కల్పించాలన్నారు. ఆర్టికల్ -317 డీ ప్రకారం అడ్మిషన్ల కోటా పదేండ్ల వరకు కొనసాగించాలని, ఎమ్సెట్ సహా 7 రకాల ప్రవేశ పరీక్షల కూడా ఉమ్మడిగా నిర్వహించేవారని ఆయన గుర్తుచేశారు. ఇప్పటి వరకు ఆ పరీక్షల నోటిఫికేషన్లు జూన్ 2కు ముందే విడుదల అయిందని తెలిపారు. దీంతో ఉమ్మడి విద్యార్థి, విద్యార్థినిలకు అవకాశం కలిగిందని శైలజానాథ్ తెలిపారు. ఈ ఒక్క విద్యా సంవత్సరం మాత్రమే ఏపీ విద్యార్థులకు తెలంగాణలో సీట్లు కేటాయిస్తారని, వచ్చే ఏడాది నుండి విద్యార్థుల భవిష్యత్తు అయోమయంలో పడిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు.

10 ఏళ్లలో అనేక సమస్యలు అపరిష్కృతంగానే ఉన్నాయన్నారు. ముఖ్యంగా కృష్ణా, గోదావరి జలాల పంపిణీ గుదిబండగా మారిందని, అపెక్స్ కమిటీలు, నదీ యాజమాన్య బోర్డుల మధ్యే నలుగుతున్నదని చెప్పారు. దీనిపై కేంద్రం ఎటూ తేల్చకపోవటంపై శైలజానాథ్ ఆగ్రహం వ్యక్త పరిచారు. రాష్ట్ర విభజన చట్టం తొమ్మిదో షెడ్యూల్లోని ప్రభుత్వ సంస్థలు, పదో షెడ్యూల్లోని సంస్థల విభజన తేలలేదన్నారు. 68 సంస్థల విభజనకు ఎలాంటి అభ్యంతరం లేదని తెలంగాణ తెలిపినప్పటికీ ఏపీ ప్రభుత్వం ముందుకురాకపోవటంతో వీటి విభజన పూర్తికాలేదని తెలిపారు. ఆస్తుల పంపిణీ వివాదాలు, ప్రభుత్వ కార్యాలయాల స్వాధీనం ఇంకా జరగలేకపోవటం సిగ్గుచేటని చింతించారు. స్థానికత ఆధారంగా ఉద్యోగులను కేటాయించాలని ఉద్యోగసంఘాలు కోరినా ఇప్పటి వరకు ఇరు ప్రభుత్వాలు దానిపై దృష్టి పెట్టకపోవటం దురదృష్టకరమని స్పందించారు. విభజన చట్టంలో పేర్కొన్న హామీలను గాలికొదిలేశారని దుయ్యబట్టారు. ఇన్ని సమస్యలు పరిష్కారం కాకుండానే హైదరాబాద్ ఉమ్మడి రాజధానిగా కోల్పోవడంతో ఆంధ్రప్రదేశ్కు భవిష్యత్తులో అనే కష్టాలు అలుముకుంటాయన్నారు. ముఖ్యంగా విద్యార్థులు, యువత పెద్ద ఎత్తున ఇబ్బందులు ఎదుర్కొంటారని ఆయన తెలిపారు. ఏపీ రాజధానిని నిర్మించుకునే వరకూ హైదరాబాద్‌ను ఉమ్మడి రాజధానిగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. అందుకోసం 2014 పునర్విభజన చట్టాన్ని సవరించాలన్నారు.

**CHRYSCAPITAL ద్వారా బహిరంగ ప్రకటన**

**'ChrysCapital' పేరును ఉపయోగించే వెబ్‌సైట్‌లు/మొబైల్ అప్లికేషన్‌లు మరియు/లేదా దాని ఉద్యోగుల వలె నటించే మోసపూరిత ప్లాట్‌ఫారమ్‌లు/గ్రూప్‌ల పట్ల జాగ్రత్త**

కొంతమంది తెలియని వ్యక్తులు నకిలీ ప్లాట్‌ఫారమ్‌లను (సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లతో సహా), సోషల్ మీడియాలో మరియు మెసేజింగ్ యాప్‌లు మరియు వెబ్‌సైట్‌లలో గ్రూప్‌లను సృష్టించారని మరియు అటువంటి ప్లాట్‌ఫారమ్‌లు/గ్రూప్‌లు/వెబ్‌సైట్‌లలో ChrysCapital మరియు/లేదా పట్టుకుని మోసపూరిత సందేశాలను పోస్ట్ చేస్తున్నారని ChrysCapital దృష్టికి వచ్చింది. తమను తాము ఉద్యోగులు/అనుబంధ సంస్థలుగా లేదా ChrysCapital వద్ద 'చీఫ్ ట్రేడర్'గా ఉన్నారు. కొంతమంది గుర్తుతెలియని వ్యక్తులు 'ChrysCapital' పేరుతో మొబైల్ అప్లికేషన్‌లను డౌన్‌లోడ్ చేసుకోమని ప్రజలను ఒప్పిస్తున్నట్లు కూడా గమనించబడింది.

ChrysCapital అటువంటి తెలియని వ్యక్తులతో ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా ఎటువంటి సంబంధాన్ని కలిగి లేదని మరియు అటువంటి ప్లాట్‌ఫారమ్(లు) (సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్(లు)/సమూహం(ల) ఏర్పాటుకు అధికారం ఇవ్వలేదని ప్రజలకు తెలియ జేయడానికి ఇది సోషల్ మీడియా మరియు మెసేజింగ్ యాప్‌లు/వెబ్ సైట్(లు)/మొబైల్ అప్లికేషన్(లు) లేదా అలాంటి మోసపూరిత సందేశాలను పోస్ట్ చేయడం. ChrysCapital బాధ్యత వహించదు మరియు అటువంటి తెలియని వ్యక్తులు ఏదైనా ప్లాట్‌ఫారమ్(ల)లో (సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్(లు) /సమూహం(లు) మరియు మెసేజింగ్ యాప్‌లు/వెబ్‌సైట్(ల)లో పోస్ట్ చేసిన ఏ సందేశానికి బాధ్యత వహించదు.)/మొబైల్ అప్లికేషన్(లు). ChrysCapital సంఘటనలను సంబంధిత అధికారులకు సముచితంగా నివేదించింది మరియు ఈ విషయంలో తగిన చట్టపరమైన చర్యలు తీసుకుంటోంది. వాస్తవానికి, ChrysCapital గౌరవనీయమైన ఢిల్లీ హైకోర్టులో దావా వేసింది మరియు ఢిల్లీలోని గౌరవనీయమైన హైకోర్టు ఈ దావాలో ChrysCapitalకి తగిన మధ్యంతర రిలీఫ్ మంజూరు చేసింది. సోషల్ మీడియా మరియు మెసేజింగ్ యాప్‌లలో ఏదైనా ప్లాట్‌ఫారమ్(లు) (సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్(లు)/సమూహం(ల)లో ఎవరికైనా వారి నిధులను పాల్గొనే మరియు/లేదా వారి నిధులను అప్పగించే ముందు అప్రమత్తంగా మరియు తగిన శ్రద్ధతో /వెబ్‌సైట్(లు)/మొబైల్ అప్లికేషన్(లు) వ్యవహరించాలని మేము ప్రజలను కోరుతున్నాము.

'సూర్య' సాహిత్య సాంస్కృతిక వేదిక

# అక్షరం

4

సోమవారం 3 జూన్ 2024

editpage@suryaa.com


## ఊసరవెల్లి రాజకీయాలు



ఎన్నికలవగానే విశ్రాంతి కోసం
నాయకులు విదేశీ ప్రయాణం
వీళ్ళ కోసం దెబ్బలాడిన మనం
ఊరుదాటం
పైగా మా నాయకుడు గొప్పంటే
మా నాయకుడు గొప్పని ఊళ్లలో
రచ్చ బండల మీద బీరాలు
పలుకుతుంటాం
కానీ వారు మాత్రం హాయిగా
విదేశాలలో
సేద తీరుతారు
వారికి లేని టెన్షన్ మనకెందుకు ?
ఎవరు గెలుస్తారో
ఎవరు ఓడుతారోఆ దేవుడికే ఎరుక
గెలిచినోళ్లు అసెంబ్లీలో అడుగెడుతారు
ఓడినోళ్లు ఫాంహౌస్ లో బజ్జుంటారు
కానీ మనం రెక్కలు కష్టం మీద
ఎండల్లో
చమటోర్చి పని చెయ్యాలని
గుర్తించుకోండి
ఎన్నికల లెక్కింపు పూర్తవగానే
ఎటువైపు దూకాలో తెలియక
గోడమీద పిల్లిలా కాచుకు కూర్చున్న
నేతలెందరో%
%క్షణానికొక రంగులు మార్చే
ఊసరవెల్లిలా%
%పూటకొక పార్టీ మార్చే
ఆయారాం%%
గయారాం%%లాంటి నేతలెందరో%
%మనల్ని చదరంగంలో పావుల్ని చేసి
ఆడుకొనే నేతలెందరో%
%మానం లేని ఈ నాయకుల పైన
అభిమానాన్ని మనం ఎందుకు
పెంచుకోవాలి???
వీళ్ళ కోసమా మనం ఇన్ని రోజులు
దెబ్బలాడింది
మీసాలు మేలేసింది
తొడలు కొట్టింది
ప్రజలారా%% ఇప్పటికైనా
మేలుకోండి%
%రాజకీయాల్లో శాశ్విత శత్రువులు
శాశ్వత మిత్రులుండరని తెలుసుకోండి
రాజకీయ అడ్డుగోడల్ని పెకిలించండి
కలసి మెలసి జీవించండి

**కోనేటి నరేష్, 8499847863**

## రోజూ క్రొత్త కథలు పుడుతూనే ఉంటాయి



ఎన్నో అందమైన ప్రేమ కథలు
రోజు పుడుతూనే ఉంటాయి క్రొత్త
కథలు
కొన్ని సఫలం మరికొన్ని విఫలం
సఫలమైతే సంతోషం
విఫలమైతే విచారం
కొన్ని కథలకు ఉండదు మజిలి
హృదయం అతి సున్నితం
అద్దం అతి సున్నితం
హృదయమైనజి
అద్దమైన
చివరకు విరిగి ముక్కలు అవుతుంది
హృదయానికి ఉంటాయి కొన్ని ఆశలు
మరికొన్ని మమతలు
ఆశలు అన్ని నెరవేరవు
తలరాతలు అన్ని ఒకేలా ఉండవు
ఆశలు తలరాతలు శత్రువులు
అవి ఎన్నటికీ కలవని రైలు పట్టాలు
సముద్రం ఆటుపోట్లులకు గురౌతోంది
అలలు కనుసైగ చేస్తున్నాయి
ఒడ్డున కూర్చోమంటున్నాయి
మనసులో తుఫాను చెలరేగుతోంది
ఆశలతో పోరాటం కొనసాగుతోంది
నా మనసుకు తెలియలేదు నిజం
చివరి వరకు ఎవరు తోడురారన్న
చేదునిజం
కొందరు దోచుకున్నారు
కొందరు దోచుకోబడ్డారు

**అరుణ డేనియల్**
**9000606889**

## కలం గళం !



కలానికి ఉన్నాయి భావోద్వేగాలు
పెన్నుకున్నాయి ప్రేమ విద్వేషాలు
కలం దుఃఖంలో కన్నీరు కార్చుద్ది
పెన్ను ఆనందభాష్పాల్ని రాల్చుద్ది
పెన్ను గన్నైతది, పాళీ గళమైతది !
పాళీ పారించే సిరా రక్తమైతది
కల్లోల కలం కార్చే ఇంకు సునామైతది
కలం కుషీలో అమృతాక్షరాల్ని వడ్డిస్తది
పెన్ను పేల్చే అక్షరాలు బాంబౌతది
కలం కల్లోలపడితే కన్నీరు కార్చుద్ది !
దుర్మార్గుడి చేతులో పెన్ను నలిగి పోద్ది
సాహిత్యకారుడి కలం సంబరపడుద్ది
అబద్ధపు రాతగాళ్ల కలం కన్నీరు
పెట్టుద్ది
వక్రబుద్ధులోల్ల పెన్ను వలవల ఏడుస్తది
అనైతికరాయుళ్ల రాతలకు ఆవేశ
పడుద్ది !
ప్రేయసి చేతి కలం ఆప్యాయంగ
కదులుద్ది
కపట ప్రేమికుల కలం విష రాతలు
కక్కుద్ది
రాజకీయ నాయకుల కలం సిగ్గుతో
చస్తది
గురువు చేతి పెన్ను తలరాత మార్చుద్ది
శిష్యుడి చేతి కలం కలల్ని సాకారం
చేస్తది !
కవి చేతి కలం కవన పంట పండిస్తది
రచయిత పెన్ను ఆలోచనల్ని రేకెత్తిస్తది
పిల్లాడి చేతి పెన్ను అక్షర సాగు చేస్తది
బ్రుషుల చేతి పాళీ వేదాల్ని బోధిస్తది
సన్యాసి కలం వైరాగ్య రాగాలు పారిస్తది
!
పెన్ను పెనుమార్పులకు పునాదైతది
కలం స్నేహం ఖ్యాతి కొండలు ఎక్కిస్తది
పాళీ పారి పరువు తీస్తది, నిలుపుద్ది
పెన్నులు నమ్మితే అమ్మ ఒడి ఐతది
కలాన్ని అమ్మితే కన్నీటి వర్ష ధారైతది !

**మధుపాళీ**
**9949700037**

## సజీవ దృశ్యం



ఈరోజు కనిపిస్తున్న ఒక దృశ్యం
రేపు కనిపించక పోవచ్చు
ఆ దృశ్యం, అదృశ్యమవుతుందో
అంతరించి పోతుందో తెలియదు
అందుకే హృదయంలో ఆ దృశ్యాన్ని
నాటుకోవాలి
జీవితం కూడా అంతే కదా !
ఈరోజు బ్రతికి వున్న బంధు-మిత్రులు
రేపు ఉండక పోవచ్చు లేదా
ఆ బంధు-మిత్రులకు మనమైనా
కనిపించకపోవచ్చు
వర్తమానమే కదా జీవితం అంటే
గుండెను ఎన్నిసార్లు సర్జరీ చేసిన
మళ్లీ -మళ్ళీ అతికించవచ్చు ఆధునిక
పరిజ్ఞానంతో కాని నోటి ద్వారా, చేతల
ద్వారా నొప్పించినప్పుడు
ఆ గుండె పగిలిపోతుంది
కన్నీటి ధారలలో ఎన్నో కథలు
చారిత్రకమై నిలిచిపోతాయి
ఒంటరితనం ఓ చీకటి అధ్యాయమే
ఆధునికంగా తయారైన ఏ వెలుతురు
హృదయంలో నాటుకుపోయిన చీకటిని
పారద్రోలదుజి
క మనిషి తోటి మనిషి హృదయానికి
చేసే చీకటి గాయాన్ని
ఏ నక్షత్రము మాన్పదు
ఆశయాలు నిర్మించుకున్న హృదయం
ఓ ప్రకృతితో సమానం
ఆ ప్రకృతిని కాపాడాలంటే
మానవ ప్రేమను పంచాలి
అప్పుడే ఆ హృదయం సజీవ
దృశ్యమై నిలుస్తుంది


**- మహ్మద్ నసీరుద్దీన్**
**9440237804**

# "వరుణాద్వీపవతీ తటాంచలమునన్, వప్రస్థలీ చుంబితాం..."



**వనం జ్వాలా నరసింహారావు**
**8008137012**

ఆర్యావర్త దేశంలో, వరణానది ఒడ్డున, (వరుణాద్వీపవతీ తటాంచలమునన్, వప్రస్థలీ చుంబితాం....) అరుణాస్పదం అనే అద్భుతమైన పురం వున్నది. అక్కడ పుట్టిన చిగురు కొమ్మ కూడా చేవ (గట్టిదనం) కలదిగా వుంటుంది. అక్కడి బ్రాహ్మణులు సమస్త విద్యలు నేర్చినవారు. అక్కడి క్షత్రియులు సామర్థ్యం కలవారు. వైశ్యులు కుబేరుడికి కూడా పెట్టుబడి పెట్టగల ధనవంతులు. శూద్రులు పంటలు పండించి, భాగ్యం గడించి, సత్పాత్రదానం చేయడంలో సుప్రసిద్ధులు. వెలయాండ్రు రంభాదులైన అప్సరసలను కూడా అందంలో ఎదుర్కొనే సమర్థులు. ఆ పురంలో మన్మథుడిలాంటి సౌందర్యం కలవాడు, బ్రాహ్మణ కులానికే అలంకారప్రాయం లాంటివాడు, వేదాధ్యయనంలో ఆసక్తి వున్నవాడు, ప్రవరాఖ్యుడు అనే పేరున్నవాడు నివసిస్తున్నాడు. ఆయన తల్లితండ్రులు పార్వతీపరమేశ్వరుల లాగా ఈడూ-జోడుగా, మిక్కిలి వృద్ధాప్యంలో వున్నారు. ప్రవరాఖ్యుడు చిన్నతనం నుండే యజ్ఞయాగాదులు చేస్తూ, మిక్కిలి ధనవంతుడిగా వుంటూ, తల్లితండ్రుల సేవ చేస్తూ, తన ప్రియభార్య సోమిదమ్మను సుఖపెట్టుతూ సౌఖ్యంగా కాపురం చేస్తుండేవాడు. ప్రవరుడి యోగ్యతను చూసి రాజులు నానారకాలైన దానాలను ఇవ్వడానికి ఆసక్తి కనపర్చినప్పటికీ ఆయన సాలగ్రామ దానం కూడా తీసుకొనేవాడు కాదు. ఆయనకున్న మాన్యపు భూములే మంచిగా పండడం వల్ల అతడి ఇంట్లో పాడి పంటలకు కొరత లేకుండా వుండేది. ప్రవరుడి భార్య సోమిదమ్మ అతిథులకు పెట్టి పోయడంలో అన్నపూర్ణాదేవికి సమానురాలు. అర్ధరాత్రి అతిథులు వచ్చినప్పటికీ వారికి ఇష్టమైన పదార్థాలను వండి పెట్టేది. ప్రవరాఖ్యుడికి వున్న కోరికలలో ఒకటి




పుణ్యక్షేత్రాలను సందర్శించడం. ఎలాగైనా అసాధ్యమైన క్షేత్ర సందర్శనం చేసుకొని కృతార్థుడిని కావాలని అనుకునేవాడు. ఇలా వుండగా ఒకనాడు మధ్యాహ్న సమయంలో కమండలం చేతబట్టుకొని, జింకతోలు కప్పుకొని, విభూతి పెట్టుకొని ఒక సిద్ధ పురుషుడు ప్రవరుడి ఇంటికి వచ్చాడు. ఆ సిద్ధుడికి నమస్కారం చేసి అర్ఘ్యం, పాద్యం మొదలైనవాటితో పూజ చేసాడు ప్రవరుడు. అతడికి ఇష్టమైన మృష్టాన్నము పెట్టి సంతోషపరిచాడు. ఆ తరువాత "మీరు ఎందుండి ఎందు పోవుచు ఇందుల కేతెంచినారు" అని ప్రశ్నించాడు ప్రవరుడు ఆ సిద్ధుడిని. ఆయన తన ఇంటికి రావడం వల్ల తన జీవితం సార్థకం అయిందని, ఆయన పాద ధూళి సోకినందున సంసార బంధం వీడిపోయిందని అన్నాడు. జవాబుగా సిద్ధుడు, ప్రవరుడి లాంటి గృహస్థులు సుఖంగా వున్నప్పుడే తనలాంటి వారు తీర్థయాత్రలు చేయగలరని అన్నాడు. తనలాంటి వారికే కాకుండా దిక్కుమాలినవారికి అందరికీ రక్షకుడు గృహస్థుడే అనీ, గృహస్థాశ్రమాన్ని మించిన ఆశ్రమం లేదని కూడా చెప్పాడు.
సిద్ధుడు తిరిగిన పుణ్యక్షేత్రాల వివరాలను అడిగాడు ప్రవరుడు. ఆయన వున్న దేశాలను, ఆడిన తీర్థాలను, చూసిన కొండలను, చొచ్చిన దీవులను, విహరించిన


## మనుచరిత్ర కథ-1

పుణ్యారణ్యములను, సముద్రాలను, వాటిలోని వింతలను విశదంగా చెప్పమని కోరాడు ప్రవరుడు సిద్ధుడిని. తాను నాలుగు దిక్కులనూ చుట్టి వచ్చానని, ప్రపంచంలోని వింతలన్నీ దర్శించానని జవాబిచ్చాడు సిద్ధుడు. "కేదారేశు భజించితిన్, శిరమునన్ గీలించితిన్..." అని వివరించాడు. ఆయన మాటలకు ఆశ్చర్యపోయిన ప్రవరుడు అన్ని ప్రదేశాలు రెక్కలు కట్టుకొని పోయినా తిరగడం కష్టం కదా! ఎన్నో సంవత్సరాలు పట్టాయి కదా! ఆయన ఎలా పోగలిగాడని అడిగాడు. సిద్ధుడి మహాత్మ్యాన్ని పొగిడాడు. తాము సిద్ధులం కాబట్టి ముసలితనం తమకు రాదని, దైవానుగ్రహం వల్ల తనకు 'పాదలేపం' అనే ఒక దివ్యఔషధం లభ్యమయిందని, దాని సామర్థ్యం వల్ల వాయువేగంతో, మనోవేగాన్ని మించిన వేగంతో తాను తిరుగుతున్నానని చెప్పాడు. ఆకాశాన సూర్యాశ్వాలు ఎంత వేగంగా, సునాయాసంగా తిరుగుతాయో, తామూ అంతే వేగంగా భూమ్మీద చకచకా నడకతో తిరగగలమని అన్నాడు. సిద్ధుడి మహాత్మ్యాన్ని గురించి వివరంగా విన్న ప్రవరుడు ఆయన శిష్యుడినైన తనను కరుణించి, తీర్థయాత్రలు చేయించమని ప్రార్థించాడు. అలా చేసి తనను కృతార్థుడిని చేయమని కోరాడు. వెంటనే సిద్ధుడు తన దగ్గరున్న బుట్టలో నుండి ఒక పచ్చటి ద్రవాన్ని (పసరు) తీసుకొని ప్రవరుడి పాదాలకు పూసాడు. ప్రవరుడు పరమ రహస్యమైన ఆ పసరు పేరు అడగలేదు, సిద్ధుడు చెప్పలేదు. ఆ పాదలేపనం పూసుకున్న ప్రవరుడు హిమాలయా పర్వతం మీదికి పోవాలని కోరుకున్నాడు. అనుకున్నదే తడవుగా ఆ మంచుకొండకు చేరుకున్నాడు. మంచుకొండకు పోయిన తరువాత ఏం జరిగిందో ముందు ముందు తెలుసుకుందాం.
(వావిళ్ల రామస్వామి శాస్త్రులు అండ్ సన్స్ ప్రచురించిన మనుచరిత్రము-ప్రథమాశ్వాసం ఆధారంగా)

# మనుషుల స్వభావాలకు అద్దం పట్టే నవల - మేకల బండ

**లేదాళ్ళ జయ,**
**8790182908**

సమకాలీన వాస్తవ సమాజాన్ని ప్రతిబింబించే 'మేకల బండ" నవలను ఆర్.సి. కృష్ణస్వామి రాజు గారు వ్రాసారు. వీరు చిత్తూరు జిల్లాకు చెందిన గొప్ప కథా రచయిత. ఇప్పటివరకు పదిహేను కథా సంపుటాలు వెలువరించారు. వీరి చిన్నా, పెద్దా కథలు ఐదు వందలకి పైగా వివిధ పత్రికలలో ప్రచురితమయ్యాయి. చిత్తూరు జిల్లా మాండలికంలో, అందరికీ అర్థమయ్యే విధంగా రాయడం వీరి ప్రత్యేకత. ఇప్పటివరకు వందకు పైగా పర్సనాలిటీ డెవలప్మెంట్ తరగతులు నిర్వహించారు. వీరి మొట్టమొదటి నవల "మేకల బండ". "నవలా రచయిత ధ్యేయం కథ చెప్పటం గానీ, మనల్ని ఆనంద పరవశుల్ని చేయడం కానీ కాదు. అజ్ఞాతంగా మనలో దాగున్న సంఘటనలకు ప్రాధాన్యతనిస్తూ మనం అర్థం చేసుకొని ఆలోచించేటట్లు చేయగలిగేది నవల" అని మొపాసా నిర్వచనం ఈ నవలకు సరిగ్గా సరిపోతుంది. ఈ నవలలోని ముఖ్య పాత్రలు సుందరం, వడివేలు, పెంచల్ రాజు, తిరుపాలు. వీరి జీవాలు నల్లగొర్రె, కుంటిమేక, మేకపోతు, పొట్టేలు కథను నడిపిస్తాయి. ఈ నాలుగు జీవాలు స్వేచ్ఛా జీవితం కోసం యజమానుల కళ్లు తప్పి పారిపోతాయి. మేకల బండ చేరిన ఆ నాలుగు జీవాలు అనుకోకుండా ఎదురైన యోగి దగ్గర 'మానవుల్లా మాట్లాడటం, ఆలోచించడం' లాంటి వరాన్ని ఇవ్వమని ప్రాధేయపడతాయి. జీవాలను పోగొట్టుకున్న యజమానుల ఇళ్లలో




వారు ఎదుర్కొన్న పరిస్థితులు, జీవాలను వెతికే క్రమంలో ఎదుర్కొన్న ఆటుపోట్ల ద్వారా, జీవన సమరాన్ని రచయిత దృశ్యమానం చేశారు. ఏకాదశి నుండి పున్నమినాటి వరకు జరిగే ఈ ఐదు రోజుల ప్రయాణంలో, సమాజంలో కుళ్ళు కుతంత్రాలు, అసూయ నిండిన మేకపోతు లాంటి మనుషులను, బలహీనుడిని బలవంతుడు దోచుకోవడంలో తప్పు లేదనుకునే నల్ల గొర్రె లాంటి మనుషులను, తరతరాలు సుఖపడాలన్న మనస్తత్వం కలిగిన తెల్ల పొట్టేలు లాంటి వారిని, తమలోని లోపాల్ని పూడ్చుకోలేని వాళ్ల ఇతరులపై అసూయ చూపే కుంటిమేక లాంటి వారిని సమాజంలో కోకొల్లలుగా చూస్తాము. మనుషుల మనస్తత్వాలను జంతు వులకు పాదించి, సమాజానికి హితోపదేశం అందించారు. సుందరం, పెంచల్ రాజు, తిరుపాలు, వడివేలు లాంటి పాత్రలు గ్రామీణ యువత ఎదుర్కొంటున్న సమస్యలు, చీత్కారాలు, బతుకు తెరువు కోసం వారు పడే పాట్లు ఒకింత వేదనకు గురిచేస్తాయి. సమస్యల సుడిగుండంలో చిక్కుకున్న ప్రజల బలహీనతలను సొమ్ము చేసుకునే అంజేరమ్మ కనుమ కాడి మంత్రగాడు, నారాయణవనం సొరకాయల స్వామి ని చూస్తాము. నెల్లూరు జిల్లాలో పులికాట్ సరస్సు దగ్గరికి వచ్చే అతిథి పక్షులను, కైలాసకోన షూటింగ్ లు, ఫారెన్ లో జీవాల పెంపకాలు, ప్రకృతి అందాలను ఆస్వాదించడానికి చేసే ట్రెక్కింగ్, దూడల కొమ్ముల్ని తీసేసే డీ బడ్డింగ్ లాంటి నూతన విషయాలు, శేషాచలం కొండల్లో ఎర్రచందనం కోసం వచ్చే తమిళ స్మగ్లర్లనూ, పైసా ఆశించని పసరువైద్యం అందించే ఆడబిడ్డ నారాయణక్కను ఈ నవలలో చూస్తాము. 'సృష్టిలో ఏ జీవీ గొప్ప కాదు, ఏ జీవీ తక్కువ కాదు. దేని పాత్ర దానిదే. సహజ ఆనందాన్ని మించినది లేదు' అన్న నీతిని చివరికి ఆ నాలుగు జీవాలు తెలుసుకుంటాయి. సులభమైన శైలి, హాస్యంతో కూడిన వ్యంగ్యం, అనేక పాత్రలు, సందర్భానుగుణమైన సామెతలు ఈ రచనలో చూస్తాము.

# సామలేటి పాటలు రసరమ్య గుళికలు

పాట మనసుకు ఆహ్లాదాన్ని కలిగిస్తుంది. భావోద్వేగాలను పలికిస్తుంది. చైతన్యాన్ని రగిలిస్తుంది, సామాజిక మార్పును తెస్తుంది. మంచి పాటలు రాయడం ఒక ఎత్తుతే, వాటి అంతే అందంగా అలపించడం మరో ఎత్తు. మరి ఒక కవి తాను రాసిన పాటలను తానే గాయకుడిగా మారి ఆ పాటలు పాడినట్లయితే అవి ఇంకా అద్భుతంగా ఉంటాయి. ఈ రెండింటిని మేళవించి సహస్ర పద్యకవి, త్రిభాష కవి, శతాధిక గ్రంథకర్త సామలేటి లింగమూర్తి అనేక పాటలు రాస్తున్నారు. అలా తాను సృష్టించిన పాటలలో నుండి కొన్నింటిని కూర్చి గేయ స్రవంతి అనే పుస్తకంను ప్రచురించారు. సామలేటి రాసిన ఈ గేయ స్రవంతి పుస్తకంలో మొత్తం 76 పాటలు ఉన్నాయి. ప్రతి గేయం కూడా ఒక అణిముత్యమే. సంప్రదాయ పద్ధతిలో కవులు అనుసరించిన విధంగానే ఇందులో కూడా పాటల కంటే ముందుగా ఆది దేవుని స్తుతించడం, మాతా పితృాఎలకు వందనం, కవి వంశము గురించి తెలియజేయడం జరిగింది. పాటలు పాడటం సులువుగా ఉండటం కొరకు ప్రతి పాటకు ప్రత్యేకంగా రాగ తాళలను పొందుపరచడమనేది కవికున్న సాహిత్య, సంగీత పరిజ్ఞానానికి నిదర్శనం అని చెప్పవచ్చు.పల్లెల్లోని ఆత్మీయతను తెలువుతూ, రాజకీయ పార్టీల తీరును ఎండగడుతూ, బడి బయటి పిల్లలను బడికి మళ్లించేలా, తాడితపీడిత కార్మిక, కర్షక ప్రజా గొంతుకను వినిపించేలా, సమాజంను చైతన్య పరిచేలా, దేశభక్తిని పెంపొందించేలా, శ్రమ దోపిడిని నిరసించేలా, చదువు ప్రాధాన్యతను తెలిపేలా, తెలుగు భాష గొప్పతనమును చాటేలా ఇందులోని గేయాలు ఉన్నాయి. కవి సామలేటి లింగమూర్తి





సులభమైన పల్లవితో, చక్కని చరణాలతో 'గేయ స్రవంతి'లో రాసిన పాటలన్నీ రసరమ్య గుళికలే. భారతమాతకు వందనం/ భాగ్యభూమికి వందనం అంటూ రాసిన గేయంలో దేశంలోని హిమాలయాల కీర్తిని, గంగా యమునా నదుల సవ్వడిని, వేద పురాణాల సంపదను, స్వాతంత్ర్య సమర యోధుల పరాక్రమంను వర్ణించారు. ప్రేమించు దేశాన్ని/ ప్రేమించు బాల అంటూ పిల్లలకు దేశభక్తిని నూరిపోశారు. తెలుగు భాష ఔన్నత్యం ను తెలువుతూ తెలుగే మన మాతృాఎభాష/ తెలుగే మన కన్న తల్లీ అనే పల్లవితో మధురమైన పాటను అందించారు. బుజ్జి బుజ్జి పాపలు/ బంగారు చిలుకలు/భవిత కొరకు/ బడికెళ్ళి చదువుడి అంటూ సరళ సుందరమైన రీతిలో పిల్లలకు అర్థమయ్యే విధంగా చదువుకుంటే కలిగే లాభాలను తెలియజేశారు. అంతేకాక మరొక పాటలో ఇటుక పనికి తోలకండి/ యిడుము లెన్నో పెట్టరండి/ కూలి పనికి తోలకండి/ కుమిలి యేడ్చేరు బాలురండి అంటూ బాల కార్మిక వ్యవస్థను నిరసిస్తూ రాసిన గేయంలో బడిఈడు పిల్లలు బడికి రాకుండా బయట పనికి వెళ్తూ తమ జీవితాన్ని ఏ విధంగా నష్టపోతున్నారో తెలిపారు. చదువాలి బాలలు/ సాగాలి ముందుకు అంటూ విద్యార్థులకు స్ఫూర్తిని కలిగించారు. ఇలా ఇందులో ఏ గేయాన్ని తీసుకున్నా ఒక మంచి సందేశాన్ని ఇస్తుంది. కొన్ని పాటలు జానపద బాణీలో ఆకట్టుకునేలా ఉన్నాయి. మరికొన్ని పాటలు స్త్రీ, పురుషులిరువురు కలిసి పాడుకునేలా ఉన్నాయి. విశ్రాంత ఉద్యోగ జీవితంలో కూడా అవిశ్రాంతంగా సాహిత్యధారను కురిపిస్తున్న కవి, రచయిత సామలేటి లింగమూర్తి ఆయురారోగ్య జీవితాన్ని గడువుతూ భవిష్యత్తులో మరెన్నో సామాజిక హితమైన రచనలు చేయాలని ఆశిస్తూ అభినందనలు. గేయ స్రవంతి పుస్తకం వెల. 80/- రూ. ప్రతులకు.. సామలేటి లింగమూర్తి, 9492912155.

**సమీక్షకులు.**
**కందుకూరి భాస్కర్, 9703487088.**

# ఖమ్మం విద్యార్థుల "ప్రియమైన అమ్మకు" లేఖలు

లేఖలు రాయడం ద్వారా దూరాన ఉన్న వ్యక్తులు దగ్గరగా ఉన్నట్టు అనిపిస్తుంది. లేఖలు రాయడం వాటిని చదివి మళ్లీ వారికి జాబు రాయడం అనేది ఎంతో ఆత్మీయతను తెలియజేస్తుంది .ఆనాటి కాలంలో లేఖల కోసం ఎదురు చూసేవాళ్ళు. పోస్ట్ మెన్ రాక కోసం పడిగాపులు గాసే వాళ్లు. పోస్ట్ మెన్ సైకిల్ మీద తిరుగుతూ అమ్మా పోస్ట్.. అనగానే ఇంట్లో నుండి ఒక గెంతులో గుమ్మం ముందుకు చేరి ఎంతో ఆత్మీయంగా లేఖలను తీసుకునేవారు. ఒకప్పుడు గొప్పగా వెలుగొందిన లేఖ, టెక్నాలజీ అభివృద్ధి చెందిన తర్వాత ప్రజలు ఎవరు కూడా లేఖలు రాయడం లేదు. ఫోన్లు టీవీలు వచ్చిన తర్వాత లేఖకున్న ప్రాధాన్యత క్రమేణా రాను రాను తగ్గింది. నేటి తరం పిల్లలకు లేఖ, ఉత్తరాలు ఏమిటో తెలియకుండా పోయింది .మరి అలాంటి బుడతల కోసం వృత్తి రీత్యా ఉపాధ్యాయుడైన సయ్యద్ షఫీ గారు పిల్లలకూ ఉత్సాహాన్ని కలిగిస్తూ, లేఖా రచనలు చేయిస్తూ అమ్మకు ఉత్తరాలను రాయిస్తున్నారు. అమ్మ జీవితంలో ఏం కావాలనుకున్నది, ఎలాంటి కష్టాలు పడ్డది, తన లక్ష్యం ఏమిటి ?వీటన్నింటికీ



సమాధానం ఇవ్వమని పిల్లలు ఉత్తరాల ద్వారా రాయడం గొప్ప విషయం. విలేకరులను అన్నింటిని రచయిత "ప్రియమైన అమ్మకు" అనే శీర్షికతో పుస్తక రూపంలో తీసుకురావడం అభినందనీయం. విద్యార్థులందరూ రాసిన లేఖలను పరిశీలిస్తే పాఠకులు భావోద్వేగానికి గురౌతారు. అంతేకాకుండా ఆ లేఖలు మన చేత కంట తడి పెట్టిస్తాయి . లేఖలు రాయడం ద్వారా పిల్లలూ బంధాల గొప్పతనం తెలుసుకుంటారు. ఖమ్మం జిల్లా జిహెచ్ఎస్ విద్యార్థులు రాసిన సరళమైన భాష ,వాక్య నిర్మాణం ఆనంద సంతోషాల్లో ముంచేత్తుతాయి. ప్రతి ఒక లేఖ లో అనురాగం, మమకారం, ఆప్యాయత ,అనుబంధాలు తల్లి బిడ్డల మధ్య వాత్సల్యం కళ్ళకు కట్టినట్లు బాల రచయితలు చిత్రించారు .ఈ పుస్తకంలో 14 లేఖలు ఒక్కొక్కటి ఒక్కో ప్రత్యేకతను కలిగి ఉన్నాయి. వీరి రచనలను చదివితే భవిష్యత్తులో గొప్ప రచయితలుగా ఎదుగుతారు అనిపిస్తుంది.అతి తక్కువ సమయంలో బాల రచయితలను తయారుచేసిన ఉత్తమ రచయిత సయ్యద్ షఫీ గారికి ఈ సందర్భంగా అభినందనలు శుభాకాంక్షలు. ఈ పుస్తకంలో మొత్తం పేజీల సంఖ్య 64 పుస్తకం ముఖచిత్రం చాలా ఆకర్షణీయంగా ఉంది.
పుస్తక ప్రతులకు: సయ్యద్ షఫీ, ఖమ్మం జిల్లా

**పుస్తక సమీక్షకులు .. యాడవరం చంద్రకాంత్ గౌడ్,**
**సిద్దిపేట, 9441762105**

## న్యాయ పోరాటం

నల్లకోటు నవ్వింది
తిమ్మిని బమ్మిచేసి
తిరకాసులతో కేసు గెలిచి
నాలుగ్గోడల మధ్య నిశ్శబ్ద-
తీర్పు చిన్నబోయింది
బాధితుడి మోములో
తన్నుకొస్తున్నఉ క్రోషం
పేలవమైన, అచేతనమైన
నెత్తుటి చుక్కను మింగేస్తుంది
మరో నల్లకోటు అప్పీలుకై
ఆశలతో అర్థిస్తుంది ...
నవ దశాబ్దానికి తెర లేపుతూ
బాధితుడి మొహంలో
అప్పులబాధలు ఎండిపోయి
మరీచికలా స్వాగతిస్తుంటే...
మళ్ళీ మొదలైంది కథ
సరికొత్త ఆశలను కూడగట్టుకుని...!

**న్యాలకంటి నారాయణ**
**9550833490**

## కాల చక్రాలు భూగోళం దొర్లిస్తుంటే..!!

చీకటికి రూపం ఇద్దామని
వెలుగులో వెతుకుతూ కూర్చున్న
అనంత విశ్వము శూన్యములో కనిపిస్తే
పట్టపగలు రిక్త హస్తాలతో కూర్చుంది
నింగి...
కాల చక్రాలు భూగోళాన్ని దొర్లి స్తుంటే
రథసారథులై సూర్య చంద్రులు
కదిలిస్తూ
యుగాల నంత వెనక్కు తోసేస్తూ
గమ్యం తెలియని రహదారిపై
సాగుతున్న ప్రయాణం...
అంతుపట్టని రహస్యం గుప్పెట్లో
విప్పడానికి మానవుడు నిత్య ప్రయత్నం
సాగరగర్భంలో మర్మాలు వింటూ
సూర్యుని వెలుగును నిత్యం తాను




తింటూనే..
మతాన్ని శాస్త్రమని బోధిస్తూ
విజ్ఞానపు గ్రంథాలను విస్మయ పరుస్తూ
కంటితో చూడని ప్రయోగాన్ని
సమర్థిస్తూ
విజ్ఞానపు వీధుల్లో ఆధిపత్యపు
గుర్తింపులు...
కాలానికి కాసిన చారిత్రక ఫలాలు
ఆదిలో అందిన విజ్ఞానపు సూత్రాలు
మానవుడు వేసిన ఆకాశానికి నిచ్చెనలు
విజ్ఞాన శాస్త్రం అందించిన అద్భుత
ఆవిష్కరణలు..
మూఢ?పు మూఢత్వపు నమ్మకాలు
ఎందుకు
మానవ శరీరం ధర్మాలు తెలుసుకో
ప్రకృతి ప్రసాదించే అమృత వర్షం
ఆస్వాదించు
నేలపై పూర్ణ ఆయుషు తో కలకాలం
జీవించు...

**కొప్పుల ప్రసాద్**
**9885066235**

## నా గుండె లోలకమై

నా గుండె లోలకమై...
ఎడారి లాంటి నా జీవితపు అడవిలో
ఎక్స్ కిరణాల్లా ఎదురుగా వచ్చి
చిరునవ్వుల వెన్నెల కురిపించావు.
నా ఎదలో ఏదో అలజడి మాటున
నాగుండె లోలకమై
నీ పేరుతో డోలనాలు చేస్తుంది.
ఇది ఫిక్షనా..ఫ్రిక్షనా
తెలియదు కానీ
ఫిజిక్స్ లోని ఉష్ణం
నా కనురెప్పల అంచున
కాంతిలా మారి..
నా బ్రెయిన్ తలపులలో
ఆనందపు స్పెక్ట్రమ్ ఏర్పడింది..!
నేను యంపిసి.. నువ్వు బైపిసి



మనద్దరి మధ్య కెమిస్ట్రీ
ఓ సిఇసి అంటూ ఏదో
కొత్త కొత్త గా పోయెట్రీ రాస్తుంటే..
అక్షరాలు ఏవో..అంకెలు ఏవో..
అర్థంకాక నీ కోసమై కదిలిన
నా అడుగుల గమనమే..
నా జ్ఞాపకాల గానమై..
నేను నమ్మిన గణితమయ్యింది .

**ఫిజిక్స్ అరుణ్ కుమార్**
**9394749536**

## "రెక్కలు కట్టుకున్న కలలు"

అప్పగింతల వేళ అమ్మానాన్నల
కళ్ళలోని
ఆ తడి ఇప్పటికీ ఆరనేలేదేమో !
నడివయసు దాటుతూ వున్నా తీరని ఓ
అనుమానం !!

కోటి ఆశల కొత్త ప్రపంచం అందంగా
ఆహ్వానం పలికినా
ఏళ్ల నుండీ కలలన్నీ వంటింటి చూరుకే
వ్రేలాడ్డం...
మూడు పూటల ఆరని దీపం వంటింటి
పొయ్యి
ఎపుడూ అగుపించిన నా ప్రతిబింబం
అడిగినన్ని నీళ్ళిచ్చే ఇంటిముందు
నుయ్యి...
అత్తామామ ఆడబిడ్డలు మరుదులు
ఇపుడు పిల్లలు
ఎపుడూ కుటుంబ బాధ్యతలు తీరినవి
తీర్చాల్సినవి...
తల్లిగారింటి చాకలక్క అంగట్లో
జ్ఞాపకాలని తడిపినా
తల్లికి సుస్తీ చేసినా తమ్ముడు పూజకు
పిలిచినా

వంటిల్లు వీడ్కోలు ముందస్తు
అనుమతి నిచ్చినా
అవసరాలు సంచిలో సర్దుకున్నాక
ఇంకా అనుమానం::
పెనిమిటి ముందు చాచిన చేయికి
బస్సు చార్జీలు
అందుతావో లేవో అంటూ...
లోపలెకడో దాగిన ఆధారుకార్డు నవ్వు
వినిపించింది
పెనిమిటి ముందు చాచిన చేయి
ముద్దు ముత్యమయ్యింది
అమ్మానాన్నల కళ్ళలోని తడి ఆనంద
భాష్పమౌతోంది
వంటింటి చూరును దాటి కలలు
రెక్కలు కట్టుకుంటున్నాయి
ఇపుడు నేను 'మహాలక్ష్మి'ని ఔను
'మహాలక్ష్మి'నే...

**అశోక్ గుంటుక**
**9908144099**

## అనిపిస్తుంటుంది

అనిపిస్తూ వుంటుంది
చుట్టూ మాట్లాడే
ఈ మోహాలు

జీవ దారాలను
అల్లుకుంటూ
వ్యక్తీకరిస్తుంటాయని
అపరిపక్వ పొరల

ప్రస్ఫుటీకరణనుజి
మెదడు మడతల్లో
దేహం అలసత్వపు
నీర్లక్ష్యం వేర్లు
ఊడలమర్రిలా
తలకిందులుగా
గబ్బిలంలా వేలాడబడి
శబ్దాల
కనుమరుగులుజి
జాడలు కొన్ని
మధ్యాహ్నాలుజి

ఆకాశంలోదూది
పిందెల్లా
మేఘాల వరస
పరుచుకునిజి
ఆలస్యంగా
కదులుతాయిజి
ఆదర్శాలు
వ్యాఖ్యానాలుజి
నదీప్రవాహాన్ని ఆపినట్లు
పిడివాద సిద్ధాంతాలు
కిటికీలను మూసినట్టు

**- రఘు వగ్గు**
**9603245215**

## కెరటం తాకితే

ఒక అనుకూల కెరటం తాకితే
శిరస్సు పై కిరీటం వెలుస్తుంది
ఉదజని నిండిన బెలూన్ లా
మబ్బుల్లో కి పరుగులు పెట్టిస్తుంది
ఒక అవరోధపు పవనం తాకితే
ఎద లో ముళ్ళ పొద మొలుస్తుంది
సంకెల తొడిగిన విహంగం లా
చీకటిగుహలోకి ముడుచుకోమంటుంది
పాకడమూ కాదు పై కెగరడమూ కాదు
నిలకడగా నేలపైన
సాగిపోవాలి గమనం
ఒడిదుడుకులు స్వీకరిస్తూ
ఆస్వాదించాలి జీవితం

**- డా. డి.వి.జి.శంకర రావు ,**
**మాజీ ఎంపీ,**
**పార్వతీపురం. 94408 36931.**

## దిగి వచ్చిన బంగారం, వెండి ధరలు

హైదరాబాద్... పసిడి, వెండి కొనుగోలు చేయాలనుకునే వారికి గుడ్న్యూస్. బులియన్ మార్కెట్లో శనివారం వెండి ధర భారీగా తగ్గింది. ఒకే వెండిపై ఒకే రోజు రూ.2వేలు పతనమైంది. మరో వైపు పసిడి ధరలు స్వల్పంగా తగ్గుముఖం పట్టాయి. 22 క్యారెట్ల బంగారంపై రూ.200 తగ్గి తులానికి రూ.66,500కి దిగివచ్చింది. 24 క్యారెట్ల బంగారంపై రూ.210 పతనమై తులానికి రూ.72,550కి చేరింది. దేశంలోని వివిధ నగరాల్లో బంగారం ధరలను పరిశీలిస్తే.. చెన్నైలో 22 క్యారెట్ల బంగారం రూ.67,100 ఉండగా.. 24 క్యారెట్ల బంగారం రూ.73,200కి దిగివచ్చింది. ముంబయిలో 22 క్యారెట్ల బంగారం రూ.66,500 ఉండగా.. 24 క్యారెట్ల పుత్తడి రూ.72,550కి దిగివచ్చింది. దేశ రాజధాని ఢిల్లీలో 22 క్యారెట్ల పుత్తడి రూ.66,650 ఉండగా.. 24 క్యారెట్ల బంగారం రూ.72,700కి పతనమైంది. క్యారెట్ల పసిడి రూ.66,500 ఉండగా.. 24 క్యారెట్ల గోల్డ్ రూ.72,750 పలుకుతున్నది. ఏపీలోని విజయవాడ, తిరుపతి, విశాఖపట్నం నగరాల్లోనూ ఇవే ధరలు కొనసాగుతున్నాయి. మరో వైపు వెండి ధర భారీగా తగ్గింది. రూ.2000 తగ్గి రూ.93,500కి చేరింది. హైదరాబాద్లో కిలో రూ.98వేలు పలుకుతున్నది. వాస్తవానికి ప్రపంచవ్యాప్తంగా జరిగే వివిధ పరిణామాలపైనే ధరలు ఆధారపడి ఉంటాయి. ఈ క్రమంలోనే అంతర్జాతీయంగా ధరలు పెరిగినా, తగ్గినా ఆ ప్రభావం భారత మార్కెట్లపై సైతం ఉంటుంది. ద్రవ్యోల్బణం, సెంట్రల్ బ్యాంకుల నిర్ణయాలు, వడ్డీ రేట్లలో మార్పులు, మార్కెట్లలో బంగారానికి ఉన్న డిమాండ్ తదితర కారణాల నేపథ్యంలో బంగారం ధరలు మారుతూ వస్తుంటాయి.



## ప్రపంచంలో అతిపెద్ద షిప్
# రిపేర్ ఖర్చే రూ.2212 కోట్లు

టైటానిక్ షిప్ సముద్రంలో మునిగిపోయిన తరువాత.. ప్రపంచంలో అతిపెద్ద ఓడల నిర్మాణం పూర్తిగా ఆగిపోయిందని అనుకున్నారు. కానీ 1979లో జపాన్ ఓ నౌకను తయారు చేసింది. దీనిపేరు 'సీవైజ్ జెయింట్'. దీనికి సంబంధించిన మరిన్ని ఆసక్తికరమైన విషయాలు ఈ కథనంలో చూసేద్దాం.. సీవైజ్ జెయింట్ అనేది ప్రపంచంలోనే అతిపెద్ద షిప్. దీనిని 1974-79 మధ్య జపాన్ కంపెనీ సుమిటోమో హెవీ ఇండస్ట్రీస్ తయారు చేసింది. ఈ నౌక పొడవు టైటానిక్ షిప్ కంటే రెండు రెట్లు ఎక్కువ. ఇది కార్గో షిప్గా పరిచయమైంది. దీనికి భారతదేశంతో కూడా ఓ ప్రత్యేకమైన అనుభందం ఉన్నట్లు సమాచారం. సీవైజ్ జెయింట్ నౌకను గ్రీకు వ్యాపారవేత్త కోసం.. జపాన్ దేశంలోని ఒప్పామా షిప్యార్డ్లో నిర్మించడం ప్రారభించారు. కానీ ఓడ నిర్మాణం చాలా ఆలస్యం కావడంతో ఆర్డర్ చేసిన ఓనర్ ఈ నౌకను నిరాకరించారు. అప్పటికి నౌకకు పేరు పెట్టలేదు. ఆ తరువాత తయారీ సంస్థ, ఆర్డర్ చేసిన యజమానికి మధ్య సుదీర్ఘ న్యాయపోరాటం జరిగింది. ఒప్పామా షిప్యార్డ్లో ఈ అతిపెద్ద నౌకను నిర్మించడం వల్ల దీనికి మొదట్లో ఒప్పమా అని పేరుపెట్టారు. కంపెనీ దీనిని ఆ తరువాత చైనాకు అప్పగించడం జరిగింది.

చైనా చేతుల్లోకి చేరిన తరువాత దీనికి సీవైజ్ జెయింట్ అని పేరుపెట్టారు. ఈ నౌక అప్పట్లో ముడి చమురు రవాణా చేయడానికి ప్రధానంగా ఉపయోగించేవారు. 1988లో సీవైజ్ జెయింట్ నౌక ఇరాన్ నుంచి చమురు తీసుకుని బయలుదేరి.. లారాక్ ద్వీపంలో ఆగింది. అప్పటి ఇరాక్ అధ్యక్షుడు సద్దాం హుస్సేన్ వైమానిక దళం ఈ నౌకపై దాడి చేసింది. ఆ సమయంలో ఇది చాలా వరకు దెబ్బతింది. ఈ ఓడను మరమ్మత్తులు చేయడానికే.. ఏకంగా 100 మిలియన్ డాలర్లు ఖర్చు (1988లో) అయినట్లు సమాచారం. 100 మిలియన్ డాలర్ల నేటి విలువ సుమారు 265 మిలియన్ డాలర్లు అని తెలుస్తోంది. ఇండియన్ కరెన్సీ ప్రకారం సుమారు రూ.2212 కోట్లు. సీవైజ్ జెయింట్ నౌక దాదావు 1500 అడుగుల పొడవు ఉంది. 1988 తరువాత దీనిని పూర్తిగా మరమ్మత్తు చేసి 1991లో నార్వేజియన్ కంపెనీకి విక్రయించారు. 1991 తరువాత 2009లో గుజరాత్లోని అలంగ్ షిప్బ్రేకింగ్ యార్డ్కు చేరుకుంది. ఆ తరువాత దీనిని కూల్చి వేశాలు. ప్రస్తుతం ఇది హాంకాంగ్ మారిటైమ్ మ్యూజియంలో ఉన్నట్లు తెలుస్తోంది.

## స్టాక్ మార్కెట్పై
# ఎన్నికల ఫలితాల ప్రభావం
### ఏ పార్టీ నెగ్గినా పెట్టుబడిదారుల డబ్బు ఫసక్



ఆరు వారాల పాటు సాగిన జాతీయ ఎన్నికలు చివరి దశలో ఉన్నాయి. శనివారంతో ఓటింగ్ ముగిసింది. ఇక అందరూ జూన్ 4న షెడ్యూల్ చేసిన కౌంటింగ్ కోసం దేశవ్యాప్తంగా ప్రజలు వేయి కళ్లతో ఎదురుచూస్తున్నారు. పోల్స్టర్లతో పాటు రాజకీయ విశ్లేషకులు ఎన్నికల ఫలితాలపై భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. గత 2019 ఎన్నికల్లో లోక్సభలోని 543 స్థానాలకు గాను బీజేపీ, దాని మిత్రపక్షాలు 352 గెలుచుకున్నాయి. బీజేపీ ఒంటరిగా 303 సీట్లు గెలుచుకుంది. అయితే వ్యాపారులు సూచనల కోసం ట్రాక్ చేసిన షాడో బెట్టింగ్ మార్కెట్ ఈసారి 2019లో లాగానే దాదావు 300 సీట్లను బీజేపీ గెలుచుకుంటుందని అంచనా వేసింది. 2024 తీర్పుకు ముందు ఫండ్ మేనేజర్లు, విశ్లేషకులు, ఆర్థికవేత్తలు మార్కెట్లు వివిధ పరిస్థితులలో ఎలా స్పందిస్తాయో? ఓసారి తెలుసుకుందాం. 2019 కంటే బీజేపీ బలమైన మెజారిటీని సాధిస్తే, మౌలిక సదుపాయాలపై ఖర్చు చేయడం, తయారీ రంగానికి పుష్ వంటి వృాఎద్ధి-సహాయక ఆర్థిక విధానాల అంచనాతో ఈక్విటీ మార్కెట్లు ర్యాలీ అవుతాయని ఐటీఐ మ్యూచువల్ ఫండ్ చీఫ్ ఇన్వెస్ట్మెంట్ ఆఫీసర్ రాజేష్ భాటియా అభిప్రాయం వ్యక్తం చేశారు. బెంచ్మార్క్ సూచీలు ఎస్పి సెన్సెక్స్, ఎన్ఎస్ఈ నిఫ్టీ 50 ఈ సందర్భంలో 4-5% ర్యాలీ చేయగలవని ఫారెక్స్ కన్సల్టెన్సీ, అసెట్ మేనేజ్మెంట్ సంస్థ అయిన ఐఎఫ్ఏ గ్లోబల్ వ్యవస్థాపకుడు అభిషేక్ గోయెంకా అన్నారు. ముఖ్యంగా డాలర్తో రూపాయి 83.32 నుండి దాదావు 82.80 స్థాయిలకు పెరగవచ్చని నిపుణులు చెబుతున్నారు. అయితే బెంచ్మార్క్ బాండ్ రాబడి ప్రస్తుతం 7 శాతం నుంచి 6.90 శాతం-6.92 శాతానికికి తగ్గవచ్చని కరూర్ వైశ్యా బ్యాంక్ ట్రెజరీ హెడ్ వీఆర్సీ రెడ్డి తెలిపారు. పీఎం మోడీ రాబడిని మార్కెట్ సానుకూలంగా చూస్తుంది. ఎందుకంటే ఇది రాజకీయ స్థిరత్వాన్ని ప్రదర్శిస్తుంది. అలాగే విధాన కొనసాగింపును సూచిస్తుందని నిపుణులు చెబుతున్నారు. బీజేపీ, దాని మిత్రపక్షాలు 2019 కంటే తక్కువ సీట్లు గెలుచుకున్నప్పటికీ, ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి అవసరమైన 272 సీట్ల కంటే ఎక్కువగా ఉంటే మార్కెట్లు స్వల్పకాలంలో కొంత అస్థిరతను చూడవచ్చు కానీ త్వరగా స్థిరపడవచ్చు బీజేపీ, దాని మిత్రపక్షాల విజయాల మార్జిన్ ముందుగా అంచనా వేసిన దానికంటే తక్కువగా ఉండవచ్చని మార్కెట్ ఇప్పటికే సర్దుబాటు చేసినట్లు కనిపిస్తోందని షేర్ఖాన్, బ్రోకరేజ్ క్యాపిటల్ మార్కెట్ స్ట్రాటజీ హెడ్ గౌరవ్ దువా అన్నారు. ప్రస్తుత ప్రభుత్వానికి 300 కంటే తక్కువ సీట్ల సంఖ్య మార్కెట్ గమనాన్ని మార్చదని సామ్కో అసెట్ మేనేజ్మెంట్ చీఫ్ ఇన్వెస్ట్మెంట్ ఆఫీసర్ ఉమేష్కుమార్ మెహతా తెలిపారు. రూపాయి, బాండ్ ఈల్డు ఈ సందర్భంలో కూడా గణనీయమైన ప్రతిచర్యను చూడకపోవచ్చు అని పీఎన్బీ గిల్ట్స్ సీనియర్ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ విజయ్ శర్మ అన్నారు. బీజేపీ ఓటమి చెంది కాంగ్రెస్ నేతృాఎత్వంలోని సంకీర్ణ ప్రభుత్వం ఏర్పడితే కొత్త ప్రభుత్వ విధానాలు స్పష్టమయ్యే వరకు మార్కెట్లలో అమ్మకానికి దారితీయవచ్చు. మార్కెట్ కొనసాగింపు కోసం ఆశిస్తోంది. అయితే స్వల్పకాలికంలో పాలసీ స్థాయి కొనసాగింపుపై ప్రభావం చూపే ఏదైనా మార్పు పెద్ద ప్రతికూలంగా ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. కాంగ్రెస్ గెలిస్తే బెంచ్మార్క్ స్టాక్ మార్కెట్ సూచీలు 10 శాతం వరకు పతనమవుతాయని అంచనా వేశారు. ముఖ్యంగా రూపాయి క్షీణతను నివారించడానికి సెంట్రల్ బ్యాంక్ జోక్యం చేసుకోవచ్చని కోటక్ సెక్యూరిటీస్లో ఫారిన్ ఎక్స్ఛేంజ్ రీసెర్చ్ హెడ్ అనింద్యా బెనర్జీ అన్నారు. బాండ్లలో విదేశీ ప్రవాహాలు తక్షణమే ఈల్డ్లో 10-15 బేసిస్ పాయింట్ల పెరుగుదలకు దారితీయవచ్చని చెప్పారు.

## మీ లక్ష్యాలను సాధించడంలో
# మీకు సహాయపడే ప్రొడక్టివిటీ నింజా

ఇప్పుడు మీరు ఒకే పరికరంలో రెండు వాట్సప్ ఖాతాలను నిర్వహించేవిధంగా మల్టిపుల్ అకౌంట్ సపోర్ట్ ఫీచర్ ఉపయోగపడుతుంది. పని, వ్యక్తిగత చాట్ల మధ్య మారేందుకు సమయాన్ని వృాఎథా చేసుకోవద్దు. తప్పుడు స్థలం నుంచి మెసేజ్ పంపామని చింతించకుండా- సొంత నంబర్తో సెట్టింగ్లతో రెండవ ఖాతాను జోడించండి. రెండవ ఖాతాను సెటప్ చేసుకునేందుకు, మీ వాట్సప్ సెట్టింగ్లను తెరిచి, మీ పేరు పక్కన ఉన్న బాణంపై క్లిక్ చేసి, యాడ్ అకౌంట్ను క్లిక్ చేయండి. వాట్సాప్ని వినియోగించేందుకు పరికరాలను మార్చే అవసరం లేదు. మల్టీ డివైజ్ సపోర్ట్ ఫీచర్ మీ మ్యాక్ లేదా విండోస్ కంప్యూటర్ మరియు టాబ్లెట్తో సహా నాలుగు లింక్డ్ పరికరాలలో వాట్సప్ను వినియోగించుకునేందుకు అవకాశం ఉంటుంది. ఇప్పుడు మీరు మీ ఫోన్ లేకుండా కూడా సందేశాలకు బదులివ్వవచ్చు, ఫైల్లను పంపవచ్చు మరియు ఇతరులతో కనెక్ట్ అయి ఉండవచ్చు. పిన్ చేసిన సందేశాలతో, మీరు గ్రూప్ లేదా 1:1 చాట్లలో ముఖ్యమైన సందేశాలను సులభంగా హైలైట్ చేయవచ్చు.

ఈ పిన్డ్ మెసేజెస్ ఫీచర్ వినియోగదారుల సమయాన్ని ఆదా చేయడంలో సహాయపడుతుంది. తద్వారా వారు సమయానుకూల సందేశాలను మరింత సులభంగా గుర్తించేందుకు అవకాశం ఉంటుంది. టెక్స్ట్, పోల్, ఇమేజ్, ఎమోజీలు మరియు మరిన్ని వంటి అన్ని సందేశ రకాలను పిన్ చేయవచ్చు మరియు అవి ఎండ్-టు-ఎండ్ ఎన్క్రిప్ట్ చేయబడతాయి. ఏదైనా ఉత్తేజకరమైన మరియు అత్యవసరంగా చూపించాలనుకుంటున్నారా? అయితే ఈ వీడియో నోట్స్ ఫీచర్ మీ కోసమే. వాట్సాప్లోని వీడియో నోట్లు నేరుగా చాట్లో 60-సెకన్ల వీడియో సందేశాలను తక్షణమే రికార్డ్




చేసుందుకు, షేర్ చేసేందుకు, మిమ్మల్ని అనుమతిస్తాయి. ఒకరికొకరు కనెక్ట్ అయి ఉండేందుకు మీరు చిన్న వీడియోను పంపవచ్చు. త్వరగా నిర్ణయం తీసుకోవాలా? అయితే పోల్స్ అండ్ క్విజెస్ మీ గ్రూప్ చాట్లో పోల్లు మరియు క్విజ్లను సృాఎష్టించేందుకు మిమ్మల్ని అనుమతిస్తుంది.

ఇప్పుడు మీరు ఏకాభిప్రాయాన్ని సేకరించవచ్చు, మీ స్నేహితుల జ్ఞానాన్ని పరీక్షించవచ్చు మరియు ప్రక్రియలో కొంత ఆనందాన్ని పొందవచ్చు. ప్రత్యేకించి మీరు ప్రయాణంలో ఉన్నప్పుడు, రిప్లై ఫ్రమ్ ది లాక్ స్క్రీన్ ఫీచర్ చాలా ఉపయోగకరంగా ఉంటుంది. కీబోర్డ్ను తీసుకురావడానికి మెసేజ్ నోటిఫికేషన్పై నొక్కి, ఎక్కువసేపు నొక్కండి లేదా గట్టిగా నొక్కండి. మీ రిప్లయ్ను నమోదు చేసి, సెండ్ నొక్కండి. మీరు వాట్సప్ ద్వారా మీ సహోద్యోగితో కూడా కనెక్ట్ అయి ఉంటే, స్క్రీన్ షేరింగ్ ఫీచర్ మీ స్క్రీన్ని నేరుగా మీ కాంటాక్ట్తో రియల్ టైమ్ షేర్ చేసేందుకు మిమ్మల్ని అనుమతిస్తుంది. ఆలోచనలను సమర్పించేందుకు, డిజైన్లను ప్రదర్శించడానికి లేదా సమస్యను పరిష్కరించడంలో ఎవరికైనా సహాయం చేయడానికి ఇది సరైనది. మెసేజ్ టు సెల్ఫ్ ఫీచర్ ఉపయోగించినందుకు మీ భవిష్యత్తు మీకు కృాఎతజ్ఞతలు తెలుపుతుంది. ఈ ఫీచర్ నోట్స్, మెసేజ్లను ట్రాక్ చేయడానికి మీకు మీరే సందేశాలను పంపుకోవడానికి మిమ్మల్ని అనుమతిస్తుంది.

మీకే సందేశాలు పని చేస్తాయి మరియు సాధారణ చాట్ల తరహాలో, కానీ మీరు ఆడియో, వీడియో కాల్స్ చేయలేరు లేదా నోటిఫికేషన్లను మ్యూట్ చేయలేరు, మిమ్మల్ని మీరు నిరోధించలేరు లేదా నివేదించలేరు లేదా ఆన్లైన్లో మీరు చివరిగా చూసిన వాటిని చూడలేరు.

## మొదటి ఆపరేటింగ్ లాభాలతో
# జెఎస్డబ్ల్యూ పెయింట్స్




ముంబై : భారతదేశంలోని ప్రముఖ పర్యావరణ అనుకూల పెయింట్స్ కంపెనీ మరియు 24 బిలియన్ల యుఎస్ డాలర్ల జెఎస్డబ్ల్యూ గ్రూప్లో భాగమైన జెఎస్డబ్ల్యూపెయింట్స్, ఆర్థిక సంవత్సరానికి 3% కంటే ఎక్కువ (సుమారు రూ. 67 కోట్లు) ఈబిఐటిడిఏ మార్జిన్తో మొదటి పూర్తి సంవత్సర నిర్వహణ లాభాలను నమోదు చేసింది. మార్చి 31, 2024తో ముగిసిన సంవత్సరం. దీనితో జెఎస్డబ్ల్యూ పెయింట్స్ తన వ్యాపారాన్ని ప్రారంభించిన 5 సంవత్సరాల అతి తక్కువ వ్యవధిలో నిర్వహణ లాభాలను ఆర్జించిన మొదటి మరియు అతి పిన్న వయస్కుడైన భారతీయ పెయింట్స్ కంపెనీగా నిలిచింది. కంపెనీ స్థూల రాబడులు లక్షిత రూ. 2,000 కోట్ల మైలురాయిని అధిగమించి 10 పరిశ్రమ వృాఎద్ధి రేటును నమోదు చేశాయి.

డెకరేటివ్ పెయింట్స్ మరియు ఇండస్ట్రియల్ కోటింగ్స్ వ్యాపారాలు రెండింటిలోనూ గణనీయమైన రాంప్-అప్ ద్వారా స్థూల రాబడిలో స్కేల్-అప్ మద్దతునిచ్చింది. జెఎస్డబ్ల్యూ పెయింట్స్ మేనేజింగ్ డైరెక్టర్ పార్త్ జిందాల్ , అత్యల్ప వ్యవధిలో లాభదా యకంగా మారడానికి అతి పిన్న వయస్కుడైన పెయింట్స్ కంపెనీగా మా మార్గదర్శకత్వాన్ని సాధించడం జెఎస్డబ్ల్యూపెయింట్స్కు ఐదు సంవత్సరాలు ఉత్తేజకరమైనది మరియు సంఘటనలతో కూడుకున్నది. భారతీయ వినియోగదారులు ఉద్దేశపూర్వక జీవనం మరియు పర్యావరణ అనుకూల ఉత్పత్తుల వైపు వారి ప్రాధాన్యతలను అభివృాఎద్ధి చేస్తున్నందున మేము ఇప్పుడు కొత్త అవకాశాలను ఉపయోగించుకోవాలని నిర్ణయించుకున్నాము. మా తయారీ మరియు మార్కెటింగ్ పెట్టుబడులలో మేము తదుపరి దశ వృాఎద్ధిని నావిగేట్ చేస్తున్నప్పుడు, మా డెకరేటివ్ పెయింట్స్ వ్యాపారంలో తదుపరి దశ వృాఎద్ధిని మార్చడానికి మరియు నడిపించడానికి ఆశిష్ రాయ్ను స్వాగతిస్తున్నందుకు నేను సంతోషిస్తున్నాను అన్నారు.

జెఎస్డబ్ల్యూ పెయింట్స్లో డెకరేటివ్స్ చీఫ్ బిజినెస్ ఆఫీసర్ ఆశిష్ రాయ్ మాట్లాడుతూ, వ్యాపారం దాని వృాఎద్ధి వేగాన్ని వేగవంతం చేయడానికి స్పష్టంగా సిద్ధంగా ఉన్న కీలకమైన తరుణంలో జెఎస్డబ్ల్యూపెయింట్స్లో చేరడం నాకు చాలా ఆనందంగా ఉంది.

డెకరేటివ్ పెయింట్స్ వర్గం వారి ఇళ్లను మార్చడంలో భారతీయ వినియోగదారులు అనుభవించే ఆనందంతో ముడిపడి ఉంది. మా డెకరేటివ్ పెయింట్స్ వ్యాపారంలో తదుపరి దశ వృాఎద్ధికి బలమైన డిజిటల్ పురోగతులు, ఉన్నతమైన వినియోగదారుల ఆకాంక్షలు మరియు మా వినియోగదారులను ఆహ్లాదపరిచే వినూత్న మరియు పర్యావరణ అనుకూల ఉత్పత్తులను అందించడం ద్వారా సాధారణ స్థాయిని అధిగమించాలనే మా స్వంత నిబద్ధత మద్దతు ఇస్తుంది.

# 7.8 మిలియన్ల మంది జీవితాలపై అమెజాన్ ప్రభావితం

బెంగుళూరు : వివిధ రకాల ప్రభావవంతమైన కార్యక్రమాల ద్వారా కమ్యూనిటీలకు సాధికారత కల్పించడంలో అమెజాన్గణనీయమైన పురోగతిని కొనసాగిస్తోంది. అమెజాన్ దేశవ్యాప్తంగా 7.8 మిలియన్లకు పైగా ప్రజలను సానుకూలంగా ప్రభావితం చేసింది. తన విస్తారమైన వనరులు మరియు వినూత్న సామర్థ్యాలను ఉపయోగించుకోవడం ద్వారా, అమెజాన్ తక్కువ జనాభాకు అవసరమైన విద్య మరియు నైపుణ్యాల శిక్షణను అందించడంపై దృాఎష్టి పెడుతుంది. అమెజాన్ ఫ్యూచర్ ఇంజనీర్ వంటి ప్రోగ్రామ్లు కంప్యూటర్ సైన్స్ విద్యలో అంతరాన్ని తగ్గించాలని లక్ష్యంగా పెట్టుకున్నాయి, విభిన్న నేపథ్యాల నుండి యువ విద్యార్థులకు వారి భవిష్యత్ కెరీర్ల కోసం కీలకమైన నైపుణ్యాలను పొందే అవకాశాన్ని అందిస్తాయి. నాణ్యమైన విద్యను పొందేందుకు ఆర్థిక అడ్డంకులు సవాలుగా మారకుండా ఉండేలా రూపొందించిన అనేక స్కాలర్షిప్ ప్రోగ్రామ్ల ద్వారా ఈ విద్యా ప్రయత్నాలకు అనుబంధం ఉంది. అంతేకాకుండా, షెల్టర్ మరియు హైజీన్ కిట్లతో కూడిన తన విపత్తు సహాయ సామగ్రిని ముందస్తుగా ఉంచడం ప్రారంభించినట్లు అమెజాన్ ప్రకటించింది, తద్వారా కంపెనీ 72 గంటలలోపు అవసరమైన కమ్యూనిటీలకు రిలీఫ్ మెటీరియల్ని ప్రతిస్పందించి అందించగలదు.

ఈ టర్న్అరౌండ్ను సాధించడానికి, దేశవ్యాప్తంగా సహాయక వస్తువులను త్వరగా మరియు సమర్థవంతంగా తరలించడానికి అమెజాన్ తన లాజిస్టిక్స్ నెట్వర్క్ను ఉపయోగిస్తుంది. అత్యవసర ప్రతిస్పందనలకు మించి, ఆరోగ్యం, పరిశుభ్రత మరియు వ్యవస్థాపకతను ప్రోత్సహించడం ద్వారా స్థానిక కమ్యూనిటీలలో పెట్టుబడి పెడుతుంది. మహిళలు మరియు వైకల్యం ఉన్న వ్యక్తులకు ఉద్యోగ అవకాశాలను సృాఎష్టించడంపై ప్రత్యేక దృాఎష్టి పెట్టబడింది, సమ్మిళిత ఆర్థిక వృాఎద్ధిని పెంపొందించడంలో సంస్థ యొక్క నిబద్ధతను హైలైట్ చేస్తుంది. అమెజాన్ ఇండియా వైస్ ప్రెసిడెంట్ మరియు కంట్రీ మేనేజర్ మనీష్ తివారీ



మాట్లాడుతూ, అమెజాన్లో, మా విజయం ప్రాథమికంగా మేము సేవ చేసే కమ్యూనిటీల శ్రేయస్సుతో ముడిపడి ఉంది.

మేము శాశ్వత ప్రభావాన్ని చూపడానికి కట్టుబడి ఉన్నాము మరియు మరింత మంచి కోసం మా వనరులను ఉపయోగించడాన్ని కొనసాగిస్తాము మరియు మేము నివసిస్తున్న మరియు పని చేసే సంఘాలకు మంచి పొరుగువారిగా ఉండటానికి ప్రయత్నిస్తామన్నారు.

# ఫోన్పే ప్లాట్ఫాంపై 6 రకాల సెక్యూర్డ్ లోన్ స్కీమ్స్

డిజిటల్ పేమెంట్స్ యాప్ ఫోన్పే తన ప్లాట్ఫామ్ మీద 6 విభాగాల్లో సెక్యూర్డ్ రుణ పథకాలను అందుబాటులోకి తెచ్చింది. మ్యూచువల్ ఫండ్స్, పసిడి, ద్విచక్ర వాహనం, కారు, గృహ/ఆస్తి తనఖా, విద్యా విభాగాల్లో రుణాలు పొందవచ్చని కంపెనీ తెలిపింది. ఈ మేరకు వివిధ బ్యాంకులతో ఒప్పందాలు కుదుర్చుకుంది. ఇందుకోసం బ్యాంకులతోపాటు టాటా కేపిటల్, ఎల్ అండ్ టీ ఫైనాన్స్, హీరో ఫిన్కార్ప్, ముత్తూట్ ఫిన్కార్ప్, డీఎంఐ హౌసింగ్ ఫైనాన్స్, హోమ్ ఫస్ట్ ఫైనాన్స్ లాంటి బ్యాంకింగేతర ఆర్థిక సంస్థలు, ఫిన్టెక్ సంస్థలతో భాగస్వామ్యాన్ని కుదుర్చుకున్నట్లు పేర్కొంది. ప్రస్తుతం 15 భాగస్వామ్య సంస్థలు ఉండగా.. వచ్చే త్రైమాసికంకల్లా ఈ సంఖ్యను 25కు పెంచుకోవాలని ఫోన్పే లక్ష్యంగా పెట్టుకుంది. డిజిటల్ పద్ధతిలో సెక్యూర్డ్ రుణాల మంజూరుపై ఆర్థిక సంస్థలు ఎక్కువగా దృాఎష్టి పెడుతున్నాయి. అందువల్ల ఈ సేవల ప్రారంభానికి ఇదే అత్యుత్తమ సమయం అని భావిస్తున్నాంని ఫోన్పే లెండింగ్ సీఈవో హేమంత్ గలా తెలిపారు.







## టిఐడిఎల్ బ్రాండ్ అంబాసిడర్గా
# విరాట్ కోహ్లి

ముంబై: అమెరికా లో అత్యంత వేగంగా అభివృాఎద్ధి చెందుతున్న నొప్పి నివారణ బ్రాండ్ టిఐడిఎల్, తదుపరి తరం నొప్పి నివారణ పరిష్కారాలను అందించడానికి క్రికెట్ సూపర్ స్టార్ విరాట్ కోహ్లీతో కలిసి త్వరలో భారత మార్కెట్లోకి ప్రవేశించనుంది. బైద్యనాథ్ గ్రూప్తో కలిసి ఈ భాగస్వామ్యం భారతదేశం బాధను అర్థం చేసుకునే విధానాన్ని మారుస్తుంది. టిఐడిఎల్, యొక్క వినూత్న ఉత్పత్తుల శ్రేణి నొప్పిని ప్రభావవంతంగా ఎదుర్కోవడమే కాకుండా, వినియోగదారులు వారి స్వంత నొప్పి నిర్వహణపై నియంత్రణను తీసుకునేలా కూడా రూపొందించబడింది. 2021లో, వరల్డ్-క్లాస్ యుఎఫ్సి ఛాంపియన్ అయిన కోనార్ మెక్గ్రెగర్ టీఐడిఎల్ టీమ్తో చేతులు కలిపాడు. రాబోయే భారతదేశ ప్రయోగానికి ప్రతిస్పందనగా, మెక్గ్రెగర్ ఇలా అన్నారు టిఐడిఎల్,కేవలం నొప్పి నివారణకు సంబంధించినది కాదు; ఇది ఆటను మార్చడం గురించి. విరాట్ కోహ్లీతో కలిసి టీఐడీఎల్ను భారత్కు తీసుకురావడం అపురూపమైన గౌరవం. భారతీయ ప్రజల శక్తి, అభిరుచి మరియు స్థితిస్థాపకత నాకు నా స్వంత ప్రయాణాన్ని గుర్తు చేస్తున్నాయి. భారతదేశానికి నిజమైన రికవరీ ఎలా ఉంటుందో చూపించడానికి మేము ఇక్కడ ఉన్నాము. మేము ఇప్పుడే ప్రారంభిస్తున్నాము కాబట్టి సిద్ధంగా ఉండండి! అన్నారు. ఒక క్రీడాకారుడిగా, మీరు అధిక నొప్పి పరిమితిని స్వీకరించడం నేర్చుకుంటారు. నా లక్ష్యాలపై రాజీ పడకుండా దానితో జీవించడం నేర్పించాను. నొప్పి అనేది ఒక స్థిరమైన సవాలు, ఇది జీవన నాణ్యతకు ఆటంకం కలిగిస్తుంది. టిఐడిఎల్,అనేది గేమ్-ఛేంజర్, మీరు ఉపశమనం పొందే విధానాన్ని మార్చడం ద్వారా మీరు జీవించే ఆనందాన్ని తిరిగి పొందేలా చేస్తుంది. ఈ బ్రాండ్కు అంబాసిడర్గా ప్రాతినిధ్యం వహించడం నాకు సంతోషంగా ఉంది. భారతదేశాన్ని నొప్పి రహితంగా మార్చేందుకు ఎదురుచూస్తున్నాం. నొప్పి లేదు, పరిమితులు లేవు! అని విరాట్ కోహ్లి అన్నారు.

## బస్ టిక్కెట్ కన్నా తక్కువలో
# విమానం టిక్కెట్




భారతదేశం, చంద్రుడి దక్షిణ ధృాఎవంపై కాలు మోపి ప్రపంచాన్ని ఆశ్చర్యపరిచింది. చందమామపైకి మానవసహిత యాత్రను కూడా తలపెట్టింది. విచిత్రం ఏంటంటే.. భారతీయులు చందమామను అందుకున్నారుగానీ, విమానంలో మాత్రం తిరగలేకపోతున్నాం. ఇప్పటికీ, జీవితంలో ఒక్కసారైనా విమానం ఎక్కాలన్నది సగటు భారతీయుడి కలగా మిగిలింది. ఆ కలను నిజం చేసుకునే సమయం ఇప్పుడు వచ్చింది.

**'టైమ్ టు ట్రావెల్' ఆఫర్ :** వేసవి సెలవులు ముగుస్తుండడంతో దేశవ్యాప్తంగా ప్రయాణాలు పుంజుకున్నాయి. ఈ రష్ను క్యాష్ చేసుకోవడానికి, తన పాసెంజర్ల కోసం 'టైమ్ టు ట్రావెల్' ఆఫర్ను ఎయిర్ ఇండియా ఎక్స్ప్రెస్ లాంచ్ చేసింది. ఈ ఆఫర్లో, ప్రయాణీకులు బస్ ఛార్జీ కన్నా తక్కువ ధరకే విమానం టిక్కెట్ బుక్ చేసుకోవచ్చు. ఇది పరిమితకాల ఆఫర్. 2024 మే 29 నుంచి ప్రారంభమైన ఆఫర్ జూన్ 03 వరకు అందుబాటులో ఉంటుంది. అంటే, ప్రయాణీకులు ఈ తేదీల్లోనే ప్రయాణించాల్సిన అవసరం లేదు. ఈ తేదీల్లో టిక్కెట్ బుక్ చేసుకుని ఈ ఏడాది సెప్టెంబర్ 30 వరకు ప్రయాణించొచ్చు. ఎయిర్ ఇండియా ఎక్స్ప్రెస్ వెబ్సైట్, యాప్, ఇతర బుకింగ్ ప్లాట్ఫామ్స్ ద్వారా టిక్కెట్లను యాక్సెస్ చేయవచ్చు. ఎయిర్ ఇండియా ఎక్స్ప్రెస్ లాంచ్ చేసిన 'టైమ్ టు ట్రావెల్' ఆఫర్ కింద, నేరుగా సంస్థ వెబ్సైట్ నుంచి కేవలం రూ. 1,177 కే టిక్కెట్ బుక్ చేసుకోవచ్చు. ట్రావెల్ ఏజెంట్ ద్వారా బుక్ చేస్తే రూ. 1,198 నుంచి ఛార్జీలు ప్రారంభమవుతాయి. క్యాబిన్ బ్యాగేజీతో ప్రయాణించే వాళ్లకు మాత్రమే ఈ ప్రత్యేక రేట్లు వర్తిస్తాయి. అంతేకాదు, ప్రయాణికులు ఎలాంటి ఛార్జీలు లేకుండా అదనంగా 3 కిలోల క్యాబిన్ బ్యాగేజీని ముందస్తుగా బుక్ చేసుకునే అవకాశం కూడా కల్పిస్తున్నారు. దీంతోపాటు, చెక్-ఇన్ బ్యాగేజీకి డిస్కౌంట్ కూడా పొందొచ్చు. చెక్-ఇన్ బ్యాగేజీ రేట్లు దేశీయ విమానాలకు రూ. 1000 నుంచి, అంతర్జాతీయ రూట్లలో రూ. 1,300 నుంచి మొదలవుతాయి. ముందుగా నమోదు చేసుకుంటే... వేడి భోజనం, ఇష్టపడే సీటింగ్పై 25% అదనపు డిస్కౌంట్ కూడా లభిస్తుంది. టాటా న్యూపాస్ రివార్డ్స్ ప్రోగ్రామ్ మెంబర్లకు భోజనం, సీటింగ్, బ్యాగేజీ, టిక్కెట్ రద్దు విషయాల్లో ప్రత్యేక డీల్స్ అందుబాటులో ఉంటాయి. దీంతోపాటు 8% ఎన్ఈయు వరకు సంపాదించొచ్చు. ఈ ప్రత్యేక ఛార్జీలను విద్యార్థులు, సీనియర్ సిటిజన్లు, ఎస్ఎంఈలు, డిపెండెంట్లు, సాయుధ దళాల సభ్యులు ఎయిర్లైన్ ప్లాట్ఫామ్ ద్వారా పొందొచ్చు. మరోవైపు... ఇండిగో కూడా వేసవి సీజన్ కోసం ప్రత్యేక సమ్మర్ సేల్ ప్రారంభించింది. దాని పేరు 'హలో సమ్మర్'. ఇందులో భాగంగా కేవలం రూ. 1,199కే విమానం టిక్కెట్ అందించింది. అయితే ఈ సేల్ ఇప్పుడు అందాబాటులో లేదు. కేవలం మూడు రోజులు మాత్రమే ఓపెన్లో ఉండి, మే 31తో ముగిసింది. ఈ ఆఫర్లో టిక్కెట్లు బుక్ చేసుకున్న వ్యక్తులు జులై 01 - సెప్టెంబర్ 30, 2024 మధ్య ప్రయాణించొచ్చు. **మహిళల కోసం ప్రత్యేక సౌకర్యం :** మహిళా ప్రయాణీకుల సౌకర్యం కోసం, సీట్ల ఎంపికలో కొత్త ఫీచర్ జోడించింది ఇండిగో. ఇప్పటికే ఒక మహిళ బుక్ చేసుకున్న సీట్ పక్కనే ఉన్న సీట్ను ఎంచుకునే స్వేచ్ఛ మహిళలకు లభిస్తుంది. వెబ్ చెక్-ఇన్ చేస్తున్నప్పుడు, మహిళలు బుక్ చేసిన సీటు కనిపిస్తుంది. మహిళల భద్రత సౌకర్యాన్ని దృాఎష్టిలో ఉంచుకుని ఇండిగో ఈ చర్య తీసుకుంది.

# దేశంలోనే సుదీర్ఘ కాలం సీఎం .. 39 ఏళ్లలో తొలి ఓటమి

## సిక్కిం మాజీ ముఖ్యమంత్రి పవన్ చామ్లింగ్ పరాజయం



గంగ్టోక్: సిక్కిం అసెంబ్లీ ఎన్నికల్లో ప్రతిపక్ష సిక్కిం డెమోక్రటిక్ ఫ్రంట్ కు ఘోర పరాభవం ఎదురైంది. 2019 వరకు అప్రతిహతంగా 25 ఏళ్ల పాటు రాష్ట్రాన్ని పాలించిన ఈ పార్టీ.. ప్రస్తుతం 32 స్థానాల్లో కేవలం ఒక్కసీటుకే పరిమితమైంది. 2019తో పోలిస్తే ఏకంగా 14 సీట్లు కోల్పోవడం గమనార్హం. పార్టీ అధినేత, దేశంలోనే సుదీర్ఘ కాలం ముఖ్యమంత్రిగా పనిచేసిన మాజీ సీఎం పవన్ కుమార్ చామ్లింగ్ సైతం పోటీ చేసిన రెండు స్థానాల్లోనూ ఓటమిని మూటగట్టుకున్నారు. 1985 నుంచి వరుసగా ఎనిమిదిసార్లు ఎమ్మెల్యేగా గెలుపొందుతూ వచ్చిన ఆయన తొలిసారి పరాజయం పాలయ్యారు.

1994- 2019 వరకు అయిదుసార్లు సీఎంగా పనిచేసిన పవన్ చామ్లింగ్.. ఈ ఎన్నికల్లో పాక్లోక్ కామ్రాంగ్, నామ్చేబంగ్ అసెంబ్లీ స్థానాల నుంచి పోటీకి దిగారు. అయితే, పాక్లోక్ కామ్రాంగ్లో ఎస్కేఎం అభ్యర్థి భోజ్రాజ్ రాయ్ చేతిలో 3 వేల ఓట్ల తేడాతో, నామ్చేబంగ్లోనూ అదే పార్టీకి చెందిన రాజుబసంత్ చేతిలో 2256 ఓట్ల తేడాతో ఓటమి చవిచూశారు. సిక్కిం శాసనసభలో చామ్లింగ్ అడుగు పెట్టకపోవడం 39 ఏళ్లలో ఇదే తొలిసారి. ఈ ఎన్నికల్లో అధికార 'సిక్కిం క్రాంతికారీ మోర్చా (%ూఖవీ%)' ప్రభంజనం సృష్టించి ఏకంగా 31 సీట్లు గెలుచుకున్న విషయం తెలిసిందే. 2019లో 'ఎస్కేఎం'కు 17 సీట్లు రాగా.. ఈసారి మరో 14 స్థానాల్లో జయకేతనం ఎగురవేసింది.

# సిక్కింలో ఎస్కెఎం విజయభేరి



- రెండు సీట్లలో నూ నెగ్గిన సీఎం ప్రేమ్ సింగ్
- ఏకపక్షంగా అసెంబ్లీ ఎన్నికల్లో విజయం
- 32 అసెంబ్లీ స్థానాల్లో 31 స్థానాలలో గెలుపు
- వరుసగా రెండోసారి అధి కారంలోకి ముఖ్యమంత్రి ప్రేమ్‌సింగ్ తమాంగ్

**గ్యాంగ్టక్**: సిక్కిం అసెంబ్లీ ఎన్నికల్లో విజయం ఏకపక్షమైంది. ముఖ్యమంత్రి ప్రేమ్ సింగ్ తమాంగ్ సారథ్యంలోని సిక్కిం క్రాంతికారి మోర్చా వరుసగా రెండోసారి అధికారాన్ని నిలబెట్టుకుంది. 32 అసెంబ్లీ స్థానాల్లో 31 స్థానాలను ఎస్కేఎం గెలుచుకుని సంపూర్ణ ఆధిపత్యాన్ని సాధించింది. సిక్కిం డొమోక్రాటిక్ ఫ్రంట్ కేవలం ఒకే సీటుతో కుదేలయింది. 2019 వరకూ 25 ఏళ్ల పాటు రాష్ట్రంలో సిక్కిం డెమోక్రాటిక్ ఫ్రంట్ అధికారంలో ఉంది. ఆసక్తికరంగా ఎస్డీఎఫ్ సుప్రీం, రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి పవన్ కుమార్ చామ్లింగ్ పోక్లోక్ కామ్రాంగ్, నామ్చేబంగ్ నియోజకవర్గాల నుంచి పోటీ చేయగా, రెండు స్థానాల్లోనూ ఆయన ఎస్కేఎం అభ్యర్థుల చేతిలో ఓటమిని చవిచూశారు. ఏప్రిల్ 19న తొలివిడతలో సిక్కింగ్ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ జరిగింది. భారీ భద్రతా ఏర్పాట్ల మధ్య ఆదివారం ఉదయం 6 గంటలకు అసెంబ్లీ నియోజకవర్గాల కౌంటింగ్ మొదలైంది

**రెండు సీట్లలోనూ గెలిచిన తమాంగ్ :**

ముఖ్యమంత్రి తమాంగ్ ఈసారి రెనాక్, సోరెంగ్ చాకుంగ్ నియోజకవర్గాల నుంచి పోటీ చేసి రెండు స్థానాల్లోనూ గెలుపొందారు. రెనాక్లో ఎస్డీఎఫ్ అభ్యర్థి సోమ్నాథ్పై 7,044 ఓట్ల అధిక్యంతో తమాంగ్ గెలిచారు.

### ఒక్క రోజే ఏడు రివ్యూలు...

# '100 రోజుల అజెండా'పై దృష్టి!

### వివిధ అంశాలపై సమీక్ష లతో మోడీ షెడ్యూల్ బిజీ బిజీ



**న్యూఢిల్లీ** : కేంద్రంలో మూడోసారి అధికారం భాజపాదేనంటూ ఎగ్జిట్ పోల్స్ అంచనాలు వెలువడడంతో కాషాయ పార్టీలో నూతనోత్సాహం కనిపిస్తోంది. ఈ క్రమంలోనే కన్యాకుమారిలో దాదాపు 45గంటల పాటు ధ్యానం ముగించుకున్న ప్రధాని మోదీ.. వివిధ అంశాలపై సమీక్షలతో ఆదివారం షెడ్యూల్ బిజీ బిజీగా కొనసాగుతోంది. కొత్త ప్రభుత్వం ఏర్పాటు చేశాక అమలు చేయాల్సిన 'తొలి 100 రోజుల' ప్రణాళికపై ప్రధానంగా దృష్టి పెట్టనున్నట్లు సమాచారం.ెమాల్ తుపాను కారణంగా ఈశాన్య రాష్ట్రాల్లో వరదల ప్రభావంపై ఉన్నతాధికారులతో ప్రధాని మోదీ తొలుత రివ్యూ నిర్వహించనున్నారు. అనంతరం దేశవ్యాప్తంగా కొనసాగుతున్న అధిక ఉష్ణోగ్రతలు, వడగాల్పుల వల్లఅనేక రాష్ట్రాల్లో చోటు చేసుకుంటున్న మరణాలు, బాధిత కుటుంబాలకు సాయంపై సమీక్ష చేయనున్నారు. వీటితోపాటు జూన్ 5న ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసే కార్యక్రమాలపైనా ఉన్నతాధికారులతోచర్చించనున్నారు. మూడోసారి అధికారం చేపట్టిన తర్వాత.. మొదటి 100 రోజుల కార్యాచరణపైనా ఉన్నతాధికారులతో ప్రధాని మోదీ మేధోమథనం జరపనున్నట్లు సమాచారం. ఇందుకు సంబంధించిన ప్రణాళిసిద్ధంచేయాలనిఎన్నికలకు ముందే కేంద్ర మంత్రులకు సూచించారు. వంద రోజుల్లో అమలు చేయాల్సిన కార్యక్రమాల ప్రాధాన్యతా క్రమాన్ని రూపొందించాలని ఆదేశించిన సంగతి తెలిసిందే.



# ఉత్తర్ ప్రదేశ్‌లో భూకంపం

## రిక్టర్ స్కేల్ పై 3.9 నమోదు

లక్నో.. ఉత్తర్ ప్రదేశ్లో భూకంపం సంభవించింది. ఒక్కసారిగా భూ ప్రకంపనలు సంభవించడంతో ప్రజలు భయంతో ఇళ్ల నుంచి బయటకు పరుగులు తీశారు. యూపీలోని సోన్భద్రలో ఆదివారం మధ్యాహ్నం 3.49 గంటల సమయంలో రిక్టర్ స్కేల్పై 3.9 తీవ్రతతో భూకంపం సంభవించిందని నేషనల్ సెంటర్ ఫర్ సిస్మాలజీ (ఎన్సిఎస్) వెల్లడించింది. ఖనిజ సంపద, థర్మల్ పవర్ ప్లాంట్లకు ప్రసిద్ధి చెందిన సోన్భద్ర జిల్లాలో భూకంప కేంద్రం ఏర్పడినట్లు తెలిపింది. దీంతో జిల్లా వ్యాప్తంగా ప్రకంపనలు సంభవించినట్లు అధికారులు తెలిపారు. అయితే, ఈ ఘటనలో ప్రాణ, ఆస్తి నష్టం గురించి ఇంకా వివరాలు తెలియరాలేదని అధికారులు చెప్పారు. ఈ భూకంప ఘటనకు సంబంధించిన మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది. నేషనల్ సెంటర్ ఫర్ సిస్మోలజీఈ వివరాలను తన 'ఎక్స్' ఖాతాలో పోస్టు చేసింది. నేషనల్ సెంటర్ ఫర్ సిస్మోలజీ ప్రకారం.. ఆదివారం తెల్లవారుజామున మణిపూర్లోని చందేల్లో రిక్టర్ స్కేల్పై 3.5 తీవ్రతతో భూకంపం సంభవించింది. భూకంప కేంద్రం అక్షాంశం 23.9 ఎన్, రేఖాంశం 94.10 ఈ , 77 కిలోమీటర్ల లోతులో ఉన్నట్లు నేషనల్ సెంటర్ ఫర్ సిస్మోలజీ పేర్కొంది. ఆదివారం తెల్లవారుజామున 2:28 గంటలకు భూకంపం సంభవించింది. కాగా.. ఉత్తర భారతదేశం, హిమాలయాల ప్రాంతం, నేపాల్లపై తరచూ ప్రకృతి ప్రకోపం చూపిస్తూనే ఉంటుంది. ఇక సాధారణంగా మామూలు భూ ప్రకంపనలు అయితే చాలా సార్లు వస్తూనే ఉంటాయి. ఒక్కోసారి భారీ తీవ్రతతో వచ్చిన భూకంపాలు ఆస్తి, ప్రాణ నష్టాన్నే మిగులుస్తున్నాయి. గతేడాది ఢిల్లీ, ఉత్తర్ప్రదేశ్ రాష్ట్రాల్లో 6.4 తీవ్రతతో భారీ భూకంపం చోటు చేసుకుంది. తాజాగా నేపాల్లో వచ్చిన భారీ భూకంపం ధాటికి ఢిల్లీ సహా ఉత్తరాది రాష్ట్రాల్లో కూడా తీవ్ర ప్రకంపనలు సంభవించాయి

# అరుణాచల్ బీజేపీదే

- వరుసగా మూడోసారి అధికారంలోకి కమలదళం
- బీజేపీ మ్యాజిక్ ఫిగర్ను క్రాస్ చేసి విజయఢంకా
- 60 సీట్లలో 46 సీట్ల కైవసం



గ్యాంగ్టక్ ... అరుణాచల్ ప్రదేశ్లో బీజేపీ మరోసారి విజయం సాధించింది. బీజేపీ ప్రభుత్వ ఏర్పాటుకు కావాల్సిన సీట్లను సొంతం చేసుకుంది. మొత్తం 60 స్థానాల్లో 46 సీట్లలో విజయం సాధించి మ్యాజిక్ ఫిగర్ దాటింది. దీంతో అరుణాచల్ ప్రదేశ్లో బీజేపీ వరుసగా మూడోసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయనుంది. దీంతో పార్టీ శ్రేణులు ఈటానగర్తో సహా పలు ప్రాంతాల్లో సంబరాలు జరుపుకుంటున్నారు.

**10 స్థానాల్లో బీ జే పీ ఏకగ్రీవం**

ఏప్రిల్ 19న మొదటి దశ లోక్సభ ఎన్నికలతో పాటు 50 అసెంబ్లీ స్థానాలకు పోలింగ్ జరిగింది. 10 స్థానాల్లో బీజేపీ ఏకగ్రీవంగా ఎన్నికైంది. వారిలో అరుణాచల్ ప్రదేశ్ సీఎం పెమా ఖండూ, ఉప ముఖ్యమంత్రి చౌనా మెయిన్ ఉన్నారు. మొత్తం 50 స్థానాల్లో బీజేపీ 36 స్థానాల్లో విజయం సాధించింది. ఎగ్జిట్ పోల్స్ అంచనాల ప్రకారమే అరుణాచల్ ప్రదేశ్లో బీజేపీ అధికారంలోకి వచ్చింది. నేషనల్ పీపుల్స్ పార్టీ(ఎన్పీఈపీ) ఐదు స్థానాల్లో గెలుపొందింది. ఎన్సీపీ మూడు, పీపుల్స్ పార్టీ ఆఫ్ అరుణాచల్ (పీపీఏ) రెండు, కాంగ్రెస్ ఒక స్థానంలో, స్వతంత్ర అభ్యర్థులు మూడు స్థానాలను కైవసం చేసుకున్నాయి. అరుణాచల్ ప్రదేశ్లో ఎన్నికల ఫలితాలు జూన్ 4నే వెలువడనున్నట్లు ఎన్నికల సంఘం తొలుత ప్రకటించింది. కానీ ఆదివారంతో రాష్ట్ర అసెంబ్లీ కాలపరిమితి ముగుస్తుండటం వల్ల కౌంటింగ్ను రెండు రోజుల ముందు ఏర్పాటు చేసింది.

పొంచౌ వక్కా స్థానంలో మంత్రి హొనుచుంగ్ 4వేల ఓట్ల తేడాతో స్వతంత్ర అభ్యర్థిపై విజయం సాధించారు. నాచో నియోజకవర్గంలో 1,373 ఓట్లతో పర్యటక శాఖ మంత్రి నకప్ నాలో కాంగ్రెస్ అభ్యర్థిపై గెలుపొందారు. టోపిన్ ఈటే చేతిలో 1,951 ఓట్ల తేడాతో ఎన్పీపీ అభ్యర్థి ఓడిపోయారు. కొలోరియాంగ్ స్థానం నుంచి బీజేపీ అభ్యర్థి 10 వేల ఓట్ల తేడాతో పీపీఏ అభ్యర్థిపై గెలుపొందారు. దోయిమఖ్ నియోజకవర్గంలో పీపీఏ అభ్యర్థి నబమ్ వివేక్ బీజేపీ సిట్టింగ్ ఎమ్మెల్యేపై 2,530 ఓట్ల తేడాతో గెలుపొందారు. తవాంగ్లో ఎన్పీపీ అభ్యర్థి నామ్గే త్సెరింగ్ బీజేపీ అభ్యర్థిని ఓడించారు. 2019 అరుణాచల్ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ 41 సీట్లు గెలుచుకొని రెండోసారి అధికారం చేపట్టింది. నేషనల్ పీపుల్స్ పార్టీ(ఎన్పీపీ) మూడు స్థానాలను కైవసం చేసుకుంది. పీపుల్స్ పార్టీ ఆఫ్ అరుణాచల్ ప్రదేశ్ రెండు, ఎన్సీపీ, కాంగ్రెస్, ఇతరులు ఒక్కొక్క స్థానాల్లో గెలిచారు.

# ఎగ్జిట్‌పోల్స్‌తో ఎన్డీయేకు కొత్త ఉత్సాహం

- ఇండియా కూటమికి నిరాశ కలిగించే అంశాలు
- అన్ని బాగానే ఉన్నా.. బీజేపీలో కలవరం
- జనం తమ సమస్యలను పక్కన పెట్టి బీజేపీకి ఓటేశారా? అని అనుమానం
- బీజేపీ హ్యాట్రిక్ ఖాయమే కానీ సీట్లు తగ్గే ఆస్కారం



న్యూఢిల్లీ: శనివారం సాయంత్రం విడుదలైన ఎగ్జిట్ పోల్స్ ఫలితాలు బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయేకు ఉత్సాహాన్ని కలిగించగా.. కాంగ్రెస్ నేతృత్వంలోని ఇండియా కూటమికి నిరాశ కలిగించేవే. అయితే.. ఎగ్జిట్పోల్స్ కాదని, అవి మోదీ మీడియా పోల్స్ అని రాహుల్ కొట్టిపారేయడమే కాకుండా.. తమకు 295కు పైగా సీట్లు వస్తాయని విశ్వాసం వ్యక్తం చేశారు. తమ విజయపరంపరను ఎగ్జిట్ పోల్స్ సూచిస్తున్నాయంటున్న కమలనాథుల్లో ఏదో ఒక మూల కాస్తం కొంత ఆందోళన ఉన్నట్టు కనిపిస్తున్నది. అవే.. ఈ దేశ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు. అదే సమయంలో ఇండియా కూటమిని కూడా కొన్ని ప్రశ్నలు వేధిస్తున్నాయి. అవి.. తమ కూటమి పొందికలో ఉన్న లోపాలు!వాస్తవానికి ఎగ్జిట్ పోల్స్ అనేవి దాని ట్రాక్రికార్డు నేపథ్యంలో నమ్మశక్యం కాకుండా తయారయ్యాయి. అయితే.. వాటిని టీవీ చానళ్లు హోరెత్తిస్తుంటాయి. జనం కూడా ముందే ఫలితాలు తెలుసుకోవాలన్న ఉత్సుకతతో వాటిపట్ల ఆసక్తి చూపుతుంటారు. ఇందులో ఏ ఒక్క సర్వే కూడా ఒకదానితో ఒకటి పొంతన కలిగి ఉండదు. అయితే.. ఎగ్జిట్ పోల్స్ చెబుతున్నట్టు మోదీ 3.0 ప్రభుత్వం ఏర్పడుతుందా? లేక కొందరు ఎన్నికల విశ్లేషకులు చెబుతున్నట్టు బీజేపీ మెజార్టీకి దూరంగా ఉండిపోతుందా? అనేది జూన్ 4వ తేదీన తేలిపోనున్నది అయితే. ఇక్కడ కొన్ని అంశాలను రాజకీయ విశ్లేషకులు ప్రస్తావిస్తున్నారు. బీజేపీ హ్యాట్రిక్ గురించి ఘోషిస్తున్న సర్వే సంస్థలు.. తమ సర్వే అంశాల్లో ఎక్కడా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రస్తావించలేదు. అదే సమయంలో పదేళ్లుగా అధికారంలో ఉన్న పార్టీ కనీస స్థాయిలో కూడా ప్రభుత్వ వ్యతిరేక ఓటును ఎదుర్కొనడం లేదని చెబుతుండటం ఆశ్చర్యాన్ని కలిగిస్తున్నది. వాస్తవానికి ఈ అంశాన్ని కూడా ఎగ్జిట్ పోల్ సర్వేలు ముట్టుకోవడానికి సాహసించలేదు.అయితే.. భారతదేశం గత పదేళ్లలో ఎదుర్కొంటున్న నిరుద్యోగిత, ధరల పెరుగుదల, ఆదాయాలు పెరగకపోవడం, రైతాంగ పోరాటాలు, స్వతంత్ర సంస్థల దుర్వినియోగం, ఇతర పార్టీల్లో ఉన్నవారు ఆ పార్టీని వదిలిపెట్టి.. అధికార పార్టీలో చేరి పునీతులు అవుతున్న దృశ్యాలు, బడా పెట్టుబడిదారులకు రెడ్ కార్పెట్లు వేయడం, గుప్పెడు మంది పారిశ్రామికవేత్తలను, బడా వ్యాపారులకు దోచిపెట్టడం.. ఇవన్నీ ప్రజలు గమనించలేదని, తమకు గుడ్డిగా ఓటు వేశారని భావించడం తప్పిదమే అవుతుందని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. ఇవే అంశాలు బీజేపీని కలవరపెడతాయని పేర్కొంటున్నారు. ఎన్నికలు జరుగుతున్న సమయంలో ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్ అరెస్టుతో ప్రభుత్వ నియంతృత్వం ఏ స్థాయిలో ఉన్నదో జనానికి అర్థం కాలేదనుకోవడం, ఎన్నికల బాండ్ల పేరుతో వేల కోట్లను బీజేపీ ఖాతాకు మళ్లించుకున్న ఉదంతం, ఎన్నికల బాండ్ల కొనుగోళ్లకు, ఈడీ, సీబీఐ కేసులకు మధ్య సంబంధాలు ఉన్నట్టు బయటకు రావడం ఇవన్నీ ప్రజలు గమనించలేదని బీజేపీ భావిస్తే పెద్ద పొరపాటే అవుతుందని ఓ సీనియర్ జర్నలిస్టు చెప్పారు.

**ఇండియా కూటమిలో భయాలు ఇవీ!**

కాంగ్రెస్ సహా ఇండియా కూటమి నాయకులు ప్రభుత్వాన్ని తామే ఏర్పాటు చేస్తున్నామని ఘంటాపథంగా చెబుతున్నారు. ఎగ్జిట్ పోల్స్ ఊహాజనితాలని, అవి మోదీ మీడియా పోల్స్ అని రాహుల్ చెబుతున్నారు. అయితే.. ఇండియా కూటమి విశ్వాసంపై కొన్ని కీలక అంశాలు అపనమ్మకాన్ని పాదుకొల్పుతున్నాయి. ఈ ఎన్నికల్లో విజయం సాధిస్తేనే భవిష్యత్తులో ఏ ఎన్నికల్లోనైనా విజయం సాధించగలం అనే పరిస్థితిలో ఇండియా కూటమి నేతలు ఉన్నారు. అయితే.. కూటమి పొందిక మొదలు.. దాన్ని నిలబెట్టుకునేంత వరకూ అనేక సమస్యలు ఇండియా కూటమిని ముప్పుతిప్పలు పెట్టాయి.కూటమిని నిర్మించడంలో కీలక పాత్ర పోషించిన నితీశ్కుమార్ తన సహజసిద్ధ పిల్లిమొగ్గ వేసి.. తాను ఏ బీజేపీకి వ్యతిరేకంగా కూటమి నిర్మాణానికి కృషి చేశారో.. అదే బీజేపీ చంకన చేరిపోయారు. సీట్ల పంపకాల్లో కూడా ఇండియా కూటమిలో ఒక నిర్దిష్ట ఫార్ములా లేకుండాపోయింది. జాతీయ స్థాయిలో మిత్రపక్షాలుగా ఉన్న లెఫ్ట్, కాంగ్రెస్.. కేరళలో వైరిపక్షాలు మారిపోయాయి. ఢిల్లీలో పొత్తులు పెట్టుకున్న ఆప్, కాంగ్రెస్.. పక్కనే ఉన్న పంజాబ్లో కత్తులు దూసుకున్నాయి. మమతా బెనర్జీ కాంగ్రెస్కు ఒక్క సీటు కూడా ఇచ్చేది లేదని తేల్చి చెప్పేశారు.

# అమిత్ షా కలెక్టర్లను బెదిరిస్తున్నారు

## స్పందించిన ఈసీ...



**న్యూఢిల్లీ** మంగళవారం జరిగే ఓట్ల లెక్కింపు ముందు కాంగ్రెస్ నేత జైరాం రమేష్ సంచలన ఆరోపణలు చేశారు. అమిత్ షా అన్ని జిల్లాల అధికారులను పిలిచి బెదిరించారని ఆరోపించారు. ఈ ఆరోపణలు చేసిన ఒక రోజు తర్వాత కేంద్రం ఎన్నికల సంఘం స్పందించింది. ఏ అధికారి కూడా "అనవసరమైన ప్రభావం" గురించి నివేదించలేదని, ఏవైనా వివరాలు ఉంటే ఆదివారం సాయంత్రం 7 గంటల వరకు ఇవ్వాలని, వీటిని బట్టి చర్యలు తీసుకుంటామని కేంద్ర ఎన్నికల సంఘం చెప్పింది. "అధికారం కోల్పోతున్న హోంమంత్రి కలెక్టర్లను పిలుస్తున్నారు. ఇప్పటి వరకు అమిత్ షా 150 మందితో మాట్లాడారు. అధికారులను బహిరంగంగా బెదిరించే ప్రయత్నం చాలా సిగ్గుచేటు మరియు ఆమోదయోగ్యం కాదు. ప్రజాస్వామ్యం ఆదేశానుసారం పని చేస్తుందని గుర్తుంచుకోండి, బెదిరింపులపై కాదు. జూన్ 4న ప్రధాని మోడీ, అమిత్ షా ఇద్దరు నిష్క్రమిస్తారు. ఇండియా కూటమి విజయం సాధిస్తుంది. అధికారులు ఎలాంటి ఒత్తిడికి లోనుకాకూడదు. వారు రాజ్యాంగాన్ని కాపాడుకోవాలి" అని ఎక్స్ వేదికగా జైరాం రమేష్ ట్వీట్ చేశారు. మీరు జాతీయ పార్టీలో సీనియర్ నేత కాబట్టి కౌంటింగ్ రోజుకు ముందు మీరు నిజమని నమ్ముతున్న సమాచారాన్ని, ఆధారాలను ఇవ్వాలని, 150 మంది కలెక్టర్ల అందించాలని ఈసీ కోరింది. తద్వారా తగిన చర్యలు తీసుకోవచ్చని ఎన్నికల సంఘం చెప్పింది. అయితే, ఇలాంటి ఆరోపణలను కేంద్రమంత్రి హర్దీప్ సింగ్ పూరి కొట్టిపారేశారు. భారత హోం మంత్రి ఏ జిల్లా అధికారిని లేదా సబ్ డివిజనల్ అధికారిని పిలువరు, ఒక రాష్ట్ర సీఎంతో వ్యవహరిస్తారు అని అన్నారు.

### అవి ఎగ్జిట్ పోల్స్ కావు...

# మోడీ మీడియా పోల్స్

- ఎగ్జిట్ పోల్స్ అంతా బోగస్ అని విమర్శించిన రాహుల్ గాంధీ
- మోదీ మైండ్ గేమ్ లో ఇదొక భాగమన్న కాంగ్రెస్ పార్టీ
- లోక్ సభ ఎన్నికల్లో ఎన్డీయే కూటమిదే విజయం



న్యూఢిల్లీ.... ఎగ్జిట్ పోల్స్ లో చాలావరకు లోక్ సభ ఎన్నికల్లో ఎన్డీయే కూటమిదే జయకేతనం అని పేర్కొన్నాయి. దేశవ్యాప్తంగా మళ్లీ బీజేపీదే హవా అని ఎగ్జిట్ పోల్స్ పేర్కొనడం పట్ల కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ మండిపడ్డారు. ఆ ఎగ్జిట్ పోల్స్ వాస్తవ పరిస్థితులకు చాలా దూరంగా ఉన్నాయని అన్నారు. అవి ఎగ్జిట్ పోల్స్ కాదు... మోదీ మీడియా పోల్స్ అని విమర్శించారు. నిన్న వచ్చిన ఎగ్జిట్ పోల్స్ అన్నీ మోదీ మనసు నుంచి పుట్టుకొచ్చిన ఊహాజనితాలు... అంతా కల్పితం... ఎగ్జిట్ పోల్స్ పూర్తిగా బోగస్... అంతా నాటకం అని రాహుల్ గాంధీ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఇండియా కూటమి మనో ధైర్యం తగ్గించేందుకు మోదీ ఆడుతున్న ఆట ఇది అని కాంగ్రెస్ పార్టీ ఆగ్రహం వ్యక్తం చేసింది. ఒత్తిడి పెంచే వ్యూహాలతో ప్రధాని మైండ్ గేమ్ ఆడుతున్నారని పేర్కొంది.

# డల్లాస్‌లో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

### కేసీఆర్ తన ప్రాణాలను పణంగా పెట్టి తెలంగాణ తెచ్చారు
### పదేళ్ల పాటు ముఖ్యమంత్రిగా కొనసాగి దేశంలోనే నంబర్ 1 రాష్ట్రం చేసారు
### అన్ని రంగాల్లో తెలంగాణ ఇప్పుడు ఆదర్శంగా నిలిచింది
### వేడుకలలో పాల్గొన్న మాజీ మంత్రి మల్లారెడ్డి



డల్లాస్ .. అమెరికాలోని డల్లాస్?లో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవంలో మాజీ మంత్రి మల్లారెడ్డి పాల్గొన్నారు. తెలంగాణ ఆవిర్భావానికి కారణం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. డల్లాస్ లో ఏర్పాటు చేసిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి మల్లారెడ్డి తెలంగాణ అభివృద్ధిని ప్రశంసించారు. కేసీఆర్ తన ప్రాణాలను పణంగా పెట్టి తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం వచ్చేందుకు కృషి చేశారని కొనియాడారు. రాష్ట్రం ఆవిర్భవించిన నాటి నుంచి పదేళ్ల పాటు ముఖ్యమంత్రిగా కొనసాగి తెలంగాణను దేశంలోనే నంబర్ 1 స్థానంలోకి తీసుకొచ్చారన్నారు. అన్ని రంగాల్లో తెలంగాణ ఇప్పుడు ఆదర్శంగా నిలిచిందన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా తాగు, సాగు నీటికి ఢోకాలేకుండా అనేక ప్రాజెక్టులను నిర్మించారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రతి గ్రామంలో క్రీడా మైదానం, డంపింగ్ యార్డ్, డ్రైనేజీ సిస్టం మెరుగు పరిచారన్నారు. ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును నిర్మించిన ఘనత కేసీఆర్?దే అన్నారు. ఇలా విదేశాల్లో కూడా తెలంగాణ యువతీ, యువకులతో కలిసి తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు జరుపుకోవడం తనకు చాలా సంతోషంగా ఉందన్నారు.

# రైతుల పంట రుణాల మాఫీకి రేవంత్ సర్కార్ కసరత్తు

## మహారాష్ట్ర మోడల్ను అమలు చేయాలని యోచన

హైదారబాద్ : ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు తెలంగాణ లో రైతుల పంట రుణాలు మాఫీ చేసేందుకు రేవంత్రెడ్డి సర్కార్ తీవ్రంగా కసరత్తు చేస్తోంది. రూ.2లక్షల వరకు ఉన్న రుణాలను ఆగస్టు 15న ఒకేసారి మాఫీ చేస్తామని కాంగ్రెస్ప్ర భుత్వం పదేపదే చెప్పింది. దీనికి అనుగుణంగా దేశంలో ఇతర రాష్ట్రాలు అనుసరించిన విధానాలను తెలంగాణ అధికారులు పరిశీలిస్తున్నారు..

**రైతు రుణాలు మాఫీకి మహారాష్ట్ర మోడల్..** మహారాష్ట్ర లో రూ.2 లక్షల వరకు ఉన్న రైతుల పంట రుణాలు సుమారు రూ.20 కోట్లను ఒకేసారి మాఫీ చేశారు. సహకారశాఖను నోడల్ ఏజెన్సీగా పెట్టి రైతుల పంట రుణాలను మహారాష్ట్ర సర్కార్ మాఫీ చేసింది. ఇప్పుడు తెలంగాణలోనూ ఇదే విధానాన్ని అమలు చేయాలని రేవంత్రెడ్డి సర్కార్ యోచిస్తోంది. అందులో భాగంగానే తెలంగాణ వ్యవసాయ, ఆర్థికశాఖ అధికారులు రెండురోజులపాటు మహారాష్ట్ర లో పర్యటించి రుణమాఫీ చేసిన విధానంపై అధ్యయనం చేశారు. రాజస్థాన్ లోనూ ఇదే విధానం అవలంభించారు.మహరాష్ట్రలో కోటిన్నర మంది రైతులు ఉండగా....వారిలో చాలామంది పంట రుణాలు తీసుకున్నారు. అయితే 2015 నుంచి 2019 మధ్య తీవ్ర కరవు పరిస్థితుల నేపథ్యంలో అప్పటి ఉద్ధవ్ ఠాక్రే ప్రభుత్వం పంట రుణాల మాఫీకి హామీ ఇచ్చి అమలు చేసింది.రైతులకు పెద్దగా షరతులేమీ పెట్టకుండానే ఎంత భూమి ఉన్నవారికైనా అమలు చేసింది. రైతులు తీసుకున్న పంట రుణాలు అసలు, వడ్డీ మొత్తం కలిపి రూ. 2 లక్షల వరకు మాఫీ చేసింది. దాదాపు రూ.20 వేల కోట్ల రుణాలను మహారాష్ట్ర ప్రభుత్వం ఒకేసారి మాఫీ చేసింది.

తెలంగాణలో రూ. 2 లక్షల వరకు ఉన్న పంట రుణాలను మాఫీ చేయనున్నారు. అయితే తెలంగాణ(%వశ్రీఖఅస్త్రుఖు%)లో అసలు రూ.30వేల కోట్లు ఉండగా...వడ్డీతో కలిపితే రూ.35వేల కోట్ల వరకు ఉండొచ్చునని అంచనా. అయితే కటాఫ్ తేదీని బట్టి ఈ సంఖ్య మారొచ్చని అధికారులు తెలిపారు. అయితే కేవలం భూమికి సంబంధించిన పట్టాదారు పాసుపుస్తకాలు పెట్టి తీసుకున్న అప్పులకే రుణమాఫీ వర్తింపచేయాలా లేక..బంగారం కుదవపెట్టి తీసుకున్న అప్పులకు సైతం అమలు చేయాలన్న దానిపై తర్జనభర్జనలు కొనసాగుతున్నాయి. ఇప్పటికే కేసీఆర్ సర్కార్....కోటీశ్వరులకు సైతం రైతుబంధు కింద లక్షలాది రూపాయలు ఇచ్చింది. దీనిపై చిన్న, సన్నకారు రైతుల నుంచి పెద్దఎత్తున విమర్శలు వచ్చాయి. కాబట్టి ఇప్పుడు కూడా పెద్ద రైతుల రుణాలే మాఫీ అయితే మరోసారి అలాంటి విమర్శలే వచ్చే అవకాశం ఉందన్న సమాచారం మేరకు అధికారులు ఆచితూచి వ్యవహరిస్తున్నారు. రుణమాఫీ పై లోతుగా అధ్యయనం చేస్తున్నారు.సోనియాగాంధీ ని తెలంగాణ ఇచ్చిన దేవతగా పదేపదే ప్రస్తావిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి....ఆమె పుట్టినరోజైన డిసెంబర్ 9ని కటాఫ్ తేదీగా ప్రకటించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. లేదా ముఖ్యమంత్రిగా రేవంత్రెడ్డి ప్రమాణస్వీకారం చేసిన డిసెంబర్ 7 ని రుణాల మాఫీకి కటాఫ్ తేదీగా పెట్టే అవకాశమూ లేకపోలేదు.అయితే బ్యాంకులకు రుణాలు సొమ్ము జమ చేయడం కాకుండా....రైతుల ఖాతాల్లోనే రెండు లక్షల రూపాయలు జమ చేయనున్నట్లు తెలుస్తోంది.



## కానిస్టేబుల్ కిష్టయ్య కుమార్తె పీజీ వైద్య విద్యకు రూ.24 లక్షలు సాయం అందించిన కేసీఆర్

● 2009లో తెలంగాణ కోసం ప్రాణత్యాగం చేసిన కానిస్టేబుల్ కిష్టయ్య ● సీఎం అయ్యాక కిష్టయ్య కుటుంబాన్ని ఆదుకున్న కేసీఆర్
● ఇప్పుడు పీజీ వైద్య విద్య అభ్యసించనున్న కిష్టయ్య కుమార్తె
● మరోసారి ఆర్థిక సాయం చేసిన కేసీఆర్

నాడు 2009లో తెలంగాణ ఉద్యమం ఉవ్వెత్తున ఎగిసిన సమయంలో ఆమరణదీక్షకు కూర్చున్న కేసీఆర్ ను అరెస్ట్ చేయగా, ఆ మరుసటి రోజే తెలంగాణ ఉద్యమం కోసం కిష్టయ్య అనే కానిస్టేబుల్ తుపాకీతో కాల్చుకుని ఆత్మ బలిదానం చేశాడు. కిష్టయ్య మృాతితో ఆయన కుటుంబం పెద్ద దిక్కులేక అలమటించింది. తన కుమార్తెను డాక్టర్ చేయాలన్నది కానిస్టేబుల్ కిష్టయ్య కల. వైద్య విద్య అంటే ఎంతో ఖర్చుతో కూడుకున్న వ్యవహారం.ఈ నేపథ్యంలో, 2014లో తెలంగాణ ఏర్పడ్డాక సీఎం అయిన కేసీఆర్... అమరవీరుడు కానిస్టేబుల్ కిష్టయ్య కుటుంబాన్ని ఆదుకున్నారు. కిష్టయ్య కుమార్తె ప్రియాంక ఎంబీబీఎస్ వైద్య విద్యకు సాయం అందించారు. 2021లో ఎంబీబీఎస్ పూర్తి చేసిన ప్రియాంక... హౌస్ సర్జన్ విద్యను కూడా పూర్తి చేసింది. అనంతరం కరీంనగర్ జిల్లాలోని ఓ ప్రభుత్వ ఆసుపత్రిలో కాంట్రాక్టు వైద్యురాలిగా విధుల్లో చేరింది. ప్రస్తుతం ఆమెకు వైద్య విద్యలో పీజీ చేసే అవకాశం వచ్చింది. ఈ క్రమంలో కేసీఆర్ మరోమారు కానిస్టేబుల్ కిష్టయ్య కుటుంబానికి అండగా నిలిచారు. హైదరాబాద్ నంది నగర్ లోని తన నివాసానికి వచ్చిన కిష్టయ్య కుటుంబ సభ్యులను ఆత్మీయంగా ఆహ్వానించారు. పీజీ వైద్య విద్య కోసం మెడికల్ కాలేజీలో కట్టాల్సిన రూ.24 లక్షల ఫీజు చెక్కును కానిస్టేబుల్ కిష్టయ్య కుటుంబ సభ్యులకు అందించారు. తద్వారా కేసీఆర్ తన పెద్ద మనసు చాటుకున్నారు. అంతేకాదు, వారితో కలిసి భోజనం చేశారు.ఇక, కానిస్టేబుల్ కిష్టయ్య కుమారుడు రాహుల్ ఉద్యోగం చేస్తుండగా, ఆ ఉద్యోగం వివరాలను కూడా కేసీఆర్ అడిగి తెలుసుకున్నారు.

# తెలంగాణ జిన్నా కేసీఆర్

● ఆయనకు అసెంబ్లీకి వచ్చే మొహం లేదు ● మంత్రి కోమటిరెడ్డి



తెలంగాణ బ్యూరోప్రతినిధిః ఫోన్ ట్యాపింగ్ కేసులో సంచలన విషయాలను మంత్రి కోమటిరెడ్డి వెంకట్రెడ్డి బయటపెట్టారు. ఈ కేసు విషయంలో అన్ని విషయాలు ఒక్కొక్కటిగా బయటకు వస్తుండటంతో మాజీ మంత్రి హరీశ్రావు దొంగచాటుగా గత సీఎండీ ప్రభాకర్ రావును అమెరికా వెళ్లి కలిసి వచ్చారని ఆరోపించారు. మే 26న ఎమిరేట్స్ ఫ్లైట్ నెంబర్ ఈకే 525లో హరీశ్రావును కేసీఆర్ అమెరికా పంపారని విమర్శించారు. గత సీఎండీ ప్రభాకర్కి ఎప్పుడు ఫోన్ చేసినా హాస్పిటల్లో ఉన్నానని చెప్పేవాడన్నారు.అసెంబ్లీకి వచ్చే మొహం కేసీఆర్కి లేదన్నారు. అమెరికా వెళ్లి ప్రభాకర్ రావును కలవలేదని ప్రమాణం చేయడానికి హరీష్ సిద్ధమా? అని సవాల్ విసిరారు. ఎవరికి చెప్పకుండా అమెరికా వెళ్లాల్సిన అవసరం హరీశ్రావుకి ఏమొచ్చిందని నిలదీశారు. ఎన్ని రోజులైనా కేసీఆర్ని వదిలిపెట్టేది లేదని హెచ్చరించారు. ప్రభాకర్ రావును వెంటనే వచ్చి పోలీసులకు లొంగిపోవాలని కేసీఆర్ చెప్పాలన్నారు. కేసీఆర్ కూడా తన తప్పు ఒప్పుకోవాలని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కోరారు. ఫోన్ ట్యాపింగ్ చేసిన ప్రభాకర్ రావును కలవడానికే హరీష్ అమెరికా వెళ్లారని ఆరోపణలు చేశారు. మంత్రి కోమటిరెడ్డి నివాసంలో ఆదివారం మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కోమటిరెడ్డి మాట్లాడుతూ.... ప్రభాకర్ రావు ఇండియాకు రాకుండా ఆపేందుకే హరీష్ అమెరికా వెళ్లారన్నారు. ట్యాపింగ్ చేస్తూ భార్యాభర్తల ఫోన్లు కూడా విన్నారని... ప్రభాకర్ రావు అప్రూవర్గా మారితే ఇబ్బంది అవుతుందని కేసీఆర్ భయపడుతున్నారన్నారు. కేసీఆర్కు తెలంగాణ ప్రజలపై ప్రేమ లేదని చెప్పారు. తెలంగాణ జిన్నా లాగా కేసీఆర్ మారారని ఎద్దేవా చేశారు. జిన్నా కూడా ఒకరోజు ముందే స్వాతంత్ర్య దినోత్సవాన్ని చేసుకునే వారని సెటైర్లు గుప్పించారు. కేసీఆర్ కూడా ఒకరోజు ముందే తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం చేసుకున్నారని విమర్శించారు. రాక్షస పాలన పోయిందని తెలంగాణ ప్రజలు భావిస్తున్నారన్నారు. మంత్రి పదవి రానందుకే కేసీఆర్ తెలంగాణ వాదం ఎత్తుకున్నారని దెప్పిపొడిచారు. ఉద్యమంలో కేసీఆర్ కోట్ల రూపాయలు వసూలు చేశారని విమర్శలు గుప్పించారు. ఉద్యమ సమయంలో కేసీఆర్ రాజీనామాలు చేసింది కలెక్షన్ల కోసమేనని విమర్శించారు. ఏఐసీసీ అగ్రనేత సోనియాగాంధీ లేకపోతే తెలంగాణ వచ్చేది కాదని కేసీఆర్ అసెంబ్లీలో చెప్పాలేదా అని ప్రశ్నించారు. కేసీఆర్ హయాంలో ఒక్క డీఎస్సీ కూడా ప్రకటించలేదని అన్నారు. జగన్ చేసిన మోసంతో కేసీఆర్ తెలంగాణను ఎండబెట్టారని ఆరోపణలు చేశారు. వరి వేస్తే ఉరే అని రైతులకు చెప్పి కేసీఆర్ మాత్రం వరి వేసుకున్నారని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పేర్కొన్నారు

## తెలంగాణ ప్రజలకు దశాబ్ది ఉత్సవాల శుభాకాంక్షలు తెలిపిన సోనియా గాంధీ



తెలంగాణ బ్యూరోప్రతినిధిః తెలంగాణ ప్రజలకు రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ ఛైర్పర్సన్ సోనియా గాంధీ. రాష్ట్ర ఆవిర్భావం కోసం అమరులైన వారికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజల ప్రత్యేక రాష్ట్ర కలను కాంగ్రెస్ పార్టీ నెరవేరుస్తుందని 2004లోనే కరీంనగర్లో హామీ ఇచ్చాను. అప్పట్లో దీనిపై సొంత పార్టీలోనే భిన్నాభిప్రాయాలు వచ్చాయి. చాలా మంది మా పార్టీని విడిచిపెట్టారు, కానీ తెలంగాణ ప్రజల సహనం, సంకల్పం నా కల సాకారానికి సహాయపడింది. గడిచిన పదేళ్లలో తెలంగాణ ప్రజలు నాకు ఎంతో గౌరవం, ప్రేమను ఇచ్చారు. సుభిక్షమైన, అభివృాఎద్ధి చెందిన రాష్ట్రాన్ని నిర్మించడానికి మీరు మా పార్టీకి అప్పగించిన కలలన్నీ నెరవేర్చడం నా కర్తవ్యంగా భావిస్తున్నా. తెలంగాణలో రేవంత్ రెడ్డి నేతృాఎత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం తన హామీని నెరవేర్చడంలో ఏ ఒక్క అవకాశాన్నీ వదులుకోదని మీ అందరికీ హామీ ఇస్తున్నా. తెలంగాణ పదో ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రగతి, ఉజ్వల భవిష్యత్తు కోసం మీ అందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తున్నా అని సోనియా గాంధీ అన్నారు.

# తెలంగాణ రాష్ట్ర సాధనలో ఆర్టీసీ ఉద్యోగుల పాత్ర చిరస్మరణీయం

రాష్ట్ర అవతరణ దశాబ్ది వేడుకల్లో టీజీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్



తెలంగాణ బ్యూరోప్రతినిధిః తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో ఆర్టీసీ ఉద్యోగుల పాత్ర చిరస్మరణీయమని తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ(టీజీఎస్ఆర్టీసీ) మేనేజింగ్ డైరెక్టర్ వీసీ సజ్జనర్ అన్నారు. బస్ కా పయ్యా నహీ ఛలేగా నినాదంతో చేపట్టిన సమ్మె తెలంగాణ ఉద్యమానికి ఊపిరిలూదిందని ఆయన గుర్తు చేశారు. తెలంగాణ ఉద్యమ స్ఫూర్తితోనే సంస్థలో విప్లవాత్మక మార్పులను తీసుకువచ్చినట్లు పేర్కొన్నారు. హైదరాబాద్ లోని బస్ భవన్ ప్రాంగణంలో ఆదివారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా సంస్థ ఎండీ వీసీ సజ్జనర్ హాజరై.. జాతీయ జెండాను ఆవిష్కరించారు. తెలంగాణ ఉద్యమంలో ప్రాణాలర్పించిన అమరులకు నివాళులర్పించారు. అనంతరం టీజీఎస్ఆర్టీసీ భద్రతా సిబ్బంది నుంచి గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా సజ్జనర్ మాట్లాడుతూ.. తెలంగాణ తొలి, మలి దశ ఉద్యమంలో ఎంతో మంది అమరులయ్యారని, రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా టీజీఎస్ఆర్టీసీ కుటుంబం తరఫున అమరులకు ఘన నివాళులర్పిస్తున్నామని అన్నారు. ఆర్టీసీ ఉద్యోగులు 2011లో 29 రోజులపాటు మేము సైతం అంటూ సకల జనుల సమ్మెను కొనసాగించారు. దేశ చరిత్రలో జరిగిన అతి పెద్ద సమ్మెల్లో సకల జనుల సమ్మె ఒకటిగా నిలిచింది. ఈ సమ్మెలో పెద్ద ఎత్తున 56,604 మంది ఆర్టీసీ ఉద్యోగులు పాల్గొని స్వరాష్ట్ర సాధనకు నిర్విరామంగా కృాఎషి చేశారు. తెలంగాణ ఉద్యమంలో ఆర్టీసీ ఉద్యోగుల పాత్ర చరిత్రలో నిలిచిపోయింది. అని అన్నారు. మహాలక్ష్మి-మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్య పథకాన్ని ప్రభుత్వం ప్రకటించిన 48 గంటల్లోనే అమలు చేశామని, ఆర్టీసీ ఉద్యోగులు ఉద్యమ స్ఫూర్తితో పని చేస్తుండటం వల్లే మహాలక్ష్మి విజయవంతంగా అమలవుతోందన్నారు. మహాలక్ష్మి పథక అమలుకు ముందు ప్రతి రోజు సగటున 45 లక్షల మంది ప్రయాణిస్తే.. ప్రస్తుతం రోజుకి సగటున 55 లక్షల మంది టీజీఎస్ఆర్టీసీ బస్సుల్లో రాకపోకలు సాగిస్తున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో దాదాపు 7 ఏళ్లకుపైగా పెండింగ్ లో ఉన్న 2017 వేతన సవరణను చేసి.. ఉద్యోగులకు 21 శాతం ఫిట్ మెంట్ ను సంస్థ ప్రకటించిందన్నారు. పెండింగ్ లో ఉన్న 9 డీఏలను మంజూరు చేశామని చెప్పారు. గత రెండేళ్లలో 1500 కొత్త డీజిల్ బస్సులను కొనుగోలు చేసి అందుబాటులోకి తీసుకువచ్చామని వివరించారు. మహాలక్ష్మి పథకంతో పెరిగిన రద్దీకి అనుగుణంగా మరో 2000 కొత్త డీజిల్, 990 ఎలక్ట్రిక్ బస్సులను దశల వారిగా వాడకంలోకి తీసుకురావాలని యాజమాన్యం నిర్ణయించిందని తెలిపారు. డీజిల్, ఎలక్ట్రిక్ బస్సులను కలుపుకుని మొత్తంగా 2990 కొత్త బస్సులు త్వరలోనే అందుబాటులోకి వస్తాయన్నారు. కొత్త బస్సులకు అనుగుణంగా 3 వేల ఉద్యోగాలను భర్తీ చేయాలని టీజీఎస్ఆర్టీసీ యాజమాన్యం నిర్ణయించిందని తెలిపారు. ప్రభుత్వ అనుమతితో వాటిని వీలైనంత త్వరగా భర్తీ చేస్తామని వెల్లడించారు. తెలంగాణ రాష్ట్ర అవరతణ వేడుకల్లో టీజీఎస్ఆర్టీసీ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ డాక్టర్ రవిందర్, ఫైనాన్స్ అడ్వజర్ విజయ పుష్ప, సీఈఐటీ రాజశేఖర్, సీటీఎం(కమర్షియల్) శ్రీధర్, సీపీఎం ఉషాదేవి, సీసీవోఎస్ విజయభాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రజలకు మోడీ, రాహుల్ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు

● గొప్ప చరిత్ర, విశిష్ట సంస్కృతి తెలంగాణ సొంతమన్న మోడీ
● ప్రజా తెలంగాణ దార్శనికతకు కాంగ్రెస్ కట్టుబడి ఉందన్న రాహుల్ గాంధీ



తెలంగాణ బ్యూరోప్రతినిధిః తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం, పదేళ్ల తెలంగాణ వేడుకల వేళ ప్రధాని నరేంద్ర మోదీ రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ సోదరసోదరీమణులకు రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు అంటూ ట్వీట్ చేశారు. దేశాభివృాఎద్ధిలో తెలంగాణ అందించిన సహకారం ప్రతీ భారతీయుడికీ గర్వకారణమని చెప్పారు. గొప్ప చరిత్ర, విశిష్టమైన సంస్కృాఎతి తెలంగాణ ప్రత్యేకత అని కొనియాడారు. రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్ర అభివృాఎద్ధికి నిరంతరం కృాఎషి చేస్తామని మోదీ హామీ ఇచ్చారు.

**తెలంగాణ అమరులకు నివాళులు : రాహుల్**

ప్రత్యేక రాష్ట్రం కోసం ప్రాణాలు అర్పించిన తెలంగాణ అమరవీరులకు రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా రాహుల్ గాంధీ నివాళులు అర్పించారు. సమానత్వం, సమ న్యాయం, సాధికారత.. ప్రజా తెలంగాణ దార్శనికతకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని వివరించారు. తెలంగాణ ప్రజలకు రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు అంటూ రాహుల్ గాంధీ ట్వీట్ చేశారు.

# ప్రతిపక్షంలో కూర్చున్నా.. కేసీఆర్‌కు జ్ఞానోదయం కలగలేదు

సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ



తెలంగాణ బ్యూరోప్రతినిధి: ప్రతి క్షంలో కూర్చున్నా కూడా తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్కి జ్ఞానోదయం కలగలేదని సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ విమర్శించారు. ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన తరువాత ఆరు నెలలు కేబినెట్ ప్రకటించని సీఎం దేశంలో కేసీఆర్ తప్ప ఎవరు లేరని ఎద్దేవా చేశారు. అహంభావంతో కేసీఆర్ పరిపాలన చేశాశారని, అందుకే ఈ సారి ప్రజలు రేవంత్ రెడ్డికి పట్టం కట్టారన్నారు. గతంలో జరిగిన తప్పులను గుర్తించి.. తెలంగాణ అభివృాఎద్ధి కోసం రేవంత్ రెడ్డి పని చేయాలని నారాయణ పేర్కొన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకుని గన్ పార్క్ వద్ద అమరవీరుల స్థూపానికి నారాయణ నివాళులర్పించారు. గన్ పార్క్ వద్ద సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ మాట్లాడుతూ తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు ప్రభుత్వం ఘనంగా నిర్వహించింది. ఎంతో మంది విద్యార్థుల ప్రాణ త్యాగాల వల్లే తెలంగాణ వచ్చింది. ఒక్కరో ఇద్దరో కష్టపడితేనే తెలంగాణ రాష్ట్రం సాధ్యం కాలేదు. ఎంతో మంది అమరవీరుల త్యాగాలతో తెలంగాణ ఏర్పడింది. తెలంగాణ సాధనలో కేసీఆర్ పాత్ర కూడా ఉంది. ప్రజల మనోభావాలు ఉన్నా కూడా తెలంగాణ పేటెంట్ రైట్స్ మొత్తం కేసీఆర్కే పోయింది. తెలంగాణ పేరుతో రాజకీయ పార్టీ పెట్టి పదేళ్లు కేసీఆర్ పాలించారు. సరైన పద్ధతిలో కేసీఆర్ పరిపాలన అందించలేకపోయారు. నీరు, విధులు, నియామకాలు అందించడంలో విఫలమయ్యారు. తెలంగాణను అభివృాఎద్ధి చేస్తానన్న కేసీఆర్.. తన కుటుంబ సభ్యులను మాత్రం బాగానే అభివృాఎద్ధి చేసుకున్నారు అని అన్నారు. కేసీఆర్ అవినీతికి కాళేశ్వరం పరాకాష్ట. ప్రతి పక్షంలో కూర్చున్నా కూడా కేసీఆర్కి జ్ఞానోదయం కలగలేదు. ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన తరువాత ఆరు నెలలు కేబినెట్ ప్రకటించని సీఎం దేశంలో కేసీఆర్ తప్ప ఎవరు లేరు. ఆ ఆరు నెలలు ఫామ్ హౌస్లో పడుకుని కేబినెట్ ఏర్పాటు చేయలేదు. అహంభావంతో కేసీఆర్ పరిపాలన చేశారు. అందుకే ఈసారి ప్రజలు రేవంత్ రెడ్డికి పట్టం కట్టారు. రేవంత్ రెడ్డి ఉత్సాహవంతులు. కేంద్ర పార్టీ సపోర్ట్ కూడా ఆయనకు ఉంది. గతంలో జరిగిన తప్పులను గుర్తించి తెలంగాణ అభివృాఎద్ధి కోసం రేవంత్ పని చేయాలి. అనవసరమైన గిల్లి కజ్జాలు పెట్టుకుంటే టైం వేస్ట్ తప్ప.. ఉపయోగం ఉండదని రేవంత్ గమనించాలి. అభివృాఎద్ధిలో ఒక్కడివే కాకుండా అందరినీ కలుపుకుని పోవాలి. అందరినీ కలుపుకుని పోతేనే తెలంగాణ అభివృాఎద్ధి చెందుతుంది. అందుకు కమ్యూనిస్టు పార్టీ కూడా సహకరిస్తుంది అని నారాయణ తెలిపారు.

## తెలంగాణ ప్రజలకు రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు



తెలంగాణ బ్యూరోప్రతినిధి: తెలంగాణ ప్రజలందరికీ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్. బీఆర్ఎస్ శ్రేణులు, ప్రజలు దశాబ్ది ఉత్సవాలను పండగ వాతావరణంలో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఛత్తీస్గఢ్ రాష్ట్ర అవతరణ సందర్భంగా అక్కడ మూడ్రోజులు పండగ నిర్వహించారని, కానీ పది సంవత్సరాల వేడుకలను ఇక్కడ ఒక్క రోజుకు పరిమితం చేయడంపై మండిపడ్డారు. సీఎం రేవంత్ రెడ్డికి పరిపక్వత, అవగాహన లేదని, తెలంగాణ ఏర్పాటు వెనక ఉన్న చరిత్ర, త్యాగాల గురించి ఆయనకు తెలియదన్నారు. రేవంత్ రెడ్డి జాక్ పాట్ ముఖ్యమంత్రి అన్నారు. ఇవాళ ఉదయం రేవంత్ రెడ్డి పెట్టిన మెసేజ్లో కనీసం జై తెలంగాణ అనలేదని, అలాంటి వ్యక్తికి కేసీఆర్, తెలంగాణ గురించి మాట్లాడే అర్హత లేదన్నారు.

## మహబూబ్‌నగర్ ఎమ్మెల్సీ బీఆర్ఎస్ వశం

● కాంగ్రెస్ అభ్యర్థి పై 111 ఓట్ల తెడాతో నవీన్ రెడ్డి గెలుపు
● మార్చి 28న ఈ ఉప ఎన్నిక జరగగా .. ఏప్రిల్ 2న ఫలితం వెలువడాల్సి ఉంది
● లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో వాయిదా వేయడంతో ఆదివారం కౌంటింగ్ పూర్తి.. ఫలితం వెల్లడి



తెలంగాణ బ్యూరోప్రతినిధి: మహబూబ్ నగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఉప ఎన్నికలో బీఆర్ఎస్ విజయం సాధించింది. ఆ పార్టీ అభ్యర్థి ఎం.నవీన్ రెడ్డి గెలుపొందారు. కాంగ్రెస్ అభ్యర్థి మన్నె జీవన్ రెడ్డిపై 111 ఓట్ల తేడాతో విజయం సాధించారు. ఎన్ నవీన్ రెడ్డికి763 ఓట్లు, మన్నే జీవన్ రెడ్డి కి 652 ఓట్లు పడ్డాయి. దీంతో ఈ సీటును బీఆర్ఎస్ గెలుపొందింది. కాగా మహబూబ్నగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీగా ఉన్న కసిరెడ్డి నారాయణరెడ్డి తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కల్వకుర్తి నుంచి కాంగ్రెస్ ఎమ్మెల్యేగా గెలుపొందారు. దీంతో ఎమ్మెల్సీ పదవికి ఆయన రాజీనామా చేయడంతో అక్కడ ఉప ఎన్నిక అనివార్యమైన విషయం తెలిసిందే. కాగా కాంగ్రెస్, బీఆర్ఎస్ ఈ ఎన్నికను ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న విషయం తెలిసిందే. కాంగ్రెస్ తరవున మన్నె జీవరెడ్డి, బీఆర్ఎస్ తరవున నవీన్ కుమార్ రెడ్డి, స్వతంత్ర అభ్యర్థిగా సుదర్శన్గౌడ్ ప్రధాన అభ్యర్థులుగా పోటీ పడ్డారు. ఈ ఎమ్మెల్సీ స్థానం పరిధిలో మొత్తం 1,439 మంది ఓటర్లు ఉండగా 1,437 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. మార్చి 28న ఈ ఉప ఎన్నిక జరగగా ఏప్రిల్ 2న ఫలితం వెలువడాల్సి ఉంది. అయితే లోక్సభ ఎన్నికల నేపథ్యంలో వాయిదా వేయడంతో నేడు (ఆదివారం) కౌంటింగ్ను నిర్వహించారు.

# బీసీ రాజ్యాధికారం కోసం కొత్త పార్టీ రావాలి




● అగ్రకులాల పార్టీలో పని చేసినంత కాలం రాజ్యాధికారం చేతికి రాదు ● బీసీ ఎస్సీ ఎస్టీ అన్ని వర్గాలతోనే సమాజానికి మేలు ● తెలంగాణ వచ్చిన తర్వాత బీసీ రిజర్వేషన్లు తగ్గాయి ● అగ్రకులాల పార్టీలో బీసీలు ఉండకూడదు ● సామాజిక ప్రజాస్వామ్య జేఏసీ నాయకులు కోలా జనార్ధన్ ● బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య, జస్ట్ చంద్రకుమార్, ప్రొఫెసర్ గాలి వినోద్ కుమార్,

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: బీసీలకు రాజ్యాధికారంతోనే అన్ని సమస్యలు తొలగిపోతాయని రాజ్యసభ సభ్యుడు బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్ కృాఎష్ణయ్య అన్నారు.

ఆదివారం సామాజిక ప్రజాస్వామ్య జేఏసీ నాయకులు కోలా జనార్దన్ ఆధ్వర్యంలో కోటిలో బీసీ సాధికారత భవన్ లో రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పలువురు తెలంగాణ ఉద్యమకారులను ఘనంగా సన్మానించారు. ఈ సమావేశానికి రాజ్యసభ సభ్యులు బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్ కృాఎష్ణయ్య హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం సిద్ధించిన తర్వాత బీసీలను ఉద్యోగాల్లో స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లు తగ్గించారని అన్నారు గతంలో బీసీ ఎస్సీ ఎస్టీ పోరాటం చేసినందుకే విద్యారంగంలో సంక్షేమ రంగంలో కొంతమేర వాటా దక్కిందన్నారు ప్రస్తుత పరిస్థితుల్లో గతంలో పనిచేసిన బహుజనులను పక్కనపెట్టి సీఎం రేవంత్ రెడ్డి సొంత సామాజిక వర్గానికి చెందిన వారికి పెద్దపీట వేస్తున్నారని ఆరోపించారు. మాస్టర్ జి

బహుజనుల సొంత స్తిత్వంతోనే రాజ్యాధికారం సాధ్యమవుతుందని పలువురు సామాజికవేత్తలు ఉద్యమకారులు ఉద్ఘాటించారు.విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ చంద్రకుమార్ మాట్లాడుతూ అనాది నుండి అగ్రకులాలు బీసీలకు అన్యాయం చేస్తూనే ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మాజీ రాజ్యసభ సభ్యుడు సీనియర్ జర్నలిస్ట్ జర్నలిస్టు రాపోలు ఆనంద్ భాస్కర్ మాట్లాడుతూ హైదరాబాద్ ను కేంద్రపాలిత ప్రాంతం చేయడానికి కేంద్ర ప్రభుత్వం కుట్ర పన్నుతుందన్నారు. సౌత్ ఇండియా జెఏసి చైర్మన్ గాలి వినోద్ కుమార్ మాట్లాడుతూ బీసీలు సొంత రాజకీయ పార్టీ ద్వారానే ఎన్నికల్లో పోటీ చేసి తమ సత్తా నిరూపించుకోవాలని సూచించారు. బహుజనులు సొంతంగానే రాజకీయంగా ఎదిగినప్పుడే రాజ్యాధికారం సాధ్యమవుతుందని అన్నారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కోలా జనార్దన్ మాట్లాడుతూ సమాజంలో అన్ని ఉద్యమాలకు సారధ్యమైన నాయకులు బీసీలేనని రాజ్యాధికారం విషయం వచ్చేసరికి అవకాశం కల్పించకపోవడం దురదృాఎష్టకరమన్నారు.

తాము బీసీలను రాజ్యాధికార దిశగా తీసుకెళ్ళేందుకు సరికొత్త ఉద్యమానికి శ్రీకారం చుట్టినట్లు ప్రకటించారు.

అగ్రకులాల పార్టీలో బీసీ నేతలు ఎవరు ఉండకూడదని ఈ సందర్భంగా రాజ్యసభ సభ్యులు ఆర్ కృాఎష్ణయ్య, మాజీ రాజ్యసభ సభ్యులు రాపోలు ఆనంద్ భాస్కర్ కాళ్లు మొక్కి వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా గాయకుడు గద్దర్ కుమార్తె వెన్నెల, సోషల్ జస్టిస్ పార్టీ అధ్యక్షులు చామకూర రాజు, కోఆర్డినేటర్ కెవి గౌడ్, జై స్వరాజ్ పార్టీ అధ్యక్షులు కాసాని శ్రీనివాస్, సీనియర్ జర్నలిస్ట్ పల్లె రవికుమార్ గౌడ్, బీసీ సంఘం నాయకులు బుద్ధ సత్యం, గుజ్జ కృాఎష్ణ, నాగుల శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వీవర్ సెల్ ప్రధాన కార్యదర్శి గంజి శ్రీనివాస్ నేత, కొమరం భీమ్ స్మారక సమితి అధ్యక్షులు గల్ఫ్ తెలంగాణ ప్రవాస భారతీయుల సంక్షేమ సంఘం అధ్యక్షులు రుద్రశంకర్, కే వీరమని, కే శ్రీనివాస్, నరసన్న, జింక అశోక్, బి సింగరాయ గౌడ్, ఎం కోదండ స్వామి, జి దయానంద్, పాలకూరి రాజు, కే ప్రజ్యోత్ కుమార్, డాక్టర్ అశోక్ పోశం, నరసింహ గ్యార శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ కోసం తెగించి పోరాటం చేసాం



తెలంగాణ బ్యూరోప్రతినిధి: తెలంగాణ ఆవిర్భావం దశాబ్ది వేడుకల సందర్భంగా రాష్ట్ర ప్రజలకు బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు శుభాకాంక్షలు తెలిపారు. అరవై ఏండ్ల గోసకు, సుదీర్ఘ పోరాటాలకు, అమరుల త్యాగాలకు ఫలితం సాధించిన రోజు అని చెప్పారు. సబ్బండ వర్గాల ప్రజలు ఏకమై గొంతెత్తగా, తెలంగాణ వచ్చుడో, కేసీఆర్ సచ్చుడో అని తెగించి కొట్లడగా.. స్వరాష్ట్రం సాధించిన రోజని తెలిపారు. తెచ్చుకున్న తెలంగాణను అభివృాఎద్ధి, సంక్షేమంలో అనతి కాలంలోనే అగ్రస్థానానికి చేర్చిన ఘనత బీఆర్ఎస్ పార్టీదని ఎక్స్ వేదికగా వెల్లడించారు. ఆర్థిక క్రమశిక్షణతో అభివృాఎద్ధి చేసి శభాష్ తెలంగాణ అని దేశం మెచ్చుకునేలా చేసిందన్నారు. దశాబ్దిలో శతాబ్దకాల అభివృాఎద్ధిని చేసుకొని, అభివృాఎద్ధి సంక్షేమంలో తెలంగాణను దేశానికి రోల్ మోడల్గా బీఆర్ఎస్ పార్టీ నిలిపిందని చెప్పారు.

# తెలంగాణ చిహ్నంలో చార్మినార్‌ను తొలగించే ధైర్యం ఉందా?

● రాష్ట్ర చిహ్నంలో అమరవీరుల స్థూపాన్ని పెట్టడాన్ని స్వాగతిస్తున్నట్లు వెల్లడి ● రాష్ట్ర చిహ్నంలో కాకతీయ కళాతోరణం ఉండాల్సిందేనని స్పష్టీకరణ ● బలిదేవతకు రేవంత్ రెడ్డి భక్తుడిగా మారిపోయారని ఎద్దేవా
● బీజేపీ మద్దతుతోనే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని గుర్తుంచుకోవాలన్న మహేశ్వర్ రెడ్డి




తెలంగాణ చిహ్నంలో చార్మినార్ను తొలగించే ధైర్యం ఉందా?: బీజేపీ శాసనసభాపక్ష నేత మహేశ్వర్ రెడ్డి తెలంగాణ చిహ్నంలో చార్మినార్ను తొలగించే దమ్ము, ధైర్యం ఉన్నాయా? అని బీజేపీ శాసనసభా పక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి సవాల్ చేశారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్ర చిహ్నంలో అమరవీరుల స్థూపాన్ని పెట్టడాన్ని స్వాగతిస్తున్నామన్నారు. తెలంగాణలో బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ముస్లిం పాలకుల చిహ్నాలు, ఆనవాళ్లను తొలగిస్తామని హెచ్చరించారు.రాష్ట్ర చిహ్నంలో కాకతీయ కళాతోరణం ఉండాల్సిందేనని తేల్చి చెప్పారు. తెలంగాణ ఉద్యమకారులకు రూ.25 వేలు ఇస్తామని చెప్పారని... ఎప్పుడు ఇస్తారో చెప్పాలని నిలదీశారు.

బలిదేవతకు రేవంత్ రెడ్డి భక్తుడిగా మారిపోయారని ఎద్దేవా చేశారు. బీజేపీ మద్దతుతోనే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని గుర్తుంచుకోవాలన్నారు. తెలంగాణ దశాబ్ది వేడుకలకు బీజేపీ నేతలను పిలిస్తే బాగుండేదన్నారు.

సూర్య
features@suryaa.com
కలర్స్
LIFE IS A RAINBOW
సూర్య
విజయవాడ
సోమవారం
3 జూన్ 2024





# తెలంగాణ రాష్ట్ర గీతం

# జయ జయహే తెలంగాణ



నాలుగు కోట్ల ప్రజల హృదయాలు ఆనందంతో ఉప్పొంగే పర్వదినం. తెలంగాణ అస్తిత్వానికి, ఆత్మగౌరవానికి పట్టాభిషేకం జరిగి దశబ్ద కాలం పూర్తయింది. రాష్ట్ర సాధన కోసం ప్రాణాలర్పించిన అమరులకు నివాళులర్పించారు. తెలంగాణ వచ్చి పదిహేను లేనప్పటికీ ఇప్పటివరకు రాష్ట్ర గీతం లేదు. ఉద్యమ కాలంలో ఉవ్వెత్తున స్ఫూర్తిని రగిలించిన జయ జయహే తెలంగాణ జననీ జయకేతనం... గేయమే రాష్ట్ర అధికార గీతంగా ప్రకటించింది. తెలంగాణ ఉద్యమ సమయంలో ఉద్యమకారుల నుండి మొదలు తెలంగాణ ప్రాంతంలోని ప్రతి పాఠశాల కళాశాలలో ఈ పాటను తెలంగాణ రాష్ట్ర గీతంగా అనధికారికంగా పాడారు. తెలంగాణ రాష్ట్రం తరువాత రాష్ట్ర గీతంగా సహజ కవి అందెశ్రీ రచించిన జయ జయహే తెలంగాణ ఉంటుందని ప్రజలు విశ్వసించారు. గత ప్రభుత్వం ఎలాంటి రాష్ట్ర గీతంను ప్రకటించలేదు. ఇటీవల కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ప్రజల ఆకాంక్షల మేరకు పదేళ్ల తెలంగాణ పండగ సందర్భంగా జయ జయహే తెలంగాణగీతాన్ని రాష్ట్ర అధికారిక గీతంగా ప్రకటించారు. ఇది సాంస్కృతిక పునర్జీవనానికి తొలి అడుగని చెప్పాలి.

### ■ అంగరంగ వైభవంగా తెలంగాణ పదేండ్ల పండగ ■ అమరులకు ఘన నివాళులు ■ రాష్ట్ర గీతాన్ని ఆవిష్కరించిన సీఎం రేవంత్ రెడ్డి ■ హాజరైన మంత్రులు, అధికారులు, ఉద్యమకారులు

తెలంగాణ ఆవిర్భావ వేడుకలు పరేడ్ గ్రౌండ్ లో అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర గీతాన్ని ఆవిష్కరించారు. తెలంగాణ రాష్ట్ర గీతం ప్రముఖ కవి అందెశ్రీ రచించగా స్టార్ మ్యూజిక్ డైరెక్టర్ ఎంఎం కీరవాణి కంపోజ్ చేశారు. సింగర్ రేవంత్, హారికా నారాయణ పాడారు. పరేడ్ అనంతరం రేవంత్ రెడ్డి జెండా ఆవిష్కరించారు.. ఆ తర్వాత తెలంగాణ రాష్ట్ర గీతం జయ జయహే తెలంగాణ లాంచ్ చేశారు. ఈ సందర్భంగా పరేడ్ గ్రౌండ్ మొత్తం చప్పట్ల, జై తెలంగాణ అంటూ మారో మోగింది. ఈ సందర్భంగా గీత రచయిత అందెశ్రీ, సంగీత దర్శకుడు కిరవాణి కూడా పాల్గొన్నారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సం సందర్భంగా రాష్ట్ర గీతాన్ని ప్రభుత్వం ఆవిష్కరించింది. పరేడ్ గ్రౌండ్స్లో జరిగిన అవతరణ వేడుకల్లో సీఎం రేవంత్ రెడ్డి పాటను ఆవిష్కరించారు. రాష్ట్ర గీతాన్ని ప్రజలకు అంకితం చేశారు. అయితే రచయిత అందెశ్రీ రాసిన ఈ పాటకు కీరవాణి సంగీతం అందించిన విషయం తెలిసిందే. పాట విడుదల సందర్భంగా అందెశ్రీ భావోద్వేగానికి గురయ్యారు. 2 నిమిషాల 32 సెకన్ల నిడివితో ఉన్న జయ జయహే తెలంగాణ సాంగ్ను రిలీజ్ చేశారు. అయితే ప్రస్తుతం జయజయహే తెలంగాణ న్యూ వెర్షన్ పాటకు సంబంధించి వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. తెలంగాణ ఉద్యమానికి ఊపునిచ్చి, ఉత్తేజం రగిల్చిన జయ జయహే తెలంగాణ జననీ జయకేతనం పాటను తెలంగాణ రాష్ట్ర గీతంగా రాష్ట్ర కేబినెట్ ఆమోదం తెలిపింది.

## అందెశ్రీ నేపథ్యం

తెలంగాణ రాష్ట్ర గీతం జయజయహే తెలంగాణ జననీ జయకేతనం అనే పాటను వరంగల్ జిల్లాకు చెందిన తెలుగు కవి, సినీగేయ రచయిత అందెశ్రీ రాశారు. ప్రజాకవి, ప్రకృతి కవిగా సుప్రసిద్ధుడైన అందెశ్రీ వరంగల్ జిల్లా జనగామ వద్ద ఉన్న రేబర్తి అనే గ్రామంలో జూలై 18, 1961లో జన్మించారు. ఈయన అసలు పేరు అందె ఎల్లయ్య. గొర్రెల కాపరిగా పనిచేసిన ఈయనను శృంగేరి మఠానికి సంబంధించిన స్వామీ శంకర్ మహారాజ్ అందెశ్రీ పాడుతుండగా విని చేరదీశాడు. రాష్ట్రవ్యాప్తంగా అందెశ్రీ పాటలు ప్రసిద్ధం. నారాయణ మూర్తి నటించిన విప్లవాత్మక సినిమాల విజయం వెనక అందెశ్రీ పాటలున్నాయి. 2006లో గంగ సినిమాకు గాను నంది పురస్కారాన్ని అందుకున్నారు. బతుకమ్మ సినిమా కోసం ఈయన సంభాషణలు రాశారు. కాకతీయ విశ్వవిద్యాలయం అందెశ్రీని గౌరవ డాక్టరేట్తో సత్కరించింది.

### ట్యాంక్‌బండ్‌పై 5 వేల మంది ట్రైనీ పోలీసులతో ఫ్లాగ్వాక్



సీఎం రేవంత్‌రెడ్డి, గవర్నర్ రాధాకృష్ణన్ తదితరులు ట్యాంక్ బండ్‌పై ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలిస్తున్నారు. తెలంగాణ సంస్కృతిని చాటి చెప్పే 17 కళలను ప్రదర్శనకు ఉంచారు. మరికాసేపట్లో ట్యాంక్‌బండ్‌పై 5 వేల మంది ట్రైనీ పోలీసులతో ఫ్లాగ్వాక్ నిర్వహించనున్నారు. జయ జయహే తెలంగాణ రాష్ట్ర గీతానికి ఫ్లాగ్ వాక్ చేయనున్నారు. పదేళ్ల పండుగను చూడటానికి తరలివచ్చిన ప్రజలతో ట్యాంక్బండ్ జనసంద్రంగా మారింది.

## సోనియా గాంధీ తెలంగాణ ప్రజలకు శుభాకాంక్షలు

తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుక సందర్భంగా కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధి సందేశాన్ని ప్రదర్శించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల సమయంలో తెలంగాణ ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీ హామీలు ప్రతి ఒక్కటీ అమలు అవుతాయని మరోసారి హామీ ఇచ్చారు. ప్రతిపక్ష పార్టీలు ఎన్ని కుట్రలు పన్నినా ప్రభుత్వం పై ఎంత ఒత్తిడి తెచ్చినా ప్రజలకు తమను నమ్మి అధికారాన్ని అప్పజెప్పినందుకు తెలంగా అభివృద్ధికి కట్టుబడి ఉంటామని ఈ సందర్భంగా మాట్లాడారు. రాష్ట్రంలో రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ సత్తా చాటుతుందని ప్రజలకు సుపరిపాలన అందిస్తామని అన్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం ఎంతో మంది పోరాడి తమ ప్రాణాలు త్యాగం చేశారని వారి త్యాగాలు తెలంగాణ ప్రజలు ఎప్పటికీ మర్చిపోలేరని అన్నారు. తెలంగాణ బానిసత్వం సహించబోదని అన్నారు.

“ జయ జయహే తెలంగాణ జననీ జయకేతనం
ముక్కోటి గొంతుకలు ఒక్కటైన చేతనం
తరతరాల చరిత గల తల్లీ నీరాజనం
పద పదాన పిల్లలు ప్రణ మిల్లిన శుభ తరుణం
జై తెలంగాణ.. జై జై తెలంగాణ..
జై తెలంగాణ.. జై జై తెలంగాణ
జానపదా జనజీవన జవలీలు జాలువార
కవి గాయక వైతాళిక కళలా మంజీరాలు
జాతిని జాగృత పరిచే గీతాల జన జాతర
అనునిత్యము నీ గానం అమ్మ నీవే మా ప్రాణం
జై తెలంగాణ.. జై జై తెలంగాణ..
జై తెలంగాణ.. జై జై తెలంగాణ
గోదావరి కృష్ణమ్మలు.. తల్లి నిన్ను తడపంగా
పచ్చని మా నేలల్లో పసిడిసిరులు పండ గా
సుఖ శాంతుల తెలంగాణ సుభిక్షంగా ఉండాలి
ప్రతి దినమది తెలంగాణ ప్రజల కలలు పండాలి
జై తెలంగాణ.. జై జై తెలంగాణ..
జై తెలంగాణ.. జై జై తెలంగాణ ”

## తెలంగాణ చరిత్ర, సంస్కృతిని చాటిచెప్పేలా

రాష్ట్రంలోని పలు ప్రాంతాల నుంచి తరలివచ్చిన కళాకారులు, తెలంగాణ చరిత్ర, సంస్కృతిని చాటిచెప్పేలా 17 కళలను ప్రదర్శించారు. ఈ క్రమంలోనే డప్పు కళాకారులతో కలిసి ముఖ్యమంత్రి రేవంతడ్డి సైతం డప్పు కొట్టి, వారిలో ఉత్సాహం నింపారు. మరోవైపు ఐదు వేల మంది ట్రైనీ పోలీసులతో ఫ్లాగ్ వాక్ ఏర్పాటు చేశారు. ప్రత్యేక కార్యక్రమాలను వీక్షించేందుకు నగరవాసులు భారీగా తరలి రావడంతో ట్యాంక్బండ్ పరిసరాలు జనసంద్రంగా మారాయి. దీంతో అటు వైపు వచ్చే వాహనాలను పోలీసులు దారి మళ్లిస్తున్నారు.

### పోలీసులకు సెంట్రల్ మెడల్స్

తెలంగాణ దశాబ్ది ఉత్సవాల ముగింపు సంబురాల్లో రాష్ట్ర పోలీసులకు ప్రభుత్వం సెంట్రల్ మెడల్స్ను అందజేసింది. అందులో భాగంగా మొత్తం 22 మందికి పతకాలను అందజేసింది. ఇందులో 2021 స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రకటించిన ఇండియన్ పోలీస్ సర్వీస్ ఫర్ మెరిటోరియస్ సర్వీస్ పతకాలను 08 మందికి, ఒకరికి పోలీస్ ప్రెసిడెంట్ అవార్డు అందజేశారు. 2022 సంవత్సర స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఇద్దరికి ప్రెసిడెంట్ పోలీస్ మెడల్, మరో ఇద్దరు హోం గార్డులకు సైతం ప్రెసిడెంట్ పోలీస్ మెడల్ అందజేశారు. 2022 గణతంత్ర దినోత్సవ సందర్భంగా ప్రకటించిన వాటిల్లో ఇద్దరికి పోలీస్ ప్రెసిడెంట్ మెడల్, మరో ఏడుగురికి ఇండియన్ పోలీస్ మెడల్ ఫర్ మెరిటోరియస్ సర్వీస్ పతకాలను అందజేశారు



## భావోద్వేగానికి గురైన అందెశ్రీ

పదేళ్ల నిరీక్షణ తర్వాత అందెశ్రీ రాసిన జయ జయహే తెలంగాణ పాట తెలంగాణ రాష్ట్ర గీతంగా పభుత్వం ఆమోద ముద్ర వేసింది. చాలా సంవత్సరాల తర్వాత ఆయన రాసిన పాటకు గుర్తింపు రావడంతో పరేడ్ గ్రౌండ్లో గీతం వింటూ అందెశ్రీ భావోద్వేగానికిగురై కన్నీళ్లు పెట్టుకున్నారు. సుఖశాంతుల తెలంగాణ సుభిక్షంగా ఉండాలని అంటూ వస్తున్న పాట వింటూ అందెశ్రీ కంట కన్నీటితో ఆలకిస్తూ భావోద్వేగం చెందారు. గీతాన్ని వింటున్నంత సేపు ఆయన కళ్లలో కన్నీరు ఆగలేదు.


**విద్య వెంకట్, తెలంగాణ బ్యూరో**
**9391618181**



### డప్పు వాయించిన సీఎం రేవంత్ రెడ్డి



తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో భాగంగా ట్యాంక్బండ్పై పదేళ్ల పండుగ పేరుతో నిర్వహించిన సంబురాలు అంబరాన్నంటాయి. ముందుగా ట్యాంక్బండ్ వద్దనున్న అంబేడ్కర్ విగ్రహానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా రాష్ట్ర గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ హాజరయ్యారు. ఆయనతో కలిసి సీఎం సహా రాష్ట్ర మంత్రులు, సీఎస్ శాంతి కుమారి తదితరులు ట్యాంక్బండ్పై ఏర్పాటు చేసిన వివిధ స్టాళ్లను పరిశీలించారు.



## నేను ఎవరికి ఎక్కువగా సలహాలు ఇవ్వను

ఓ బౌలర్గా సహచర ఆటగాళ్లకు అతిగా సలహాలు ఇవ్వనని, వారికున్న అనుమానాలను తీర్చే ప్రయత్నమే చేస్తానని టీమిండియా స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా తెలిపాడు. టీ20 ప్రపంచకప్ 2024 నేపథ్యంలో మీడియాతో మాట్లాడిన జస్ప్రీత్ బుమ్రాను.. పెద్దగా అనుభవం లేని సిరాజ్, అర్ష్దీప్ సింగ్ వంటి బౌలర్లకు సలహాలు ఇస్తారా? అని ప్రశ్నించగా ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు.'ఎవరికైనా సరే అతిగా చెప్పడం చేయకూడదు. నా కెరీర్లో నేర్చుకున్న విషయం ఇదే. సాయం కోసం మన వద్దకు వచ్చేవారిని.. వారికున్న అనుమానాలు అడిగేందుకు అవకాశం ఇస్తా. ఏమీ అడగకుండా ఎక్కువగా చెప్పకూడదు. అలా చేస్తే వారిపై మరింత ఒత్తిడి పెట్టినట్లు అవుతుంది. టీ20 ప్రపంచకప్ ఆడేందుకు అమెరికాలో అడుగుపెట్టినవారంతా అదృష్టవంతులే. అంతర్జాతీయ స్థాయిలో నిరూపించుకొనేందుకు వారికి ఇది ఒక మంచి అవకాశం. యువ బౌలర్లకు కావాల్సిన సమాచారం ఇచ్చేందుకు మాత్రం నేను సిద్ధంగా ఉంటా. ఎవరైనా క్రికెట్ ప్రయాణంలో నేర్చుకోవాల్సిందే. పరిస్థితులకు తగ్గట్లు బౌలింగ్ను మెరుగుపరుచుకుంటారు. వెన్ను నొప్పితో సుదీర్ఘ కాలం పాటు నేను ఆటకు దూరంగా ఉన్నాను. దాంతో రీఎంట్రీలో ఆటను ఆస్వాదించడం అలవాటుగా మార్చుకున్నా. నేను అనుకున్నట్లు సరైన ప్రాంతంలో బౌలింగ్ చేయగలిగాను. కొన్ని అంశాలు మనం అనుకున్నట్లు జరగవు. వాటిని పక్కన పెట్టేసి ఆటపైనే దృష్టిసారించా.గాయం నుంచి కోలుకున్నాక మళ్లీ కొత్తగా గేమ్ను ప్రారంభించా. నాకు క్రికెట్ అంటే చాలా ఇష్టం. ఫలితం ఎలా ఉన్నా సరే సాయశక్తులా ప్రయత్నం మాత్రం చేస్తా. ఆటను ఆస్వాదించడం వల్ల అనవసరంగా పడే ఒత్తిడిని తగ్గించుకోగలం. యార్కర్లను పక్కాగా వేసేందుకు చాలా కష్టపడ్డా. టెన్నిస్, రబ్బర్ బాల్తో క్రికెట్ ఆడి ఇక్కడికి వచ్చా. సమ్మర్ క్యాంప్లో ఎక్కువగా యార్కర్లను వేసేవాడిని. వికెట్లు తీయడంపైనే ఫోకస్ పెట్టేవాడిని. ఫాస్ట్ బౌలింగ్తో పాటు వైవిధ్యంగా బంతులేయాలి.

# టీ20 ప్రపంచకప్‌లో
# ఐపీఎల్ రిపీట్ కావొద్దు



## రోహిత్, పాండ్యాకు ద్రావిడ్ వార్నింగ్!

**● ఐపీఎల్‌లో ముంబైకి ఆడిన రోహిత్, పాండ్యా ● కాగితంపై బలంగా కనిపించి ఆటలో తేలిపోయిన ఎంఐ ● పాయింట్ల పట్టికలో అట్టడుగున నిలిచిన వైనం ● రోహిత్, పాండ్యా మధ్య విభేదాలున్నట్టు వార్తలు ● వారిద్దరికీ ద్రావిడ్ వార్నింగ్ ఇచ్చాడన్న ఇర్ఫాన్**

ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)లో ముంబై ఇండియన్స్కు ప్రాతినిధ్యం వహించిన టీమిండియా సారథి రోహిత్ శర్మ, స్టార్ ఆల్రౌండర్ హార్దిక్ పాండ్యా జట్టును నడిపించడంలో విఫలమయ్యారు. దీంతో ఎంఐ జట్టు అత్యంత అవమానకరంగా లీగ్ దశలోనే నిష్క్రమించింది. వీరిద్దరి మధ్య విభేదాలు ఉన్నాయన్న వార్తలు కూడా వచ్చాయి. ఈ నేపథ్యంలో ఇప్పుడు వీరిద్దరూ కలిసి టీ20 ప్రపంచకప్లో ఎలా సమన్వయం చేసుకుంటారన్న ప్రశ్నలు వినిపిస్తున్నాయి.

ఈ నేపథ్యంలో తాజాగా టీమిండియా మాజీ బౌలర్ ఇర్ఫాన్ పఠాన్.. టీ20 ప్రపంచకప్లో ఐపీఎల్ ఫలితం రిపీట్ కావొద్దని రోహిత్ శర్మ, హార్దిక్ పాండ్యాకు కోచ్ రాహుల్ ద్రవిడ్ వార్నింగ్ ఇచ్చాడని టీమిండియా మాజీ బౌలర్ ఇర్ఫాన్ పఠాన్ తెలిపాడు. ఈఎస్పీఎన్ క్రిక్ఇన్ఫోతో మాట్లాడుతూ.. ఐపీఎల్లో జరిగినది ఇక్కడ పునరావృతం కాకూడదని పేర్కొన్నాడు. కోచ్ ద్రావిడ్ ఏం కోరుకుంటాడో దానిపైనే పాండ్యా కానీ, ఇతర ఆటగాళ్లు కానీ దృష్టి పెట్టాలని సూచించాడు.

ఇదే షోలో మ్యాథ్యూ హెడెన్ మాట్లాడుతూ ఇర్ఫాన్ వ్యాఖ్యలను సమర్థించాడు.

ఐపీఎల్లో ముంబై ఇండియన్స్కు ఏం జరిగిందనేది ఇక్కడ మళ్లీ ప్రస్తావించాల్సిన అవసరం లేదని పేర్కొన్నాడు. ఇప్పుడు మాట్లాడాల్సింది భారత జట్టు, టీ20 ప్రపంచకప్ గురించి మాత్రమేనని తేల్చి చెప్పాడు.

ఆస్ట్రేలియాలో సెలబ్రిటీ కల్చర్ లేదని, అదృష్టమో, దురదృష్టమో కానీ భారత్లో అది ఉందని ఇర్ఫాన్ పేర్కొన్నాడు. ఆస్ట్రేలియా, భారత్ సంస్కృతి మధ్య సమతుల్యతను కలిగి ఉండాలని తాను కోరుకుంటానని, కాకపోతే కొన్నిసార్లు ఇలాంటి సంస్కృతి మనకు సాయం చేయదని అభిప్రాయపడ్డాడు. మనం ఆస్ట్రేలియన్లం కాదు కాబట్టి మన భావోద్వేగాలు, నైతికత, ఆలోచనలు భిన్నంగా ఉంటాయని తెలిపాడు.

ఐపీఎల్ సమయంలో ముంబై ఇండియన్స్ క్యాంపులో మానసిక స్థితి క్రికెట్కు ఏమాత్రం అనుకూలంగా కనిపించలేదని, జట్టులో రెండు గ్రూపులు ఉన్నట్టు నివేదికలు వచ్చాయని పేర్కొన్నాడు.

కాబట్టి కాగితంపై బలమైన జట్టుగా కనిపించిన జట్టు పాయింట్ల పట్టికలో మాత్రం అట్టడుగున నిలిచిందని వివరించాడు. కాగా, వచ్చే సీజన్లో ముంబై ఇండియన్స్లో రోహిత్ కొనసాగుతాడా? అన్నది ప్రశ్నార్థకంగా మారింది. ఐపీఎల్ 2025కు ముందు మెగావేలం జరగనుండడంతో రోహిత్ భవితవ్యం ఏమిటో తేలిపోనుంది.

## క్రికెట్‌కు గుడ్ బై చెప్పిన దినేశ్ కార్తీక్

**● ఇటీవలే ఐపీఎల్‌కు వీడ్కోలు పలికిన దినేశ్ కార్తీక్ ● నేడు అన్ని ఫార్మాట్‌ల నుంచి రిటైర్ అవుతున్నట్టు ప్రకటన ● కుటుంబ సభ్యులకు, అభిమానులకు, శ్రేయోభిలాషులకు కృతజ్ఞతలు తెలిపిన డీకే**


ఇటీవలే ఐపీఎల్ కు వీడ్కోలు పలికిన వికెట్ కీపర్ బ్యాట్స్ మన్ దినేశ్ కార్తీక్... తాజాగా క్రికెట్ లో అన్ని ఫార్మాట్ల నుంచి తప్పుకుంటున్నట్టు అధికారిక ప్రకటన చేశాడు. ఇన్నాళ్ల పాటు తనకు మద్దతు పలికిన అభిమానులకు, శ్రేయోభిలాషులకు కృతజ్ఞతలు తెలిపాడు. తన తల్లిదండ్రులు తనకు అన్నివేళలా వెన్నుదన్నుగా నిలిచారని వెల్లడించాడు. వాళ్ల దీవెనలు లేనిదే తాను ఇవాళ ఈ స్థాయిలో ఉండేవాడ్ని కాదని పేర్కొన్నాడు. దేశానికి ప్రాతినిధ్యం వహించడాన్ని అదృష్టంగా భావిస్తానని తెలిపాడు. డీకేగా సుప్రసిద్ధుడైన దినేశ్ కార్తీక్ వయసు ప్రస్తుతం 39 సంవత్సరాలు. 2000వ సంవత్సరం ఆరంభంలో అంతర్జాతీయ క్రికెట్ కెరీర్ ప్రారంభించిన దినేశ్ కార్తీక్... 26 టెస్టులు, 94 వన్డేలు, 60 అంతర్జాతీయ టీ20 మ్యాచ్ లు ఆడాడు. టెస్టుల్లో ఒక సెంచరీ నమోదు చేశాడు.

ఓటమిని అంత తేలిగ్గా అంగీకరించని తత్వం, నరనరానా పోరాట తత్వాన్ని జీర్ణించుకున్న వైనం... దినేశ్ కార్తీక్ ను ఇప్పటివరకు ప్రత్యేకమైన ఆటగాడిగా నిలిపింది.

ఎంఎస్ ధోనీ మాంచి ఊపుమీదున్న టైమ్ లో బీసీసీఐ పెద్దలు మరో వికెట్ కీపర్ కోసం చూడాల్సిన అవసరం లేకపోయింది.

దాంతో దినేశ్ కార్తీక్ కు రావాల్సినన్ని అవకాశాలు రాలేదన్న వాదనలు ఉన్నాయి. ఒక విధంగా ధోనీ ప్రాభవం చాటున డీకే కెరీర్ మరుగునపడిపోయిందని చెప్పాలి.

ఇక, ఐపీఎల్ లో దినేశ్ కార్తీక్ కోల్ కతా నైట్ రైడర్స్, ఢిల్లీ డేర్ డెవిల్స్, కింగ్స్ ఎలెవన్ పంజాబ్, ముంబయి ఇండియన్స్, రాయల్ చాలెంజర్స్ బెంగళూరు జట్లకు ప్రాతినిధ్యం వహించాడు.



### చరిత్ర సృష్టించిన అమెరికా
## టీ20 వరల్డ్ కప్‌లో ఆల్‌టైమ్ రికార్డు



టీ20 వరల్డ్ కప్-2024 ప్రారంభ మ్యాచ్లో అమెరికా సంచలన విజయాన్ని సాధించింది. డల్లాస్ వేదికగా కెనడాతో జరిగిన మ్యాచ్లో ఏడు వికెట్ల తేడాతో ఘనంగా నెగ్గింది. తొలుత బ్యాటింగ్ చేసిన కెనడా నిర్ణీత 20 ఓవర్లలో అయిదు వికెట్లకు 194 పరుగులు చేసింది. నవనీత్ దాలివాల్ (61; 44 బంతుల్లో, 6 ఫోర్లు, 3 సిక్సర్లు), నికోలస్ కిర్టన్ (51; 31 బంతుల్లో, 3 ఫోర్లు, 2 సిక్సర్లు) అర్ధశతకాలు సాధించారు.యూఎస్ఏ బౌలర్లలో అలీ ఖాన్, హర్మీత్ సింగ్, కోరి అండర్సన్ తలో వికెట్ తీశారు. అనంతరం ఛేదనలో అమెరికా 17.4 ఓవర్లలోనే మూడు వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. ఆరోన్ జోన్స్ (94 నాటౌట్; 40 బంతుల్లో, 4 ఫోర్లు, 10 సిక్సర్లు), ఆండ్రిస్ గోస్ (65; 46 బంతుల్లో, 7 ఫోర్లు, 3 సిక్సర్లు) విధ్వంసకర బ్యాటింగ్ చేశారు. ఓ దశలో ఎనిమిది ఓవర్లకు అమెరికా 48/2 స్కోరు మాత్రమే చేసింది. కానీ జోన్స్-గోస్ ఇన్నింగ్స్ స్వరూపాన్ని మార్చేశారు. ఎడాపెడా బౌండరీలతో విరుచుకుపడ్డారు. మూడో వికెట్కు 131 పరుగుల భారీ భాగస్వామ్యాన్ని నెలకొల్పి జట్టును గెలిపించారు. ఈ క్రమంలో రికార్డులు బద్దలయ్యాయి. టీ20ల్లో అమెరికాకు ఇదే అత్యధిక ఛేదన. ఇటీవల కెనడాపైనే సాధించిన 169 పరుగుల ఛేజింగ్ రికార్డును ఇవాళ బ్రేక్ చేసింది. ఇక టీ20 వరల్డ్ కప్ చరిత్రలో మూడో అత్యధిక విజయవంతమైన ఛేదన సాధించిన జట్టుగా అమెరికా చరిత్రకెక్కింది. తొలి రెండు స్థానాల్లో ఇంగ్లండ్ (230 వర్సెస్ సౌతాఫ్రికా), సౌతాఫ్రికా (206 వర్సెస్ వెస్టిండీస్) ఉన్నాయి.అంతేగాక యూఎస్ఏ తరఫున అత్యధిక భాగస్వామ్యం కూడా ఈ మ్యాచ్లోనే నమోదైంది. అమెరికా తరఫున ఏ వికెట్కైనా జోన్స్-గోస్ సాధించిన 131 పరుగులే అత్యధిక భాగస్వామ్యం. అంతకుముందు ఈ రికార్డు మోడానీ-గజనాథ్ సింగ్ (110 పరుగులు) పేరిట ఉండేది. అయితే జోన్స్-గోస్ టీ20 వరల్డ్ కప్లో ఆల్టైమ్ రికార్డు సాధించారు. పొట్టి కప్ చరిత్రలో అత్యధిక ఓవర్ రన్ రేటుతో పరుగులు సాధిస్తూ శతక భాగస్వామ్యాన్ని నమోదు చేసిన జోడీగా ఆరోన్ జోన్స్- ఆండ్రీ గోస్ నిలిచారు. వీరిద్దరు 14.29 రనటుతో పరుగులు సాధిస్తూ సెంచరీ పార్టనర్షిప్ నమోదుచేశారు.

# చరిత్ర సృష్టించిన జోన్స్..
# యువీ సిక్సర్ల రికార్డు బ్రేక్



టీ20 వరల్డ్ కప్ - 2024 ప్రారంభ మ్యాచ్లోనే రికార్డులు బద్దలయ్యాయి. క్రికెట్ లవర్స్ ఆశించినట్లుగానే మెగా టోర్నీ ఘనంగా ఆరంభమైంది. తొలి మ్యాచ్లోనే పరుగుల వరద పారింది. సినిమాలో ట్విస్టు మాదిరిగానే గెలుపు ఆశలు లేని స్థితి నుంచి అమెరికా అదరగొట్టి విజయతీరాలకు చేరింది. కెనడాపై ఏడు వికెట్ల తేడాతో నెగ్గింది. గ్రూప్-ఏలో రెండు పాయింట్లతో బోణీ కొట్టింది.

తొలుత బ్యాటింగ్ చేసిన కెనడా నిర్ణీత 20 ఓవర్లలో అయిదు వికెట్లకు 194 పరుగులు చేసింది. నవనీత్ దాలివాల్ (61; 44 బంతుల్లో, 6 ఫోర్లు, 3 సిక్సర్లు), నికోలస్ కిర్టన్ (51; 31 బంతుల్లో, 3 ఫోర్లు, 2 సిక్సర్లు) అర్ధశతకాలు సాధించారు. అలీ ఖాన్, హర్మీత్ సింగ్, కోరి అండర్సన్ తలో వికెట్ తీశారు. అనంతరం ఛేదనలో అమెరికా 17.4 ఓవర్లలోనే మూడు వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది.

ఆరోన్ జోన్స్ (94 నాటౌట్; 40 బంతుల్లో, 4 ఫోర్లు, 10 సిక్సర్లు), ఆండ్రిస్ గోస్ (65; 46 బంతుల్లో, 7 ఫోర్లు, 3 సిక్సర్లు) విధ్వంసకర బ్యాటింగ్ చేశారు. ఓ దశలో ఎనిమిది ఓవర్లకు అమెరికా 48/2 స్కోరు మాత్రమే చేసింది.కానీ జోన్స్-గోస్ ఇన్నింగ్స్ స్వరూపాన్ని మార్చేశారు. మూడో వికెట్కు 131 పరుగుల భారీ భాగస్వామ్యాన్ని నెలకొల్పి జట్టును గెలిపించారు.

అయితే ఈ క్రమంలో ఆరోన్ జోన్స్ అరుదైన రికార్డులు నెలకొల్పాడు. టీ20 వరల్డ్ కప్ చరిత్రలో ఛేదనలో అత్యధిక వ్యక్తిగత స్కోరు సాధించిన నాన్ ఓపెనర్గా నిలిచాడు. అలాగే అత్యధిక సిక్సర్లు బాదిన నాన్ఓపెనర్గానూ చరిత్రకెక్కాడు. అంతకుముందు ఈ రికార్డు దక్షిణాఫ్రికా ప్లేయర్ రొసో పేరిట ఉండేది. రొసో ఎనిమిది సిక్సర్లు సాధించాడు.

టీ20 వరల్డ్ కప్లో ఓవరాల్గా ఓ ఇన్నింగ్స్లో అత్యధిక సిక్సర్లు సాధించిన రెండో ప్లేయర్గా ఆరోన్ జోన్స్ నిలిచాడు. పొట్టి ప్రపంచకప్లో క్రిస్ గేల్ ఇంగ్లండ్పై 11 సిక్సర్లు, దక్షిణాఫ్రికాపై 10 సిక్సర్లు బాదాడు. ఈ జాబితాలో గేల్, జోన్స్ తర్వాతి స్థానాల్లో రొసో (8), యువరాజ్ సింగ్ (7), డేవిడ్ వార్నర్ (7) ఉన్నారు.

### ఇండియా-బంగ్లాదేశ్ వార్మప్ మ్యాచ్‌లో హైడ్రామా సీన్
## మైదానంలోకి పోలీసుల ఎంట్రీ



టీ20 ప్రపంచకప్-2024లో భాగంగా శనివారం భారత్ - బంగ్లాదేశ్ జట్ల మధ్య న్యూయార్క్లోని నసావు కౌంటీ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియం వేదికగా జరిగిన సన్నాహక మ్యాచ్లో నాటకీయ పరిణామం చోటుచేసుకుంది. భద్రతా ఉల్లంఘన ఘటన నమోదయింది. భారత్ ఫీల్డింగ్ చేస్తున్న సమయంలో కెప్టెన్ రోహిత్ శర్మ అభిమాని ఒకరు మైదానంలోకి పరుగెత్తుకొని వచ్చాడు. అమాంతం వచ్చి తన అభిమాన క్రికెటర్ హిట్మ్యాన్ను హత్తుకున్నాడు. కానీ ఈ సీన్ను చూసిన అక్కడి భద్రతా సిబ్బంది ఉలిక్కిపడ్డారు. రెప్పపాటులోనే ఇద్దరు పోలీసు అధికారులు మైదానంలోకి పరిగెత్తుకెళ్లారు. రోహిత్ దగ్గరకు వచ్చిన అభిమానిని తమదైన స్టైల్లో కిందపడేసి.. నేలకు అదిమిపట్టి అదుపులోకి తీసుకున్నాడు. అయితే ఈ దృశ్యాన్ని దగ్గర నుంచి చూసిన కెప్టెన్ రోహిత్ శర్మ కాస్త కంగారుపడ్డాడు. అభిమాని విషయంలో కఠినంగా వ్యవహరించొద్దంటూ పోలీసులకు చెప్పాడు. ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్గా మారింది.కాగా న్యూయార్క్లో కొత్తగా నిర్మించిన నసావు కౌంటీ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియం వేదికగా భారత్, బంగ్లాదేశ్ మధ్య వార్మప్ మ్యాచ్ జరిగింది. ఈ మ్యాచ్లో బంగ్లాపై భారత్ 60 పరుగుల తేడాతో గెలిచింది. తొలుత బ్యాటింగ్ చేసిన భారత్ నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 182 పరుగుల భారీ స్కోరు నమోదు చేసింది. రిషబ్ పంత్ 32 బంతుల్లో 53 పరుగులు, హార్దిక్ పాండ్యా అజేయ 40 పరుగులతో రాణించారు. అయితే లక్ష్య ఛేదనలో బంగ్లా బ్యాటర్లు విఫలమయ్యారు. నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 122 పరుగులు మాత్రమే చేయగలిగింది. దీంతో 60 పరుగుల తేడాతో టీమిండియా జయకేతనం ఎగురవేసింది.భారత బౌలర్లలో అర్ష్దీప్ సింగ్ 2 కీలకమైన వికెట్లు తీశారు. ఇక ఆల్ రౌండర్ శివమ్ దూబే కూడా బౌలింగ్లో మెరిశాడు. 2 కీలకమైన వికెట్లు తీయడమే కాకుండా చాలా పొదుపుగా బౌలింగ్ చేశాడు. ఇతర బౌలర్లలో జస్ప్రీత్ బుమ్రా, మహ్మద్ సిరాజ్, హార్ధిక్ పాండ్యా, అక్షర్ పటేల్ తలో వికెట్ తీశారు. జూన్ 5న ఐర్లాండ్తో తొలి మ్యాచ్ ఆడడానికి ముందు సాధించిన ఈ విజయం ఆటగాళ్లలో ఆత్మవిశ్వాసం నింపనుంది.

### రిషభ్ పంత్ విధ్వంసం..
## చెలరేగిన హార్దిక్, సూరీడు!

టీ20 ప్రపంచకప్ 2024 నేపథ్యంలో బంగ్లాదేశ్తో జరుగుతున్న వామప్ మ్యాచ్లో భారత బ్యాటర్లు చెలరేగారు. ముఖ్యంగా రిషభ్ పంత్(32 బంతుల్లో 4 ఫోర్లు, 4 సిక్స్లతో 53) విధ్వంసకర హాఫ్ సెంచరీతో సత్తా చాటాడు. ఘోర రోడ్డు ప్రమాదంతో రెండేళ్ల సుదీర్ఘ విరామం తర్వాత టీమిండియా జెర్సీలో బరిలోకి దిగిన పంత్.. మునపటిలా స్వేచ్ఛగా ఆడుతూ బౌలర్లపై విరుచుకుపడ్డాడు.

అతనికి తోడుగా హార్దిక్ పాండ్యా(23 బంతుల్లో 2 ఫోర్లు, 4 సిక్స్లతో 40 నాటౌట్), సూర్యకుమార్ యాదవ్(18 బంతుల్లో 4 ఫోర్లతో 31) మెరుపులు మెరిపించడంతో ముందుగా బ్యాటింగ్ చేసిన భారత్ నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్లకు 182 పరుగులు చేసింది. బంగ్లాదేశ్ బౌలర్లలో షోరిఫుల్ ఇస్లామ్, మహ్మదుల్లా, తన్వీర్ ఇస్లామ్ తలో వికెట్ తీసారు.

ఈ సన్నాహక మ్యాచ్లో సంజూ శాంసన్(1), రోహిత్ శర్మ(23), శివమ్ దూబే(14) విఫలమయ్యారు. రిషభ్ పంత్, సూర్యకుమార్ యాదవ్, హార్దిక్ పాండ్యా మంచి సాధికారతతో బ్యాటింగ్ చేశారు. ముఖ్యంగా హార్దిక్ పాండ్యా విధ్వంసకర బ్యాటింగ్తో చెలరేగాడు. తన్వీర్ ఇస్లామ్ వేసిన 17వ ఓవర్లో వరుసగా హ్యాట్రిక్ సిక్స్లు బాదాడు.

ఫినిషర్గా తన సత్తా ఏంటో చాటి చెప్పాడు.

ఈ సన్నాహక మ్యాచ్కు స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ దూరంగా ఉన్నాడు. శనివారం ఉదయమే జట్టుతో కలిసిన విరాట్ కోహ్లీకి ఇక్కడి పరిస్థితులకు అలవాటు పడేందుకు ఈ మ్యాచ్ నుంచి విశ్రాంతినిచ్చామని రోహిత్ తెలిపాడు. కానీ విరాట్ కోహ్లీ మైదానంలోనే కనిపించాడు. డగౌట్ మ్యాచ్ నుంచి సన్నాహక మ్యాచ్ను పరిశీలించాడు.ఈ సన్నాహక మ్యాచ్లో హాఫ్ సెంచరీతో సత్తా చాటిన రిషభ్ పంత్ తుది జట్టులో తన చోటును ఖాయం చేసుకున్నాడు. సంజూ శాంసన్ వైఫల్యం పంత్కు కలిసొచ్చింది. ఐర్లాండ్తో జూన్ 5న జరిగే తొలి మ్యాచ్లో రిషభ్ పంత్ వికెట్ కీపింగ్ చేయనున్నాడు.

## ఓ ఇంటివాడైన టీమిండియా యువ క్రికెటర్



టీమిండియా యువ క్రికెటర్ వెంకటేశ్ అయ్యర్ ఓ ఇంటివాడయ్యాడు. తన స్నేహితురాలు శృతి రఘునాథన్ను పెళ్లి చేసుకున్నాడు. అతికొద్దిమంది ఆత్మీయుల సమక్షంలో వివాహమాడాడు. గతేడాది నవంబర్లో వెంకటేశ్-శృతి నిశ్చితార్థం జరిగిన విషయం తెలిసిందే. ఎంగేజ్మెంట్ ఫొటోలను సోషల్ మీడియాలో పంచుకున్న ఈ యువ స్టార్ బ్యాటర్ త్వరలో పెళ్లిచేసుకోనున్నట్లు వెల్లడించాడు.తాజాగా అంగరంగ వైభవంగా వెంకటేశ్-శృతి ఒక్కటయ్యారు. కాగా, శృతి ఫ్యాషన్ డిజైనర్. బెంగళూరులోని ప్రముఖ ఫ్యాషన్ డిజైనింగ్ కంపెనీలో ఆమె పనిచేస్తున్నారు. ఇక వెంటకేశ్ అయ్యర్ విషయానికొస్తే.. అతను సూపర్ ఫామ్లో ఉన్నాడు. ఐపీఎల్-2024లో కోల్కతా నైట్ రైడర్స్ ఛాంపియన్గా నిలవడంలో వెంకటేశ్ కీలక పాత్ర పోషించాడు.

సన్రైజర్స్ హైదరాబాద్తో జరిగిన ఫైనల్లో అజేయ అర్ధశతకం సాధించాడు. 26 బంతుల్లో 52 పరుగులు బాదాడు. నాలుగు ఫోర్లు, మూడు సిక్సర్లతో విరుచుకుపడ్డాడు. ఈ క్రమంలో వెంకటేశ్ అయ్యర్ అరుదైన రికార్డు కూడా నెలకొల్పాడు. ఐపీఎల్ చరిత్రలో ప్లేఆఫ్స్లో వరుసగా నాలుగు అర్ధశతకాలు బాదిన ఏకైక ప్లేయర్గా చరిత్రకెక్కాడు. అంతేగాక ప్లేఆఫ్స్లో సురేశ్ రైనా తర్వాత అత్యధిక హాఫ్ సెంచరీలు చేసిన ఆటగాడిగా రికార్డులకెక్కాడు.

వెంకటేశ్ అయ్యర్ ప్రతిభను విశ్వసించిన కేకేఆర్ గత మెగావేలానికి ముందు 2022లోనూ రిటైన్ చేసుకుంది. ఈసారి కూడా వెంకటేశ్ను తమ ఫ్రాంచైజీలోనే కొనసాగించాలని కేకేఆర్ మేనేజ్మెంట్ భావిస్తోంది. ఐపీఎల్లో ఈ ఆల్రౌండర్ 50 మ్యాచ్లు ఆడాడు. 1326 పరుగులు, మూడు వికెట్లు సాధించాడు. ఇందులో ఓ శతకం కూడా ఉంది. టీమిండియా తరఫున రెండు వన్డేలు, తొమ్మిది టీ20లు ఆడాడు. చివరగా 2022 ఫిబ్రవరిలో టీమిండియాకు వెంకటేశ్ ప్రాతినిధ్యం వహించాడు. ఆ తర్వాత జట్టులో చోటు కోల్పోయాడు.

సూర్య
cinema@suryaa.com
విజయవాడ
సోమవారం
3 జూన్ 2024

# సూర్య సినిమా



## 'కుబేర' మేజర్ యాక్షన్ షెడ్యూల్ ప్రారంభం



సూపర్ స్టార్ ధనుష్, కింగ్ నాగార్జున, నేషనల్ అవార్డు విన్నింగ్ ఫిల్మ్ శేఖర్ కమ్ముల మోస్ట్ అవైటెడ్ మైథలాజికల్ పాన్-ఇండియన్ మూవీ 'కుబేర' మెయిన్ యాక్షన్ షెడ్యూల్ హైదరాబాద్‌లో ప్రారంభమైంది. హైదరాబాద్‌లో వేసిన స్పెషల్ సెట్స్‌లో షూటింగ్ జరుగుతోంది. మొత్తం నటీనటులతో కూడిన హ్యూజ్ షెడ్యూల్ ఇది. ప్రస్తుతం జరుగుతున్న ఈ షెడ్యూల్‌లో ధనుష్, నాగార్జున ఇద్దరూ కొన్ని బ్రీత్ టేకింగ్ స్టంట్స్ పెర్ఫార్ చేస్తున్నారు. ఈ మాగ్నమ్ ఓపస్ ధనుష్ , నాగార్జునలను ఫస్ట్ లుక్ పోస్టర్‌లలో చూపిన విధంగా డిఫరెంట్ క్యారెక్టర్స్‌లో ప్రెజెంట్ చేస్తోంది. ఇప్పటికే ఈ సినిమా చాలా వరకు టాకీ పార్ట్‌లు పూర్తయ్యాయి. రష్మిక మందన్న, జిమ్ సర్భ్ ఇతర ప్రముఖ పాత్రల్లో కనిపించనున్న ఈ హై-బడ్జెట్ సోషల్ డ్రామా పోస్ట్ ప్రొడక్షన్ పనులు కూడా ఏకకాలంలో జరుగుతున్నాయి. సక్సెస్ ఫుల్ డైరెక్టర్ ఈ ప్రాజెక్ట్‌ని డైరెక్టర్ చేయడం, ఇద్దరు బిగ్గెస్ట్ సూపర్ స్టార్స్ లీడ్ లో నటించడం, ప్రముఖ నిర్మాణ సంస్థలు నిర్మించడంతో కుబేర ఇప్పటికే దేశవ్యాప్తంగా హ్యూజ్ బజ్ క్రియేట్ చేస్తోంది. శ్రీ వెంకటేశ్వర సినిమాస్ ఎల్‌ఎల్‌పి, అమిగోస్ క్రియేషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ బ్యానర్‌పై సునీల్ నారంగ్, పుస్కుర్ రామ్ మోహన్ రావు సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. 'శేఖర్ కమ్ములకుబేర' పాన్-ఇండియా మల్టీ లాంగ్వేజ్ మూవీ. తమిళం, తెలుగు, హిందీ భాషల్లో ఏకకాలంలో షూట్ చేస్తున్నారు.

## 'భారతీయుడు 2' ఆడియో లాంచ్

యూనివర్సల్ స్టార్ కమల్ హాసన్, సెన్సేషనల్ డైరెక్టర్ శంకర్ కాంబినేషన్‌లో అగ్ర నిర్మాణ సంస్థ లైకా ప్రొడక్షన్స్ తో పాటు ప్రముఖ నిర్మాణ సంస్థ రెడ్ జెయింట్ బ్యానర్‌పై సుభాస్కరన్ నిర్మించిన భారీ బడ్జెట్ చిత్రం 'భారతీయుడు 2'. ప్రపంచ వ్యాప్తంగా తెలుగు, తమిళ, హిందీ భాషల్లో జూలై 12న ఈ చిత్రం గ్రాండ్ లెవల్లో రిలీజ్ కానుంది. జూన్ 1న చెన్నైలో సినీ ప్రముఖులు సమక్షంలో ఆడియో వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకకు హీరో శింబు, డైరెక్టర్ లోకేష్ కనకరాజ్, నెల్సన్, నిర్మాత ఏ ఎం రత్నం, ఏసియన్ సినిమాస్ సునీల్ నారంగ్, భరత్ నారంగ్ వంటి వారు ముఖ్య అతిథులుగా విచ్చేశారు. ఈ కార్యక్రమంలో శృతి హాసన్, మౌనీ రాయ్, శంకర్ కూతరు అదితీ శంకర్, కొడుకు అర్జిత్ శంకర్ లైవ్ పర్ఫామెన్సలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఇక ఈ ఈవెంట్‌లో.. యూనివర్సల్ స్టార్ కమల్ హాసన్ మాట్లాడుతూ.. '28 ఏళ్ల క్రితం ఇండియన్ సినిమా టైంలో నేను శివాజీ గణేశన్ గారితో ఓ సినిమా చేయాలి. ఆ టైంలోనే శంకర్ ఇండియన్ కథతో వచ్చారు. రెండు కథలు కొంచెం దగ్గర దగ్గరగా ఉన్నాయి. అదే విషయాన్ని శివాజీ గణేశన్‌గారితో చెప్పాను. 'శంకర్ గారితోనే సినిమా చేయండి.. ఆయన ఆల్రెడీ ఓ సినిమాను తీశారు. మనం ఇప్పటికే ఎన్నో సినిమాలు కలిసి చేశాం' అని నాతో ఆయన అన్నారు. ఆయన అన్న ఒక్క మాటతో, ఆ నమ్మకంతోనే శంకర్ గారితో ఇండియన్ సినిమా చేశాను. ఆ టైంలో నేను గానీ, శంకర్ గానీ రెమ్యూనరేషన్‌ల గురించి మాట్లాడుకోలేదు. ఏ ఎం రత్నంగారు సిని మాను అద్భుతంగా నిర్మించారు. ఆ టైంలోనే నేను శంకర్ గారితో సీక్వెల్ గురించి మాట్లాడాను. కానీ శంకర్ గారు మాత్రం కథ రెడీగా లేదని అన్నారు. మళ్లీ ఇన్నేళ్లకు అంటే 28 ఏళ్ల తరువాత ఇండియన్ 2 చేశాం. ఈ ప్రాజెక్ట్ ఇక్కడి వరకు వచ్చిందంటే లైకా అధినేత సుభాస్కరన్ గారే కారణం. ఎన్నో సవాళ్లు ఎదురైనా మాకు అం దగా నిలిచారు. ఇక్కడి వరకు తీసు కొచ్చారు. ఆయన మాపై పెట్టిన నమ్మకమే ఈ చిత్రం. ఆయన నమ్మ కానికి తగ్గట్టుగానే ఈ సినిమాను మేం చేశాం. మా చిత్రానికి సపోర్ట్ చేసిన ఉదయనిధి స్టాలిన్, తమిళ కుమరన్, సెంబగ మూర్తికి థాంక్స్. కాజల్, రకుల్, సిద్దార్థ్, ఎస్ జే సూర్య, సముద్రఖని ఇలా అందరూ అద్భుతమైన పాత్రలు పోషించారు. అనిరుధ్ సంగీతంలో ఎప్పుడూ ఎనర్జీ ఉంటుంది. ఆయన అద్భుతమైన పాటలు ఇచ్చారు. రవి వర్మన్ నాకు అసిస్టెంట్ కెమెరామెన్‌గా ఉన్న టైం నుంచీ తెలుసు. ఆయన అద్భుతమైన విజువల్స్ ఇచ్చారు. ఇండియన్ సినిమాకు మేకప్ ఆర్టిస్ట్‌గా పని చేసిన హాలీవుడ్ టెక్నీషియన్‌తో మళ్లీ పని చేయడం ఆనందంగా ఉంది. నాకు సహకరించిన టీం మెంబర్స్ అందరికీ థాంక్స్' అని అన్నారు.









## 'ఇంద్రాణి' అందరినీ ఎంటర్‌టైన్ చేస్తుంది



యానీయా, అంకిత, అజయ్ ప్రధాన పాత్రలలో స్టీఫెన్ పల్లం స్వీయ దర్శక నిర్మాణంలో రూపొందుతున్న ఇండియన్ సూపర్ విమన్ మూవీ ఇంద్రాణి – ఎపిక్ 1: ధరమ్ వి.ఎస్. కరమ్. శ్రేయ్ మోషన్ పిక్చర్స్ బ్యానర్ పై తెరకెక్కుతున్న ఈ చిత్రానికి కేకే రెడ్డి, సుధీర్ వేల్పుల, జే సేన్ సహా నిర్మాతలు. ఇప్పటికే విడుదలైన ఈ సినిమా ప్రమోషనల్ కంటెంట్ మంచి బజ్ క్రియేట్ చేశాయి. జూన్ 14న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు వస్తోంది. ఈ నేపథ్యంలో మేకర్స్ సినిమా ట్రైలర్ ని లాంచ్ చేశారు. 'ఇండియన్ సూపర్ ఫోర్స్' గురించి పవర్ ఫుల్ వాయిస్ ఓవర్, అద్భుతమైన విజువల్స్ తో ప్రజెంట్ చేస్తూ మొదలైన ట్రైలర్ ఆద్యంతం అద్భుతంగా సాగింది. ట్రైలర్ గురించి ఒక్క మాటలో చెప్పాలంటే 'ఇంద్రాణి' ఓ విజువల్ వండర్. దర్శకుడు స్టీఫెన్ పల్లం ఈ సినిమా కోసం క్రియేట్ చేసిన ఫ్యూచరిస్టిక్ వరల్డ్ మెస్మరైజింగా వుంది. గ్రాఫిక్స్, విజువల్ ఎఫెక్ట్స్ హాలీవుడ్ స్థాయిలో ఉంటూ అత్యున్నత సాంకేతిక ప్రమాణాలతో ఆకట్టుకున్నాయి. యానీయా, అంకిత, అజయ్, కబీర్ సింగ్ ఇలా మెయిన్ క్యారెక్టర్స్ అన్నీ సూపర్ పవర్స్ తో అలరించాయి. సినిమాటోగ్రఫీ, బ్యాక్ గ్రౌండ్ స్కోర్, ప్రొడక్షన్ డిజైన్ .. ఇవన్నీ టాప్ క్లాస్ లో వున్నాయి. మొత్తానికి ట్రైలర్ సినిమాపై చాలా క్యురియాసిటీని పెంచింది. ట్రైలర్ లాంచ్ ఈవెంట్ లో డైరెక్టర్ స్టీఫెన్ పల్లం మాట్లాడుతూ..'ఇంద్రాణి' ఒక ఎపిక్ లాంటి సినిమా. చాలా అద్భుతమైన కంటెంట్ వుంది ఇందులో. టాప్ క్లాస్ వీఎఫ్ఎక్స్ వర్క్ ప్రేక్షులని అలరిస్తుంది. ఇందులో లీడ్ రోల్ తో పాటు ఒక రోబోని కూడా క్రియేట్ చేశాం. ఆ ఇద్దరి జర్నీ చాలా అద్భుతంగా వుంటుంది. ఇందులో టైం ట్రావెల్ కాన్సెప్ట్ కూడా వుంది. వందేళ్ళ తర్వాత ఎలాంటి టెక్నాలజీ వుండబోతుందో ఇందులో చూపించడం జరిగింది. వందేళ్ళ తర్వాత భారతదేశం ప్రపంచంలో ఎలాంటి పాత్ర పోషిస్తుందో ఇందులో సరికొత్తగా చూపించడం జరిగింది. ఖచ్చితంగా అందరికీ నచ్చుతుంది. యానీయా ఇండియన్ సూపర్ విమన్ గా అద్భుతంగా నటించింది. ఈ సినిమా తర్వాత ఆమెతో ప్రేమలో పడిపోతారు. ఇంద్రాణి మాస్ మర్వెల్. అన్ని వర్గాల ప్రేక్షకులని అలరించే కంప్లీట్ ఎంటర్ టైనర్' అన్నారు.

## 'మనమే' బ్యూటీఫుల్ ఎమోషన్స్ వున్న ఫెయిరీ టైల్ లాంటి కథ



డైనమిక్ హీరో శర్వానంద్ తన ల్యాండ్‌మార్క్ 35వ మూవీ 'మనమే'తో హెూల్సమ్ ఎంటర్‌టైన్మెంట్‌ని అందించడానికి రెడీగా వున్నారు. ఈ చిత్రంలో కృతిశెట్టి హీరోయిన్‌గా నటిస్తున్నారు. ట్యాలెంటెడ్ డైరెక్టర్ శ్రీరామ్ ఆదిత్య దర్శకత్వంలో, పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్ పై రామ్‌సే స్టూడియోస్ ప్రొడక్షన్‌లో నిర్మాత టిజి విశ్వప్రసాద్ అత్యంత గ్రాండ్‌గా నిర్మిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన పాటలు, టీజర్, ఇతర ప్రమోషనల్ కంటెంట్ ట్రెమండస్ రెస్పాన్స్‌తో హ్యూజ్ బజ్ ని క్రియేట్ చేశాయి. 'మనమే' జూన్ 7న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో డైరెక్టర్ శ్రీరామ్ ఆదిత్య మూవీ విశేషాలని విలేకరుల సమావేశంలో పంచుకున్నారు. పేరెంటింగ్ ఎమోషన్ గురించి కొంచెం డిఫరెంట్ గా చెప్పాలనే ఐడియా ఎప్పటినుంచో వుంది. అది ఫన్ గా ఫుల్ ఎనర్జీతో చెప్పాలనేది నా ఉద్దేశం. అలాగే పిల్లలతో సినిమా వచ్చి చాలా కాలం అయ్యింది. అందులో తెలియని ఇన్నోసెన్స్ వుంటుంది. ఆ ఇన్నోసెన్స్ టచ్ చేయాలని అనుకున్న కథ. నేను మా పేరెంట్స్ తో చాలా ఎటాచ్ గా వుంటాను. బాబు పుట్టాక ఆ ఎటాచ్ మెంట్ ఇంకా పెరిగింది. చాలా డైలాగులు రియల్ లైఫ్ నుంచి రిలేట్ చేసుకునేలానే వుంటాయి (నవ్వుతూ). లండన్ లో అరవైమంది క్రూ తో వెళ్లి షూట్ చేయడం చాలా రఫ్ టాస్క్. లండన్ క్లైమెట్ కూడా అన్ ప్రిడిక్టబుల్ గా వుటుంది. ఒక లొకేషన్ అనుకుని షూట్ స్టార్ట్ చేశాక సడన్ గా వర్షం పడుతుంది. క్లైమెట్, అక్కడ లాజిస్టిక్స్ విషయంలో కొన్ని ఛాలెంజస్ ఎదుర్కొన్నాం. తనకి 'మనమే' కథ హెూల్ నరేషన్ చెప్పాను. కథ విన్న వెంటనే 'చేసేద్దాం పక్కా' అన్నారు. మనమే నా ఫేవరేట్ జోనర్. నాకు హ్యుమర్ చాలా ఇష్టం. ఇప్పటివరకూ నేను చేసిన సినిమాల్లో మనమే నా మోస్ట్ ఫేవరేట్ ఫిల్మ్. మా అబ్బాయి యాక్ట్ చేశాడనే ఒక రీజన్ వుంది కానీ సినిమా చూసినప్పుడు మీరే అర్ధమౌతుంది. ఇందులో చైల్డ్ క్యారెక్టర్ కోసం ఫస్ట్ నుంచి విక్రమ్ ఆదిత్యనే అనుకున్నాం. తను కెమరాకి చాలా బావుంటాడనిపించింది.

## 'శ్వాగ్' నుంచి ఉత్పల దేవిగా మీరా జాస్మిన్



టైటిల్ స్టోరీ గ్లింప్స్, క్వీన్ గారి శ్వాగ్ గ్లింప్స్‌తో హ్యూజ్ బజ్ క్రియేట్ చేసిన తర్వాత 'శ్వాగ్' మేకర్స్ ఎవర్‌గ్రీన్ బ్యూటీ మీరా జాస్మిన్‌ను ఉత్పల దేవిగా పరిచయం చేశారు. ఆమె రాణి కావాల్సింది. కానీ ఆమె హీడెడ్నెస్, క్రైండ్ నేచర్ కారణంగా సింహాసనాన్ని కోల్పోయింది. ఇది చాలా స్ట్రెంజ్ రీజన్? 'శ్వాగ్' వరల్డ్ ఎంత ఎక్స్ ట్రార్దినరీ వుంటుందో దీని బట్టి ఊహించుకోవచ్చు. క్యారెక్టర్ ఇంట్రడక్షన్ పోస్టర్‌లో మీరా జాస్మిన్ హెవీ జ్యువెలరీ డిజైనర్ వేర్‌లో రాణిలా కనిపిస్తుంది. ఆమె క్యారెక్టర్‌కు ఇది పెర్ఫెక్ట్ లుక్. కొంత బ్రేక్ తీసుకున్న మీరా జాస్మిన్ చాలా కాలం తర్వాత ఈ సినిమాలో కీలక పాత్రలో కనిపించనుంది. శ్రీవిష్ణు, హసిత్ గోలి కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని పీపుల్ మీడియా ఫ్యాక్టరీపై టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్నారు. వింజమర వంశంలో క్వీన్ రుక్మిణి దేవిగా రీతూ వర్మ లీడ్ రోల్‌లో నటిస్తోంది. ఔట్ అండ్ అవుట్ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతున్న శ్వాగ్ శ్రీవిష్ణు, హసిత్ గోలీల నుండి మరొక యునిక్ అటెంప్ట్.


## ఓసీ ట్రైలర్ లాంచ్.. జూన్ 7న విడుదల

కౌండిన్య ప్రొడక్షన్స్ పై బీవీస్ నిర్మాతగా, విష్ణు బొంపెల్లి దర్శకత్వంలో హరీష్ బొంపెల్లి, మాన్య సలాడి ప్రధాన పాత్రలో తెరకెక్కుతున్న చిత్రం ఓసి. ఈ రోజు ఘనంగా ఓసీ థియేట్రికల్ ట్రైలర్ ను విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి తెలుగు చిత్రపరిశ్రమ నిర్మాత, నటుడు మురళి మోహన్, కామారెడ్డి ఎమ్మెల్యే కాటెపల్లి వెంకటరమణారెడ్డి, మాజీ డీసీపీ సుంకర సత్యనారాయణ ముఖ్య అతిథులుగా



విచ్చేశారు. ట్రైలర్ అనంతం జూన్ 7న విడుదల కాబోతున్న ఈ చిత్రం మొదటి టికెట్‌ను ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి చేతుల మీదుగా లాంచ్ చేసి, ఫస్ట్ టికెట్ ఆయనే తీసుకున్నారు. ఈ సందర్భంగా మీడియా సమావేశం నిర్వహించారు. డా. మురళి మోహన్ మాట్లాడుతూ.. డబ్బులున్నంత మాత్రానా హీరో అవలేరు, దానికి ఎంతో శ్రమ, పట్టుదలతో పాటు అదృష్టం కూడా ఉండాలి అని అన్నారు. ఇక ఓసీ చిత్రం ట్రైలర్ చాలా బాగుంది అని కొనియాడ్శారు. ఈ సందర్భంగా సినిమా దర్శక నిర్మాతలతో పాటు పనిచేసిన ప్రతీ ఒక్కరికి శుభాకాంక్షలు చెప్పారు. ఈ మధ్య చిన్న, పెద్ద సినిమాలు చాలానే వస్తున్నాయి. కానీ కథ, కంటెంట్ ఉన్న సినిమాలే బాక్స్ ఆఫీస్ వద్ద నిలబడుతున్నాయని పేర్కొన్నారు. తెలుగు పరిశ్రమ వైపు ఈరోజు ప్రపంచమే చూస్తోంది, మంచి మంచి కథలతో కొత్త ఆలోచనలతో యువకులు ముందుకు రావాలి అన్నారు.

## 'దీక్ష' మూవీ టాకీ పార్ట్ పూర్తి



ఆర్.కె. ఫిలింస్, స్నిగ్ధ క్రియేషన్స్ బ్యానర్స్‌పై ప్రముఖ దర్శక, నిర్మాత, తెలంగాణ ఫిలిమ్ ఛాంబర్ అధ్యక్షుడు ప్రతాని రామకృష్ణగౌడ్ స్వీయ దర్శకత్వంలో రూపొందిస్తున్న చిత్రం 'దీక్ష'. పినిశెట్టి అశోక్ కుమార్, మదాడి కృష్ణారెడ్డి నిర్మాతలు. కిరణ్‌కుమార్, అలేఖ్యరెడ్డి జంటగా నటిస్తున్నారు. ఈ సినిమా షూటింగ్ ప్రోగ్రెస్ ను తెలిపే కార్యక్రమంలో పాల్గొన్నారు ఆర్ కే గౌడ్, హీరో కిరణ్, నటి తులసి. ఈ సందర్భంగా హీరో కిరణ్ మాట్లాడుతూ – నలభై సినిమాలకు దర్శకత్వం వహించిన రామకృష్ణ గౌడ్ గారు 'దీక్ష' మూవీతో మళ్లీ మెగాఫోన్ పట్టడం సంతోషంగా ఉంది. ఈ సినిమాలో నేను హీరోగా నటిస్తున్నాను ఆర్ కే గౌడ్ గారు ఈ మూవీ కథ చెప్పినప్పుడు థ్రిల్ అయ్యాను. దీక్ష ఉంటే ఏదైనా సాధించగలం అనే పాయింట్ తో మూవీని తెరకెక్కిస్తున్నారు. ఇప్పటి యంగ్ డైరెక్టర్స్‌లా చాలా అప్డేటెడ్ గా, ప్లానింగ్ తో ఆర్ కే గౌడ్ గారు 'దీక్ష' మూవీ రూపొందిస్తున్నారు. ఈ సినిమాతో నాకు మంచి పేరుతో పాటు అవార్డ్స్ వస్తాయని ఆశిస్తు న్నాను. మా మూవీ టాకీ పార్ట్ కంప్లీట్ అయ్యింది. రియలిస్టిక్‌గా ఒక భారీ ఫైట్ సీక్వెన్స్ చేశాం. స్టంట్ మాస్టర్ రవికుమార్ చాలా బాగా ఆ ఫైట్ చేయించారు. ఒక నిమిషం పాటు ఉండే డైలాగ్ ఒకటి ఈ మూవీలో నాతో చెప్పిం చారు. ఆ డైలాగ్‌కు మంచి రెస్పాన్స్ వస్తుంది. నా లాంటి యంగ్ హీరోలకు అవకాశాలు ఇస్తున్న ఆర్ కే గౌడ్ గారికి థ్యాంక్స్, అలాగే మా ప్రొడ్యూసర్స్‌కు థ్యాంక్స్. మహిళా కబడ్డీ సినిమాను ఆర్ కే గౌడ్ గారు 18 భాషల్లో రూపొందిస్తున్నారు. ఆ మూవీ కూడా బాగా రావాలని కోరుకుంటున్నా అన్నారు.

## 'రాజు యాదవ్'కు రియల్ సక్సెస్ అందించిన ఆడియన్స్ కి కృతజ్ఞతలు

బుల్లి తెర కమల్ హాసన్‌గా పాపులరైన జబర్దస్త్ ఫేమ్ గెటప్ శ్రీను హెూల్సమ్ ఎంటర్ టైనర్ 'రాజు యాదవ్'తో హీరోగా ఎంట్రీ ఇచ్చారు. కృష్ణమాచారి దర్శకునిగా, సాయి వరుణవి క్రియేషన్స్, చరిష్మా డ్రీమ్స్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌లపై కె. ప్రశాంత్ రెడ్డి, రాజేష్ కల్లెపల్లి సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మించారు. ప్రముఖ నిర్మాత బన్నీ వాస్ ఏపీ, తెలంగాణలో గ్రాండ్ గా విడుదల చేశారు. మే 24న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం ఘన విజయం సాధించి థియేటర్స్ లో సక్సెస్ ఫుల్ గా రన్ అవుతోంది. ఈ నేపథ్యం చిత్ర యూనిట్ సక్సెస్ మీట్‌ని నిర్వహించింది. సక్సెస్ మీట్ లో హీరో గెటప్ శ్రీను మాట్లాడుతూ.. రాజు యాదవ్ సక్సెస్‌మీట్‌కి వచ్చేసిన అందరికీ థాంక్స్. రాజు యాదవ్‌కి ఆడియన్స్ నుంచి అద్భుతమైన రెస్పాన్స్ రావడం చాలా ఆనందంగా వుంది. థియేటర్స్ విజిట్‌కి వెళ్ళినప్పుడు ఆడియన్స్ గుండెలు బరువెక్కాయని చెప్పడం చాలా ఎమోషనల్‌గా అనిపించింది. వారి నుంచి వచ్చిన రెస్పాన్స్ రియల్ సక్సెస్ అనిపించింది. సినిమా మనసుని కదిలిస్తే అది రియల్ సక్సెస్. అలాంటి రియల్ సక్సెస్‌ని అందించిన ఆడియన్స్‌కి థాంక్స్. టీం తరపున ఆడియన్స్ కి శిరస్సు వంచి పాదాభివందనం చెబుతున్నాం. రాజు యాదవ్ ని ఇంత భారీ స్థాయిలో ప్రేక్షకులు వద్దకు తీసుకెళ్ళిన మా బన్నీవాస్ గారికి థాంక్స్. మ్యూజిక్ ఇచ్చిన హర్ష వర్ధన్ రామేశ్వర్, సురేష్ బొబ్బిలి, లిరిక్స్ రాసిన చంద్రబోస్ గారికి, అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు. అంకిత చాలా చక్కగా పెర్ఫామ్ చేశారు. ఈ సినిమాలో నటించిన నటీనటులకి, అందరికీ థాంక్ యూ. దర్శకుడు కృష్ణమాచారి చాలా పాషన్ తో ఈ సినిమా చేశారు. ఈ సక్సెస్ ఆయకే వెళ్ళాలి. భవిష్యత్ లో ఆయన మరెన్నో మంచి చిత్రాలు చేయాలి. మమ్మల్ని బ్లెస్ చేసిన మెగా స్టార్ చిరంజీవి గారికి కృతజ్ఞతలు.



PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044.